సమావేశము -VIII
వాల్యూము - III
నెం. 2

వెల : రూ. 30-00
13 నవంబరు, 2017
సోమవారం,
(శక సం. 1939,
కార్తీక - 10)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | ప్రశ్నోత్తరాలు | ... | 1 |
| 2. | సభా కార్యక్రమం : | ... | 20 |
| | 1. వాయిదా తీర్మాన తిరస్కరణ | ... | 20 |
| | 2. ప్రత్యేక ప్రస్తావనలు | ... | 20 |
| | 3. పిటిషన్ | ... | 21 |
| 3. | లఘు చర్చ : "గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కొరకు చర్యలు - గొర్రెలు, చేపల పంపిణీ మరియు పాడి పరిశ్రమ అభివృద్ధి" గురించి | ... | 22 |

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటి ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | : | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎన్. ప్రసన్న కుమారి |
| | | శ్రీ బి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

*****

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఎనిమిదవ సమావేశపు - పన్నెండవ రోజు)

## సోమవారం, నవంబర్ 13, 2017

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)**

**(గౌరవ చైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

**మిస్టర్ చైర్మన్:–** సభకు నమస్కారం. క్వశ్చన్ అవర్. క్వశ్చన్ నెం.2196, గౌరవ సభ్యుల కోరిక మేరకు వాయిదా వేయడమయింది. ఇప్పుడు, క్వశ్చన్ నెం.2410..

### I. <u>ప్రశ్నోత్తరాలు</u>

**"పార్థివ వాహనం" కార్యక్రమం**

ప్రశ్న నెం.2410(112) డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎం.ఎల్.సి:– గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలో "పార్థివ వాహనం పథకాన్ని" ప్రారంభించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) ఈ పథకం క్రింద ఇప్పటివరకు లభ్యంగా ఉన్నట్టి వాహనాల సంఖ్య ఎంత?

వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. సి.లక్ష్మారెడ్డి): (అ) అవునండీ.

(ఆ) ప్రభుత్వం 2016, నవంబరు నెలలో పార్థివ వాహన సేవా సర్వీసులను ఉచితంగా ప్రారంభించింది.

(ఇ) 50 వాహనాలను లభ్యంగా ఉంచడమయింది. (వివరాలను అనుబంధ రూపంలో సభ సమక్షంలో ఉంచడమయింది.

**<u>అనుబంధం</u>**

ప్రారంభదశలో, ప్రధాన సాధారణ ఆసుపత్రులకు 50 పార్థివ వాహన సేవ సర్వీసుల వ్యానులను ఉచితంగా ప్రవేశపెట్టడమయింది. వాటి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | సంస్థ పేరు | జిల్లా పేరు | కేటాయించిన వాహనాల సంఖ్య |
|---|---|---|---|
| 1. | రిమ్స్, ఆదిలాబాదు | ఆదిలాబాదు | 2 |
| 2. | ఏరియా ఆసుపత్రి | మంచిర్యాల | 1 |
| 3. | గాంధీ జనరల్ ఆసుపత్రి | హైదరాబాదు | 10 |
| 4. | ఉస్మానియా జనరల్ ఆసుపత్రి | హైదరాబాదు | 10 |
| 5. | నిమ్స్ ఆసుపత్రి | పంజగుట్ట | 2 |
| 6. | జనరల్ ఆసుపత్రి | వరంగల్ | 3 |
| 7. | జనరల్ ఆసుపత్రి | నిజామాబాదు | 2 |
| 8. | జనరల్ ఆసుపత్రి | మహబూబ్‌నగర్ | 2 |
| 9. | జిల్లా ఆసుపత్రి | కరీంనగర్ | 1 |
| 10. | జిల్లా ఆసుపత్రి | ఖమ్మం | 1 |
| 11. | జిల్లా ఆసుపత్రి | నల్గొండ | 2 |
| 12. | ఏరియా ఆసుపత్రి | భద్రాచలం | 1 |
| 13. | ఏరియా ఆసుపత్రి | సిద్ధిపేట్ | 1 |
| 14. | ఏరియా ఆసుపత్రి | గజ్వేల్ | 1 |
| 15. | హెడ్ క్వార్టర్స్ | హైదరాబాదు (రిజర్వ్‌డ్) | 10 |
| 16. | జిల్లా ఆసుపత్రి | సంగారెడ్డి | 1 |
| | | మొత్తం: | 50 |

**డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి(పట్టభద్రుల నియోజక వర్గం-వరంగల్, ఖమ్మం, నల్గొండ):-** అధ్యక్షా,చాలా బాధల్లో ఉండి, చనిపోయినవారి కుటుంబాలకు ఆసరాగా ఈ పార్థివ వాహనాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయడాన్ని చాలామంది ప్రజలు హర్షిస్తున్నారు. ఈ కార్యక్రమం వల్ల బాధిత కుటుంబాలకు ఎంతో స్వాంతన చేకూరుతోంది.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరి, అక్కడ మృతి చెందిన వారి పార్థివ దేహాలను మాత్రమే వారి ఇళ్ళకు తరలిస్తున్నట్లు తెలిసింది. ప్రమాదం జరిగి, బయట చనిపోయి, పోస్ట్‌మార్టమ్ కోసం గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు వచ్చే పార్థివ దేహాలను తరలించేందుకు అనుమతించడం లేదు. అటువంటి వాళ్ళలో కూడా చాలామంది పేదవాళ్ళు ఉంటున్నారు. కాబట్టి, వాళ్ళకు కూడా ఈ సర్వీసును అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నాను. ఎందుకంటే అధ్యక్షా, చనిపోవడం అనేదే చాలా బాధాకరమైన విషయం. అదే, ఏదైనా ఒక అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చేరి, కొంతకాలానికి చనిపోతే ఉండే బాధకన్నా, ఏదైనా అనుకోని ప్రమాదం జరగడం వల్ల చనిపోయిన వారి కుటుంబాల పరిస్థితి మరింత బాధాకరంగా ఉంటుంది. అటువంటి పేదవాళ్లకు కూడా "పార్థివ వాహనం" కార్యక్రమాన్ని విస్తరించవలసిందిగా కోరుతున్నాను.

ఇప్పటి వరకు ప్రభుత్వ ఆసుపత్రుల నుండి పార్థివ వాహనాల ద్వారా ఎంతమందిని వాళ్ళ ఇంటికి చేర్చగలిగాము? హైదరాబాదు నగరములోనే ఈ పార్థివ వాహన సౌకర్యం ఉందా? మిగతా నగరాల్లోని ప్రభుత్వాసుపత్రుల్లో ఈ ఏర్పాటు ఉన్నదా? లేదా? అదేవిధంగా ఈ పథకంలో భాగంగా పార్థివ వాహనాల ఏర్పాటు కోసం ఎంత ఖర్చు చేశారో తెలుపవలసిందిగా గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

**శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజకవర్గం):-** అధ్యక్షా, ఈ "పార్థివ వాహనం" కార్యక్రమం పేదలుగా చనిపోయినవారి కుటుంబాలకు చాలా ఉపయోగపడుతోంది. ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి చాలా మంచి పేరు వచ్చింది. నిమ్స్ ఆసుపత్రిలో కేవలం రెండే వాహనాలు ఉన్నాయి. సభా సమక్షములో ఉంచిన లిస్టులో 50 వాహనాలున్నట్లుగా పేర్కొనడం జరిగింది. కాబట్టి, ఈ వాహనాల సంఖ్యను 100 వరకు పెంచాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**డా. సి. లక్ష్మారెడ్డి :-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్రంలోని ఆరోగ్యశాఖను బలోపేతం చేయడమేగాక, మానవీయ కోణంలో కూడా ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది. దానిలో భాగంగా, దేశంలో మొట్టమొదటిసారిగా "పార్థివ వాహనం" కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది.

బీద ప్రజలు హైదరాబాదులోని గాంధీ లేదా ఉస్మానియా ఆసుపత్రులకు చికిత్స కోసం వచ్చి, దురదృష్టవశాత్తు చనిపోతే, వాళ్ళ దగ్గర రూపాయి కూడా లేనటువంటి పరిస్థితుల్లో, ఆ పార్థివ దేహాన్ని ప్రైవేటు వెహికిల్స్‌లో తీసుకువెళ్ళేందుకు ప్రయత్నిస్తే, రూ.5,000/-, రూ.10,000/- ఛార్జి వసూలు చేస్తున్నారు. కొన్నిసార్లు పరిస్థితులను అవకాశంగా తీసుకునే ప్రైవేటు వాహనదారులు ఇంకా ఎక్కువ ఛార్జి వసూలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఎందుకంటే, పార్థివ దేహాలను బస్సుల్లో, రైళ్లల్లో తీసుకెళ్ళే పరిస్థితి ఉండదు. ప్రత్యేకంగా వేరొక వాహనంలో తీసుకెళ్ళాలి.

అటువంటి ఇబ్బందులు పడుతున్న వారి పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన ప్రకారం, తెలంగాణ ప్రభుత్వం "పార్థివ వాహనం" అనేటటువంటి గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముందుగా 50 వాహనాలతో ప్రారంభించడం జరిగింది.

హైదరాబాదు గాంధీ మరియు ఉస్మానియా ఆసుపత్రుల నుండి ఎక్కువ దేహాలు వెళ్తాయి కాబట్టి, అవి tertiary hospitals కాబట్టి, ఆ రెండు ఆసుపత్రుల్లో 10 వాహనాల చొప్పున అందుబాటులో ఉంచడం జరిగింది. రాష్ట్రంలోని అన్ని జిల్లా ఆసుపత్రుల్లో ఈ వాహనాలను అందుబాటులో ఉంచడం జరిగింది. ఆదిలాబాదు రిమ్స్ హాస్పిటల్‌లో 2 వాహనాలను, మంచిర్యాల ఏరియా ఆసుపత్రిలో 1 వాహనం, హైదరాబాదు గాంధీ ఆసుపత్రిలో 10 వాహనాలు, హైదరాబాదు ఉస్మానియా ఆసుపత్రిలో 10 వాహనాలు, వరంగల్ ఎం.జి.ఎం. ఆసుపత్రిలో 3 వాహనాలు, నిజామాబాద్ ఆసుపత్రిలో 2 వాహనాలు, మహబూబ్‌నగర్ ఆసుపత్రిలో 2 వాహనాలు, కరీంనగర్ ఆసుపత్రిలో 1 వాహనం, ఖమ్మం ఆసుపత్రిలో 1 వాహనం, నల్గొండ ఆసుపత్రిలో 2 వాహనాలు, భద్రాచలం ఆసుపత్రిలో 1 వాహనం, సిద్దిపేట ఆసుపత్రిలో 1 వాహనం, గజ్వేల్ ఆసుపత్రిలో 1 వాహనాన్ని అందుబాటులో ఉంచడం జరిగింది. మరొక 10 వాహనాలు రిజర్వ్‌డ్‌లో ఉన్నాయి.

గౌరవ సభ్యులు వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ, నిమ్స్‌లో రెండే వాహనాలున్నాయన్నారు. అటువంటి చోట్లకు అదనంగా పంపించేందుకు రిజర్వ్‌డ్ వాహనాలను ఉపయోగించుకోవచ్చు. నిమ్స్ హాస్పిటల్‌కు రిజర్వ్‌డ్‌లో ఉన్న మరొక వాహనాన్ని అదనంగా పంపడం జరిగింది. ప్రస్తుతం అక్కడ 3 వాహనాలు అందుబాటులో ఉన్నాయి. ఇంకా అదనంగా 50 వాహనాల సంఖ్యను పెంచేందుకు కావలసిన ప్రక్రియ కొనసాగుతోంది. త్వరలోనే ఆ కార్యక్రమాన్ని కూడా పూర్తిచేస్తాం. ఈ వాహనాల ద్వారా ఒక సంవత్సరం కాలంలో 14,000 పార్థివ దేహాలను తరలించడం జరిగింది. ఈ వాహనాల్లో మంచి సౌకర్యాలు కల్పించబడ్డాయి. ప్రతీ వాహనంలో ఫ్రీజర్ సౌకర్యం ఉంది. కొన్ని వాహనాల్లో రెండు పార్థివ దేహాలను తరలించేందుకు వీలుగా రెండు ఫ్రీజర్ బాక్సులు ఉన్నాయి. బయటి రాష్ట్రాల నుండి ఇక్కడకి వచ్చిన వారెవరైనా ప్రమాదాల్లో ఇక్కడ మృతి చెందితే, వారి పార్థివ దేహాలను, వారి స్వంత రాష్ట్రాలైన బయటి రాష్ట్రాలకు కూడా తరలించడం జరిగింది. ఈ విధంగా రాష్ట్రంలో ఈ పార్థివ వాహనాల సేవలు విస్తృతంగా అందించబడుతున్నాయి. వాటిని ఇంకా మెరుగుపరచడానికి ప్రయత్నం చేస్తున్నాము.

**మిస్టర్ చైర్మన్:** క్వశ్చన్ నెం.2230ను మంత్రిగారు వచ్చిన తరువాత చేపట్టడం జరుగుతుంది.

ఇప్పుడు, క్వశ్చన్ నెం.2325..

## రాష్ట్రంలో పారిశ్రామిక శిక్షణా సంస్థల బలోపేతం

ప్రశ్న నెం.2325(114) సర్వశ్రీ ఉల్లోళ్ళ గంగాధర్ గౌడ్, సబావత్ రాములు నాయక్, పట్నం నరేందర్ రెడ్డి, ఎంఎల్‌సి.లు:- గౌరవనీయులైన హోం, కార్మిక మరియు ఉపాధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) రాష్ట్రంలో పారిశ్రామిక శిక్షణా సంస్థలను పటిష్టపరిచే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ఐ.టి.ఐ. విద్యార్థులకు ఉద్యోగాలను కల్పించేందుకు క్యాంపస్ సెలక్షన్ డ్రైవ్‌లను నిర్వహించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా;

(ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవ హోం, కార్మిక మరియు ఉపాధి శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహారెడ్డి): (అ) అవునండీ.

(ఆ) రాష్ట్రంలో 65 ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలు ఉన్నాయి. అందులో (i) 11 ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలను "వృత్తిపరమైన శిక్షణా అమలు కార్యక్రమం" పథకం క్రిందికి తీసుకురావడమైనది. ఒక్కో సంస్థకి రూ. 3.50 కోట్ల ఆర్థిక సాయం అందజేయడమయింది. (ii) 30 పారిశ్రామిక శిక్షణ సంస్థలను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య పథకం క్రిందకు తీసుకువచ్చి, ఒక్కో సంస్థకి రూ.2.50 కోట్ల ఆర్థిక సాయం అందజేయడమయింది. (iii) 9 పారిశ్రామిక శిక్షణా సంస్థలకు "కార్పోరేట్ సామాజిక బాధ్యత" (సిఎస్‌ఆర్) నిధుల ద్వారా రూ. 6.97 కోట్లను సమకూర్చడమయింది. 2017-18 విద్య సంవత్సరానికి, ఆన్‌లైన్‌లో అడ్మిషన్లను నిర్వహించడమయింది. సిబ్బంది మరియు ట్రెయినీల కోసం బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్సును ప్రవేశపెట్టడమయింది. 247 ఖాళీ సాంకేతిక పదవుల భర్తీ కోసం టిఎస్‌పిఎస్‌సికి నోటిఫై చేయడమయింది. పారిశ్రామిక లింకేజీలను ఏర్పరచుకోవడ మైనది. ట్రైనర్ల శిక్షణ (టిఓటి) ఆన్-జాబ్ శిక్షణ (ఓజెటి) సదుపాయాలను కల్పించడమైనది. రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి యంత్రాలు, పరికరాలను సేకరించడానికి గాను రూ.4.39 కోట్ల విలువ గల నిధులను కూడా విడుదల చేయడమయింది.

(ఇ) అవునండీ.

(ఈ) ప్రతి సంవత్సరం పారిశ్రామిక శిక్షణా సంస్థలలో కోర్సులను పూర్తి చేయబోయే ట్రెయినీల కోసం ఎప్పటి కప్పుడు క్యాంపస్ ప్లేసుమెంటు డ్రైవ్‌లను చేపట్టడమయింది.

**శ్రీ ఉల్లోళ్ళ గంగాధర్ గౌడ్ (శాసనసభ నియోజకవర్గం):** అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఐటిఐలను బలోపేతం చేయడానికి పలు కార్యక్రమాలను తీసుకుంటున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఏడు, ఎనిమిది, పదవ తరగతుల వరకు చదివి మానేసిన చాలామందికి స్వయం ఉపాధి కింద చిన్న చిన్న పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు నెలకొల్పుకోవాలన్నా, కుల వృత్తులు చేసుకునే వాళ్లకు కూడా నైపుణ్యం కావాలన్నా మనకున్న ఐటిఐలే ఆధారం.

తెలంగాణ రాష్ట్రంలో 65 ప్రభుత్వ ఐ.టి.ఐ.లు ఉన్నాయి. ప్రైవేటు రంగంలో సుమారు 235 ఐ.టి.ఐ.లు ఉన్నాయి. ప్రైవేటు ఐ.టి.ఐ.లు పుట్టగొడుగుల్లా వచ్చాయి. ఈ శిక్షణ కేంద్రాల్లో సరైన వసతులు లేక అక్కడి విద్యార్థులకు తగిన శిక్షణ అందడం లేదు.

నిజామాబాద్ టౌన్‌లోని ఐటిఐ కళాశాలకు 20 ఎకరాల స్థలం ఉంది. కానీ, 1, 2 ఎకరాలను మాత్రమే ఉపయోగించు కుంటున్నాము. ఇలాంటి స్థలాలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఐటిఐలకు ఉన్నాయి.

చాలామంది ఏడవ, ఎనిమిదవ తరగతిలో మానేసి, ఉపాధి కోసం గల్ఫ్ వంటి దేశాలకు తగిన శిక్షణ లేక, శిక్షణ సర్టిఫికేట్లు లేకుండా వెళ్ళడంతో, వారికి సరైన స్కిల్స్ లేని కారణంగా వారు సరైన జీతాలను పొందలేకపోతున్నారు. గల్ఫ్ దేశాలకు వెళ్ళే వాళ్ళకు తగిన శిక్షణ ఇస్తే, తప్పకుండా వాళ్ళకు మంచి జీతాలు రావడానికి అవకాశముంటుంది. వాళ్ళకు తగిన శిక్షణ ఇస్తే, స్వయం ఉపాధి కింద గ్రామాల్లో ఆర్టిజన్స్, సేవా కేంద్రాలను నెలకొల్పుకునేందుకు, స్వయంగా సర్వీసు యాక్టివిటీస్ చేసుకునేందుకు అవకాశముంటుంది. కాబట్టి, మీద్వారా ప్రభుత్వ ఐటిఐలను పటిష్ట పరుస్తూ, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో చేసినట్లుగా ప్రైవేటు ఐటిఐ కళాశాలల్లో కూడా స్క్రీనింగ్ నిర్వహించడం ద్వారా ప్రైవేటు ఐటిఐల నైపుణ్యతను పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, టీచింగ్ స్టాఫ్ కూడా తక్కువగా ఉన్నందున, అన్ని ఐటిఐల్లో ఖాళీలను భర్తీ చేయాలని కోరుతున్నాను.

**శ్రీ సబావత్ రాములు నాయక్ (నామినేటెడ్):** అధ్యక్షా, నా చిన్నతనంలో పదవ తరగతి పాస్ కాగానే, ఇంటర్మీడియట్‌కు పోకుండా ఐ.టి.ఐ.లకు పోండి అని చెప్పేవాళ్ళు. ఈ విషయం మనందరికీ తెలుసు. మల్లేపల్లి ఐటిఐకి చాలా మంచి పేరుండేది. నేను అక్కడ డీజిల్ మెకానిక్‌గా శిక్షణ పొందాను. కానీ రానురాను ఐటిఐల్లో ఫిట్టర్, వెల్డర్, టర్నర్ వంటి విభాగాల్లో శిక్షణ అవకాశాలు కనుమరుగవు తున్నాయి. ప్రైవేటు ఐ.టి.ఐల్లో ఫీజులు కట్టలేక, ప్రభుత్వ ఐటిఐలవైపు పిల్లలు చూస్తున్న పరిస్థితుల్లో, ప్రభుత్వ ఐ.టి.ఐ.లలో సిబ్బంది కొరత ఎక్కువగా వేధిస్తోంది.

మన రాష్ట్రంలో 30 ఐ.టి.ఐలున్నాయి. గౌరవ మంత్రి గారు సమాధానం చెబుతూ, రూ.3.50 కోట్లు మంజూరు చేస్తున్నట్లుగా, 247 పోస్టులను భర్తీ చేస్తున్నట్లుగా చెప్పారు. కానీ ఆ పోస్టులు సరిపోవు. గతంలో బి.హెచ్.ఈ.ఎల్, హెచ్.ఎం.టి., ప్రాగా టూల్స్, ఆల్విన్ వంటి ఫ్యాక్టరీల్లో ఐ.టి.ఐ. చేసిన వాళ్ళకే మొదటి ప్రాధాన్యత ఇచ్చేవారు. రాను రాను కంప్యూటర్ యుగం అయిపోవడంతో ఐ.టి.ఐ.లు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. గౌరవ మంత్రివర్యులు కార్మిక నాయకుడు. ఐ.టి.ఐ.ల మీద, కార్మికుల మీద వారికి మంచి అవగాహన ఉంది. ఆయన ఉన్నప్పుడే వాటికి కొంత మేలు జరిగే అవకాశముంది. కాబట్టి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయవలసిందిగా కోరుతూ, అదేవిధంగా ఐటిఐ కోర్సులు పూర్తిచేసి, ఖాళీగా ఇంట్లో ఉండే విద్యార్థులకు స్టైఫండ్ ఇప్పించాలని తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

**శ్రీ పట్నం నరేందర్ రెడ్డి (స్థానికసంస్థలు - రంగారెడ్డి):-** అధ్యక్షా, కొత్తగా ఏర్పడ్డ వికారాబాద్ జిల్లాలో, వికారాబాద్, పరిగి, తాండూరు, కొడంగల్ ప్రాంతాల్లో ఐటిఐలను ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం దగ్గర ఉందా? ఆ ప్రాంతంలో ఎక్కువగా యువత ఉంది కాబట్టి, కొత్త ఐ.టి.ఐ.లను ప్రారంభించి, వాళ్ళకి శిక్షణ అవకాశాలను కల్పించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం - మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్):-** అధ్యక్షా, నిజామాబాద్‌లో ప్రత్యేకంగా బాలికల కొరకు పారిశ్రామిక ఐ.టి.ఐ. ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వం మీద ఒక్క పైసా ఖర్చు లేకుండా, స్వతంత్రంగా వాళ్ళే స్వంత ఫైనాన్స్‌తో, ఎంతోమంది బాలికలకు ప్రయోజనం కలిగేటటువంటి ట్రేడ్స్ ఏర్పాటు చేశారు. అదేమాదిరిగా, ఇతర ప్రాంతాలలో కూడా అటువంటి ఐటిఐలు ఏర్పాటు చేసినట్లయితే, ప్రభుత్వానికి ఎంతో ప్రయోజన కరంగా ఉంటుంది. బ్యూటీషియన్ వంటి కోర్సులలో శిక్షణ ఇప్పించడం ద్వారా బాలికలకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. కాబట్టి, బాలికల కొరకు అటువంటి శిక్షణ కేంద్రాలను ఇతర ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరతున్నాను.

**శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో 65 ప్రభుత్వ ఐ.టి.ఐ.లు మరియు 235 ప్రైవేటు ఐటిఐలు ఉన్నాయి. మొత్తం 65 ప్రభుత్వ ఐటిఐల్లో 35 ఐటిఐలకు శాశ్వత భవనాలున్నాయి. ప్రస్తుతం వాటికి అదనంగా, భూపాలపల్లి, మహబూబాబాద్, మణుగూరు, బిచ్‌కుంద, ఆలేర్, వాజేడ్, అనుముల ప్రాంతాల్లో మరో 7 ప్రభుత్వ ఐ.టి.ఐ.ల కొరకు భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 6 ఐ.టి.ఐ. బిల్డింగుల నిర్మాణం కొరకు రూ.30.00 కోట్లు కేటాయించడంతోపాటు, పరిపాలన పరమైన అనుమతులు కూడా ఇవ్వడం జరిగింది. వీటికి సంబంధించిన భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

ఐ.టి.ఐ.ల ద్వారా ప్రస్తుతం 32 ట్రేడ్‌లలో శిక్షణ ఇస్తున్నాం. ఇందులో 22 ట్రేడ్‌లు 2 సంవత్సరాల కాలపరిమితితో, మరో 10 ట్రేడ్‌లు ఒక సంవత్సర కాలపరిమితితో ఉన్నాయి. మార్కెట్‌లో బాగా డిమాండున్న ఆటోమొబైల్ బాడీ రిపేర్, మరియు ఆటోమొబైల్ బాడీ పెయింటింగ్ వంటి ట్రేడ్‌లను మల్లెపల్లి ఐ.టి.ఐ.లో "మారుతీ లిమిటెడ్ కంపెనీ" వారి "కార్పొరేట్ సామాజిక భద్రత" నిధుల ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది.

**10.20 ఉ.** మెకానికల్, అగ్రికల్చర్, మిషనరీ ట్రేడ్‌లు ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ప్రతి ప్రభుత్వ ఐటిఐలలో శిక్షణా అధికారులను ప్లేస్‌మెంట్ అధికారులుగా నియమించడం కూడా జరిగింది. ఐ.టి.ఐ.లలో ఉన్న మౌలిక వసతులను ఉపయోగించుకొని ఐ.టి.ఐ, నిజామాబాద్‌లో రూ.1.కోటి, ఐ.టి.ఐ, అల్వాల్ రూ.25లక్షలు, ఐటిఐ పెద్దపల్లిలో రూ.25.లక్షల ఆదాయాన్ని సమకూర్చుకోవడం జరిగింది.

తొమ్మిది ప్రభుత్వ ఐ.టి.ఐ.లలో ట్రైనర్లకు ట్రైనింగ్ ఇవ్వడానికి, ఐ.టి.ఐ.లలో నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఇవ్వడానికి మరియు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కొరకు బి.డి.ఎల్, మిథాని, టయోటా, మారుతి సుజికి, హుండాయ్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి కంపెనీలతో ఒప్పందం చేసుకోవడం జరిగింది.

ప్రభుత్వ నిజామాబాద్ ఐ.టి.ఐ.ల్లోని మహిళలు సాధించినటువంటి సర్టిఫికేట్ల మాదిరిగా రాష్ట్రంలోని అన్ని ఐ.టి.ఐ.ల్లో ఇటువంటి సర్టిఫికెట్లు సాధించడానికి చర్యలు తీసుకొంటున్నాము. వామపక్ష తీవ్రవాద ప్రభావితమైన భద్రాచలం మరియు వాజేడులలో స్కిల్ డెవలప్‌మెంట్ సెల్లర్ల ద్వారా ఇప్పటికీ 247 మందికి శిక్షణను ఇవ్వడం జరిగింది. మల్లెపల్లి ఐటిఐను మోడల్ ఐ.టి.ఐ.గా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.7 కోట్లు మరియు తెలంగాణ రాష్ట్ర నిధులు రూ.3 కోట్లతో నూతన మెషినరీ మరియు సామాగ్రి కొనుగోలు చేస్తున్నాము.

ఖైరతాబాద్‌లో లైట్ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ శిక్షణ మరియు హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్‌లో శిక్షణను ఇవ్వడానికి, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ట్రైనింగ్ ట్రాక్‌ను సిరిసిల్లలో ఏర్పాటు చేయడానికి తెలంగాణ రోడ్డు, రవాణా సంస్థ మరియు అశోక్ లేలాండ్ సంస్థలతో అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగింది. సిరిసిల్ల డ్రైవింగ్ ట్రాక్ నిర్మాణంలో ఉంది. మరో 11 ఐ.టి.ఐ.లలో డ్రైవింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము.

కొండాపూర్ మరియు మర్‌పల్లిలో కొత్త ఐ.టి.ఐ.ల నిర్మాణం కొరకు అనుమతులు ఇవ్వడం జరిగింది. ఏఎంకెపై పథకం క్రింద ఐ.టి.ఐ.లలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు కూడా చేస్తున్నాము. అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ నరేందర్ రెడ్డి గారు వికారాబాద్‌లో ఐ.టి.ఐని ఏర్పాటు చేయాలని కోరారు. నియోజకవర్గ ఎమ్మెల్యే గారు కోరితే తప్పకుండా ఇస్తాము. గౌరవ సభ్యులు శ్రీ సబావత్ రాములు నాయక్ గారు మాట్లాడుతూ, ప్రైవేటు ఐ.టి.ఐ.లలో ఫర్‌ఫార్మెన్స్ బాగా లేదని అన్నారు. అది కరెక్టే, నేను కూడా ఒప్పుకుంటున్నాను. అందుకొరకే ప్రభుత్వం ప్రైవేటు ఐ.టి.ఐ.లను ఎంకరేజ్ చేయడం లేదు. ప్రైవేటు ఐ.టి.ఐ.లను ఎంకరేజ్ చేస్తే వారు సరిగ్గా శిక్షణను ఇవ్వకుండా కేవలం సర్టిఫికెట్లు మాత్రమే ఇస్తారు. అప్పుడు ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటుంది. అలాగే కేంద్ర ప్రభుత్వం ఏదైతే పద్ధతిని పెట్టిందో, ఆ పద్ధతులను ప్రైవేటు వారు పాటించాల్సిన అవసరం ఉంది. అందుకొరకు మేము అప్పుడప్పుడు ఆకస్మిక తనిఖీలు కూడా చేస్తున్నాము. అప్పుడు ఏమైనా సరిగ్గా లేకపోతే వారికి నోటీసులు ఇచ్చి కరెక్ట్ చేసుకునే పద్ధతులను కూడా చేస్తున్నాము.

ప్రభుత్వ ఐ.టి.ఐ.లలో చాలావరకు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ద్వారా ఒప్పందం చేసుకొని వాటిలో చాలావరకు చాలామందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాము. అలాగే ఒప్పందం చేసుకున్న సంస్థలతో ప్రతి సంవత్సరం క్యాంపస్ ఇంటర్‌వ్యూలు కూడా నిర్వహిస్తున్నాము. 2014-15 సంవత్సరంలో 9,022 మందికి, 2015-16 సంవత్సరంలో 799 మందికి, 2016-17 సంవత్సరంలో 1190 మంది విద్యార్థులు క్యాంపస్ ఇంటర్‌వ్యూల ద్వారా సెలెక్ట్ అవ్వడం జరిగింది. మరిన్ని కంపెనీలతో అవగాహన ఒప్పందం చేసుకోవడం కొరకు ఉపాధి కల్పన శిక్షణ శాఖ ఎప్పటికప్పుడు ప్రయత్నాలు చేస్తుంది. తద్వారా మరింత మందికి శిక్షణను ఇచ్చి విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్‌వ్యూలు కల్పించడం వల్ల సెలెక్ట్ అయ్యే అవకాశం ఉన్నది.

గతంలో ఐ.టి.ఐ. కోర్సులకే ఎక్కువ విలువ ఉండేది, ఇంజనీరింగ్ కోర్సులు వచ్చిన తరువాత ఇంజనీరింగ్ వాటికి ఎక్కువ విలువ దొరికింది. కానీ, ఇప్పుడు ఇంజనీరింగ్ కళాశాలల విలువ తగ్గి, ఐ.టి.ఐ. చేసిన వారికి మంచి అవకాశాలు వస్తున్నాయి. కాబట్టి, ప్రభుత్వం ఐ.టి.ఐ.ల పట్ల ఎక్కువ చొరవ చూపుతుంది. శ్రీ బండారు దత్తాత్రేయ గారు

కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు వారి ప్రోత్సాహంతో కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ మంత్రి గారితో ఒకసారి సమావేశం ఏర్పాటు చేసుకొని కొత్త మిషనరి కల్పించాలని చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తొందరగా నిధులు కేటాయిస్తే, మన రాష్ట్రప్రభుత్వం కూడా వాటికి తోడుగా కొన్ని నిధులు కలిపి మంచి ఐ.టి.ఐ.లు ఏర్పాటు చేసి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం పూర్తిగా ప్రయత్నం చేస్తుందని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

**శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్:-** అధ్యక్షా, ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడం కొరకు ఏవిధంగానైతే స్క్రీనింగ్ కమిటీ వేసి చర్యలు తీసుకుంటుందో, అదేవిధంగా ఐ.టి.ఐ.ల విద్యా ప్రమాణాల మెరుగు కొరకు కూడా ఒక స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని మీద్వారా కోరుతున్నాను. అలాగే విద్యా ప్రమాణాలు సరిగ్గా లేని ప్రైవేటు ఐ.టి.ఐ.ల లైసెన్స్‌లను రద్దు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:-** అధ్యక్షా, షార్ట్ డిస్కషన్‌లో సమాధానం ఇచ్చినట్లుగా హోం శాఖా మాత్యులు చాలా వివరంగా చెప్పారు. అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్తగా ఎన్ని ఐ.టి.ఐ. కళాశాలలను ఏర్పాటు చేశారు? ఒకవేళ కొత్తగా ఏవైనా ఏర్పాటు చేస్తే, అందులో స్కిల్ డెవలప్‌మెంట్ కొరకు తీసుకువచ్చిన కొత్త కోర్సులు ఏమేమి ఉన్నాయి? మొన్ననే ఒక సమాధానంలో 400 ఇంజనీరింగ్ కళాశాలలకి దాదాపు 200 ఇంజనీరింగ్ కళాశాలలు మూతపడిపోయాయని ప్రభుత్వం తెలియజేసింది. అలాంటి సమయంలో ఐ.టి.ఐ.లకు ప్రాధాన్యతనిచ్చి వాటిని ప్రభుత్వం ఏ రూపంలో అప్‌గ్రేడ్ చేయాలనుకుంటుందో తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మన రాష్ట్రం నుండి కొంతమంది విదేశాలలో పని చేయడానికి వెళ్లే వారికి గతంలో న్యాక్ ద్వారా శిక్షణను ఇప్పించేవారము. అందులో ఫిట్టర్, ఎలక్ట్రిషియన్స్, మేషన్స్, సర్వేయర్ లాంటి వాటిల్లో అందరు శిక్షణను పొందేవారు. కానీ, తెలంగాణ వచ్చిన తరువాత న్యాక్‌ను బంద్ చేసి, దానిని నీరు గార్చి శిక్షణలు ఇచ్చే కార్యక్రమాలు మొత్తం జాగృతికి ఇచ్చేశారు. జాగృతి ద్వారా ఎంతమంది శిక్షణ తీసుకున్నారు? ప్రభుత్వం ఈ శిక్షణ కొరకు నిధులు ఎంత ఖర్చు చేసిందో తెలియజేయాలని కోరుతున్నాను. అలాగే ప్రభుత్వం మళ్లీ న్యాక్‌ను ఎప్పుడు తెరిపిస్తుందో తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ సభావత్ రాములు నాయక్:-** అధ్యక్షా, గౌరవ హోంశాఖ మాత్యులు అశోక్ లేలాండ్, ప్రాగాటూల్స్ ఇంకా ఎన్నో లిమిటెడ్ కంపెనీల్లో కార్మిక సంఘాలకు అధ్యక్షులుగా పని చేశారు. మన రాష్ట్రంలోని ఐ.టి.ఐ. కళాశాలల్లో చదువు పూర్తి చేసుకొని బయటకు వచ్చిన విద్యార్థులకు బి.హెచ్.ఈ.ఎల్, డి.ఆర్.డి.ఎల్, మిథాని లాంటి తదితర కంపెనీల్లో అప్రెంటీస్‌ల్లో అవకాశం కల్పించడం లేదు. ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న ఐ.టి.ఐ. విద్యార్థులను రిక్రూట్‌మెంట్ చేసుకొని దేశ వ్యాప్తంగా వచ్చిన వారిని తీసుకోవడం జరుగుతుందని అంటున్నారు. దాంతో ఇక్కడున్నటువంటి తెలంగాణ ఐ.టి.ఐ. విద్యార్థులకు అన్యాయం జరుగుతోంది. బి.హెచ్.ఈ.ఎల్.లో ఎంతమందిని అపాయింట్ చేశారు? వారంతా ఏ, ఏ ప్రాంతాల నుండి వచ్చారు. అలాగే, మిథానిలో ఎంతమందిని అపాయింట్ చేశారు? వారంతా ఏ, ఏ ప్రాంతాల నుండి వచ్చారు. అలాగే డిఆర్‌డిఎల్‌లో ఎంతమందిని అపాయింట్ చేశారు? వారంతా ఏ, ఏ ప్రాంతాల నుండి వచ్చారు. ఈ పర్టిక్యులర్స్ అంతా కూడా ప్రభుత్వం తెప్పించుకొని పరిశీలించాలి. కాబట్టి, మన రాష్ట్రంలోని విద్యార్థులనే కాకుండా దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులను తీసుకోవడం వల్ల మన రాష్ట్ర ఐ.టి.ఐ. విద్యార్థులకు నష్టం జరుగుతోంది. కాబట్టి, అటువంటి సంస్థలపై చర్యలు తీసుకొని విద్యార్థులకు తగు న్యాయం చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:-** అధ్యక్షా, ఈ పారిశ్రామిక శిక్షణా సంస్థల్లో చాలా సంవత్సరాల నుండి పాత కోర్సులే నిర్వహించబడుతున్నాయి. కాబట్టి, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులు ప్రవేశపెడితే విద్యార్థులకు లాభసాటిగా ఉండేటటువంటి అవకాశం ఉంటుంది. కాబట్టి, ప్రభుత్వం వద్ద కొత్త కోర్సులు ప్రవేశపెట్టే అవకాశం ఏమైనా ఉన్నదా? తెలియజేయాలని కోరుతున్నాను. మేము ఐ.టి.ఐ. కళాశాలల్లో పర్యటించినప్పుడు అక్కడున్నటువంటి విద్యార్థులు బ్యూటిఫికేషన్ కోర్సులు, కంప్యూటర్ కోర్సులు ప్రభుత్వ ఐటిఐల్లో ప్రవేశపెడితే వారికి ఉపయుక్తంగా ఉంటుందని కోరుతున్నారు. కాబట్టి, అటువంటి కోర్సులు ప్రభుత్వ ఐ.టి.ఐ.లలో ప్రవేశపెట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ నాయిని నర్సింహారెడ్డి:-** అధ్యక్షా, ఇప్పటికే 8 ఐ.టి.ఐ.ల నిర్మాణాలు పూర్తి కావచ్చాయి. వాటిని ప్రారంభించవలసి ఉంది. సిరిసిల్లా మరియు బిచుకుందాలో

శిక్షణా సెంటర్లు పెట్టి అక్కడ కొత్త ఐ.టి.ఐ.లను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. అలాగే కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారమే ఐ.టి.ఐ.లను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ రికొగ్నిషన్ ఉంటేనే అవి కొనసాగుతాయి. కాబట్టి, కేంద్ర ప్రభుత్వ నియమాల ప్రకారమే ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలు నడిచేటువంటి అవకాశం ఉంది. అలాగే మా అధికారులు కూడా అప్పుడప్పుడు ప్రైవేటు ఐ.టి.ఐ.లల్లో తనిఖీలు చేపట్టి, వాటిని కూడా కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అలాగే ప్రభుత్వ ఐటిఐలలో కొత్తగా డెంటింగ్, పెయింటింగ్, ఆటోమొబైల్ కోర్సులను ప్రవేశపెట్టాం.

బి.డి.ఎల్, మిథాని, టయోటా, మారుతి సుజికి, హుందాయ్, మహీంద్ర అండ్ మహీంద్ర కంపెనీలతో కూడా ఒప్పందం చేసుకొని విద్యార్థులకు ఎంప్లాయ్‌మెంట్ కల్పించే కార్యక్రమాలు చేస్తున్నాము. ఇప్పటికే చాలామందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాము. ఇంకా ఎక్కడైనా కొత్త ఐటిఐలు కావాలని ఎమ్మెల్యేలు గానీ, ఎమ్మెల్సీలు గానీ అడిగితే తప్పకుండా ఇస్తాం.

అధ్యక్షా, శిక్షణ కొరకు న్యాక్‌కి కన్‌స్ట్రక్షన్ బోర్డ్ నుండి ప్రతి సంవత్సరం రూ.10 కోట్లు ఇస్తున్నాము. న్యాక్‌ను బంద్ చేయలేదు. న్యాక్ శిక్షణ కంటిన్యూగా నడుస్తోంది. బిల్డింగ్ వర్కర్స్‌ని ఐదువేల మందిని, రెండువేల మందిని శిక్షణకు పంపిస్తున్నాము. న్యాక్ వారు జిల్లాల్లో కూడా శిక్షణ కార్యాలయాలు పెట్టి శిక్షణను అందిస్తున్నారు.

**మిస్టర్ ఛైర్మన్:–** ప్రశ్న నెం.2206(116) సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయడమైంది.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం):–** అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులకు ఆ సభలో ఏదైనా ముఖ్యమైన విషయం ఉన్నదంటే మేము అర్థం చేసుకొంటాం. ఇది ముఖ్యమైన ప్రశ్న. రెవెన్యూ శాఖ మంత్రి గారు ఉప ముఖ్యమంత్రి గారిని పలకరించడం జరిగింది. ఎంతో కష్టపడితే గానీ ప్రశ్నలు రావు. ఈ ప్రశ్నలు సభ్యుల ప్రివిలేజ్. సమయం దాటిపోతోంది. కాబట్టి, దయచేసి మా రెస్క్యూకి రండి.

**మిస్టర్ ఛైర్మన్:–** మంత్రి గారు సభకు వచ్చారు. కానీ, ఆ సభ నుండి ఏదో సమాచారం వస్తే ఆ విషయమై వెళ్లారు. వారు వెళ్లేటప్పుడు నాకు సమాచారం ఇచ్చే వెళ్లారు. కాబట్టి, వారు రాగానే టేకప్ చేయడం జరుగుతుంది.

## "తెలంగాణ రాష్ట్ర రాజ్య సైనిక్ బోర్డు"

ప్రశ్న నెం.2511(117) శ్రీ ఎన్. రామచంద్రరావు ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని మాజీ సైనికుల సంక్షేమ కమిటీని ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) తెలంగాణ రాష్ట్ర రాజ్య సైనిక బోర్డును కూడా ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా;

(ఈ) అయితే, గత మూడు సంవత్సరాలలో ఎన్ని బోర్డు సమావేశాలను నిర్వహించారు?

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహా రెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) 2015, డిసెంబరులో మాజీ సైనికులు మరియు వారి కుటుంబాల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

(ఇ) అవునండీ.

(ఈ) తెలంగాణ రాష్ట్ర సైనిక బోర్డును 22-12-2015 తేదీన ఏర్పాటు చేయడమయింది. సదరు బోర్డుకు గౌరవ ముఖ్యమంత్రి లేదా హోం శాఖ మంత్రి ప్రెసిడెంటుగా ఉంటారు. బోర్డు సమావేశాన్ని నిర్వహించాల్సి ఉంది. అయితే, గౌరవ ముఖ్యమంత్రి గారు 24-12-2016 వ తేదీన సైనిక సంక్షేమ శాఖ ఒక సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, సంక్షేమ పథకాలపై తీసుకున్న వివిధ నిర్ణయాలను ప్రకటిస్తూ శాసనసభలో ఒక ప్రకటన చేశారు.

**10.40 ఉ.** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాజీ సైనికోద్యోగులకు రెండు పెన్షన్‌లు పొందే వెసులుబాటు కూడా కల్పిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. పదవీ విరమణ, ఇతర అవార్డులు పొందినవారికి ఇచ్చే పారితోషకాన్ని గణనీయంగా పెంచడం జరిగింది. పరమవీరచక్ర అవార్డు పొందిన వారికి రూ. 10.00 లక్షలు మరియు కల్నల్ చక్ర అవార్డు పొందిన వారికి రూ. 10.00 లక్షలు పెంచడం జరిగింది. అదేవిధంగా, యుద్ధంలో మరణించిన సైనిక కుటుంబాలకు ఏ రకమైన పరిహారం, సదుపాయాలు ఇస్తున్నారో, సర్వీసులో ఉండి ప్రమాదాలు మరియు ఇతర కారణాల వల్ల మరణించిన సైనికుల కుటుంబాలకు కూడా అదేరకంగా పరిహారాన్ని ఇవ్వాలని నిర్ణయించాము. సైనికులు మరియు మాజీ సైనికుల

పిల్లలకు ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి రిజర్వేషన్ కూడా కల్పించడం జరిగింది.

వరంగల్ జిల్లాలో సైనిక స్కూలు ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించింది. త్వరలో ఏర్పాటు చేస్తాం. సైనికులు ఒకసారి ఏ రాష్ట్రంలో అయినా ట్యాక్స్ చెల్లించిన వాహనానికి తెలంగాణలో తిరిగి ట్యాక్స్ చెల్లించాల్సిన అవసరం నుంచి మినహాయించాం. సైనికులు నిర్మించుకున్న ఇళ్ళకు ఆస్తి పన్ను మినహాయించడమే కాకుండా, డబుల్ బెడ్రూమ్ ఇళ్ళలో మాజీ సైనికులకు 2 శాతం కోటా ఇవ్వాలని నిర్ణయించాము. రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న వీర సైనికులకు, వారి భార్యలకు ఇచ్చే పెన్షన్‌ను రూ.3,000/– నుండి రూ. 6,000/–లకు పెంచడం కూడా జరిగింది. స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్‌గా పనిచేస్తున్న మాజీ సైనికుల జీతాలను రూ. 10,000/– నుండి రూ. 20,000/– లకు పెంచుతూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. సైనికుల సంక్షేమం కొరకు మరిన్ని చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర స్థాయిలో సైనిక సంక్షేమ సలహా మండలిని ఏర్పాటు చేశాము. ఎన్డీఏ (నేషనల్ డిఫెన్స్ అకాడమీ)లో చేరిన రాష్ట్ర విద్యార్థులకు రెండు లక్షల రూపాయల నగదు పురస్కారాన్ని ఇస్తున్నాము. మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో సైనిక భవనాల నిర్మాణాలను చేపట్టడం జరిగింది.

**శ్రీ ఎన్. రామచంద్ర రావు (పట్టభద్రుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్):–** అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చాలా సుదీర్ఘంగా జవాబు ఇచ్చారు. ప్రభుత్వం రాజ్య సైనిక్ బోర్డ్‌ను స్థాపించడం జరిగింది. దాంట్లో గౌరవ ముఖ్యమంత్రిగారు కమిటీ ఫార్మ్ చేసి, చాలా విషయాల గురించి అందులో చర్చించడం జరిగిందని అన్నారు. ఈ రాజ్య సైనిక్ బోర్డ్ ఫార్మ్ అయిన తరువాత ఇంతవరకు మీటింగ్ కాలేదని సమాచారముంది. మొదటి మీటింగ్ గౌరవ ముఖ్య మంత్రిగారితో జరిగినప్పుడు, వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళలో 2 శాతం రిజర్వేషన్‌లు ఇస్తామని, అదేవిధంగా డిఫెన్స్ కాలనీలు అన్ని జిల్లాల్లో పెడతారని అనేకమైన సంక్షేమ పథకాల మీద ఆరోజు చర్చించడం జరిగింది. కానీ, ఆ విషయంలో ఇంతవరకు ఒక్క అడుగు కూడా ముందుకు పోలేదు. ఒక్క జి.ఓ.కూడా రాలేదు.

మన దేశ సరిహద్దుల్లో ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని సైనికులు మనలను కాపాడుతున్నారు. కాబట్టి, రాజ్య సైనిక్ బోర్డ్ రెగ్యులర్‌గా సమావేశమైతే, వారి సంక్షేమ పథకాలు కూడా బాగా అమల్లోకి వస్తాయి. Children of the Armed Persons (CAP) రిజర్వేషన్లలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి, హైదరాబాదులో స్థిరపడిన వారి పిల్లలకు కూడా ఆ క్యాప్ రిజర్వేషన్లను వర్తింపజేసే ఆలోచన ఏమైనా ప్రభుత్వం దగ్గర ఉందా అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

**శ్రీ టి. సంతోష్ కుమార్ (శాసనసభ నియోజకవర్గం):–** అధ్యక్షా, ధన్యవాదాలు. గత సంవత్సరం కరీంనగర్ జిల్లా కమలాపూర్ మండలంలోని మర్రిపూడి గ్రామానికి చెందిన కరుణాకర్ అనే వ్యక్తి, కాశ్మీర్‌లో మంచుచరియలు విరిగి పడి చనిపోయాడు. దాదాపు సంవత్సరం అవుతోంది. ఇంతవరకు అతనికి ఎక్స్‌గ్రేషియా గానీ, చనిపోయిన వారికి ఇచ్చే 5 ఎకరాల స్థలం గానీ ఇవ్వడం జరగలేదు. కావున, వారికి సహాయమందించాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:–** అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2015 డిసెంబరులో మాజీ సైనికుల కుటుంబాల విజ్ఞప్తిని పురస్కరించుకుని, రాష్ట్ర డి.జి.పి. ఛైర్మన్‌గా ఒక కమిటీని, జి.ఓ. నెం.1082, తేది.22.12.2015న ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీ జనవరి 2016 సంవత్సరంలో సమావేశమై, వివిధ విషయాలమీద చర్చించి, సూచనలు కూడా ఇవ్వడం జరిగింది. ఆ సూచనల ప్రకారంగా వారికి రూ. 3,000/– నుండి రూ.6,000/– చేయాలనీ, అదే విధంగా జీతాలు పెంచాలని, జిల్లాల్లో సైనిక్ బోర్డ్ ఆఫీసులు కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. వాటిమీద శరవేగంగా కార్యక్రమాలు చేస్తున్నాం.

తరువాత 2015 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సైనిక్ బోర్డ్ ఏర్పాటు చేస్తూ జి.ఓ. నెం.87, తేది.22.12.2015 నాడు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీనికి గౌరవ ముఖ్యమంత్రిగారు గాని లేదా గౌరవ హోం మంత్రిగారు గాని ప్రెసిడెంటుగా వ్యవహరిస్తారు. ఈ బోర్డు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ లేదా కేంద్ర రక్షణ శాఖ పరిధిలో మాజీసైనికుల సంక్షేమ సెక్రటరీలు వైస్ ప్రెసిడెంట్లుగా ఉంటారు. ఇద్దరు అడిషనల్ వైస్ ప్రెసిడెంట్లు, సైనిక సంక్షేమ డైరెక్టర్లు, 24 మంది ప్రభుత్వ కార్యదర్శులు, ప్రభుత్వ శాఖాధిపతులు మెంబర్లుగా

వ్యవహరిస్తారు. వీరు కాకుండా ఏడుగురు నాన్‌అఫీషియల్ సభ్యులు, ఆరుగురు స్పెషల్ ఇన్‌వైటీస్ కూడా ఈ సమావేశాలకు రావచ్చు. కాబట్టి, 2016 నాడు సైనిక్ వెల్ఫేర్ బోర్డు సమావేశం కావడం జరిగింది. ఆ సూచనల ప్రకారంగా గౌరవ ముఖ్యమంత్రిగారు సమావేశమయ్యే అసెంబ్లీలో ఈ ప్రకటన ఇవ్వడం జరిగింది. తరువాత, మళ్ళీ సమావేశం జరగలేదు. అతి తొందర్లో సమావేశాన్ని ఏర్పాటు చేసి, సైనికుల సమస్యల గురించి తప్పకుండా ఇంట్రెస్ట్ తీసుకొని చేస్తాం. ఎందుకంటే, దేశాన్ని రక్షించే వాళ్ళ కుటుంబాలను ఆదుకోవడం మన రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత.

## రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల విక్రయం

ప్రశ్న నెం.2237(118) శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి., :-గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాజీవ్ స్వగృహ పథకం క్రింద నిర్మించిన ఫ్లాట్లను సబ్సిడీ రేట్లపై రాష్ట్ర ఉద్యోగులకు అమ్మాలని ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) బండ్లగూడ, పోచారం వద్ద నిర్మించిన ఫ్లాట్లను ప్రభుత్వ ఉపాధ్యాయులకు అమ్మే ఏదైనా ప్రతిపాదన కూడా ఉన్నదా?

(ఈ) అయితే, ఏ విధానంలో వాటిని అమ్మడమవుతుంది?

గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రి (శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) "ముందు వచ్చిన వారికి ముందు అందించడం ప్రాతిపదిక" పై 'ఎలా ఉన్నదో అలాగే' అనే ప్రాతిపదికన సబ్సిడీ రేట్లకు రాజీవ్ స్వగృహ సంస్థ నిర్మించిన బండ్లగూడ (2240), పోచారం (1470) టౌన్‌షిప్‌లోని 3710 ఫ్లాట్లను అమ్మడానికి ప్రభుత్వం 21.12.2016 తేదీగల జి.ఒ.ఆర్‌టి.నెం. 201 ద్వారా ఆదేశాలను జారీ చేసింది.

(ఇ) తెలంగాణ రాష్ట్ర ఖజానా నుండి వేతనాలు డ్రా చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులతో సహా తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులందరూ బండ్లగూడ, పోచారం టౌన్‌షిప్‌ల ఫ్లాట్లను కొనుగోలు చేయడానికి అర్హులు.

(ఈ) జి.ఒ.ఆర్‌టి.నెం. 201 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫ్లాట్లను అమ్మడమవుతుంది.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి :** అధ్యక్షా, మంత్రిగారి జవాబులో, ప్రభుత్వ ఉద్యోగులకు చౌకధరల్లో గృహాలను విక్రయించాలని నిర్ణయించినట్లు చెప్పారు. రంగారెడ్డి జిల్లాలోని బండ్లగూడ, పోచారం ప్రాంతాలలో కొన్ని గృహాలు పూర్తికాగా, మరికొన్ని గృహాలు పూర్తి కానటువంటివి కూడా ఉన్నాయి. కాబట్టి, పూర్తయిన వాటిని ఏ రేటు ప్రకారంగా అమ్మాలనుకుంటున్నారు, పూర్తి కానటువంటి వాటిని ఏ రేటు ప్రకారంగా అమ్ముతారు?

రెండు – మంత్రిగారుగానీ, సెక్రటరీలు గానీ ఏ సమావేశాన్ని నిర్వహించినా కేవలం ఉద్యోగ సంఘాలను మాత్రమే ఆహ్వానిస్తారు. రాష్ట్రంలో మొత్తం ఒక లక్షా, నాలుగు వేలమంది టీచర్లున్నారు. నిబంధనల ప్రకారం టీచర్లు కూడా ప్రభుత్వ ఉద్యోగుల ప్రకారమే పరిగణింప బడుతున్నారు. సబ్‌హెడ్ 01, 08 క్రింద వారు జీతాలు తీసుకుంటున్నారు. కానీ, మా ఉపాధ్యాయులను మాత్రం ఒక్కనాడూ ఏ సమావేశానికి ఆహ్వానించలేదు. ఒక్క దానిలో కూడా ప్రయోజనం చేకూరలేదు. కాబట్టి, మా ఉపాధ్యాయులను కూడా ప్రభుత్వ ఉద్యోగులతో పాటు సమానంగా పరిగణించమని కోరుతున్నాను.

మూడు – ఈ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత, స్వగృహ క్రింద ఎంత మొత్తం చెల్లించారు. ఇంకేమైనా చెల్లించేందుకు అవకాశమున్నదా? చాలా డిమాండ్ ఉన్నది. మా టీచర్లకు ఒక్క ప్రయోజనం చేకూరలేదు. కాబట్టి, టీచర్ల కొరకు ప్రత్యేకంగా గృహాల నిర్మాణం చేసి, కేటాయింపులు చేసే అవకాశం ఏమైనా ఉంటుందా? ఈ మూడు ప్రశ్నలకు దాటవేయకుండా స్పెసిఫిక్‌గా సమాధానం ఇవ్వాల్సిందిగా తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ బలసాని లక్ష్మీ నారాయణ (స్థానిక సంస్థలు – ఖమ్మం):-** అధ్యక్షా, గౌరవ సభ్యులు, మా సోదరులు పాతూరి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడిన అంశం చాలా ముఖ్యమైనది. రాజీవ్ స్వగృహ గత ప్రభుత్వ హయాంలో చాలా చోట్ల పట్టణానికి దగ్గర్లో, మంచి డిజైన్‌తో కట్టడం జరిగింది. కొన్ని పూర్తి కాగా, మరికొన్ని మాత్రం అసంపూర్ణంగా ఉన్నాయి. ఇదే సభలో ఈ అంశంపై చాలా సార్లు మాట్లాడడం జరిగింది. అంతేగాక, కలెక్టరేట్‌లో, జిల్లా పరిషత్ మీటింగుల్లో కూడా ఈ అంశంపై మాట్లాడడం జరిగింది. రాష్ట్రం మొత్తం మీద వేల కోట్ల రూపాయలు బ్యాంకు లోన్లు తీసుకొని కట్టిన ఈ కట్టడాలు నిరుపయోగంగా ఉంటున్నాయి.

ఖమ్మంలో కూడా కరోడ్‌గిరిలో కూడా అలాంటి గృహాలు ఖాళీగా ఉంచడం వల్ల, అవి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఉపయోగపడుతున్నాయి. ప్రభుత్వానికి ఎన్నిసార్లు చెప్పినా, ఆలోచన చేస్తామని చెబుతున్నారు కానీ, ఆలోచన చేసి, ఆచరణలోకి తీసుకువచ్చే పరిస్థితి కనబడడం లేదు. ఇది ప్రభుత్వానికి నష్టం. ఇప్పటికే ఆ బిల్డింగులు కట్టి ఐదారు సంవత్సరాలు అయ్యింది. ఇంకా కొద్ది రోజులుంటే శిథిలావ్యవస్థకు చేరుకుంటాయి. రేటు విషయంలో అవసరమైతే ఇంకో వంద రూపాయలు తగ్గించైనా సరే, వాటిని వినియోగంలోకి తెస్తే, ప్రభుత్వానికి ఉపయోగముంటుంది. లోన్ ఫెసిలిటీ ఉంది కాబట్టి, ఉద్యోగస్తులకు ఇవ్వడంతోపాటు, కార్మికులకు కూడా కేటాయించే అవకాశం ఉంటే, పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:–** అధ్యక్షా, ఈ స్వగృహాల నిర్మాణంలో నాణ్యత లేదు. అందువల్ల, ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, ఎన్ని మీటింగులు ఏర్పాటు చేసినా కూడా, మా అన్నగారు ఉపాధ్యాయులకు అవకాశం లేదంటున్నారు. ఉద్యోగులను గానీ, ఉపాధ్యాయులను గానీ ఆకర్షించలేక పోతున్నాము. ఆ రెండు వర్గాలకు కేటాయించగా మిగిలిన ఇళ్లను ఇతర ప్రజానీకానికి కేటాయించే అవకాశాన్ని కల్పించి, ఆ బిల్డింగుల అమ్మకాన్ని తొందరగా పూర్తి చేయాలని కోరుతున్నాను. నాణ్యత లేకుండా కట్టడం వల్ల, చాలామటుకు ఇళ్లు కూలిపోయే దశకు, లేదా శిథిలావ్యవస్థకు చేరుకున్నాయి. పోచారం టౌన్‌షిప్‌లో బిల్డింగుల మధ్యలో చిన్న చిన్న మొక్కలు మొలిచాయి. కాబట్టి, ప్రభుత్వం వీలయినంత త్వరలో నిర్ణయం తీసుకొని ఉద్యోగులకు ప్రాధాన్యతనిస్తూ, మిగతా ప్రజలకు కూడా అవకాశమివ్వాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

రెండవది – పోచారం టౌన్‌షిప్‌కు సమీపంలో, చాలా గొప్పగా కట్టామని చెప్పుకుంటున్న సింగపూర్ టౌన్‌షిప్‌లో ప్రస్తుతానికి రెండు వేల కుటుంబాలు నివసిస్తున్నాయి. అక్కడున్న అందరూ కూడా, హౌసింగ్ బోర్డుకే చెడ్డపేరు తెచ్చేవిధంగా బయటకు వచ్చి నిత్యావసర వస్తువులన్నీ కొనుక్కొని పోవాల్సిన పరిస్థితి ఉంది. కామన్ ఏరియాలను ఆ సొసైటీలకు అప్పగించి, చట్టబద్ధంగా చేయగలిగింది చేసి, అక్కడున్న రెసిడెంట్స్‌ని ఆదుకోవాలి. ఎందుకంటే, పోచారం టౌన్‌షిప్‌ని కూడా హౌసింగ్ బోర్డు కట్టింది. ఈ టౌన్‌షిప్ నగరానికి తలమానికంగా ఉంది. కాబట్టి, ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:–** అధ్యక్షా, బండ్లగూడ, పోచారం ప్రాంతాలలో రాజీవ్ స్వగృహ పథకం క్రింద నిర్మించినటువంటి ఇళ్ళు క్వాలిటీగానే ఉన్నాయి. అక్కడ మార్కెట్ వాల్యూ దాదాపు ఒక చదరపు అడుగు రూ. 2,600/- నుండి రూ. 3,000/-ల వరకు ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఎన్జీఓలకు గానీ, తెలంగాణలో 010 పద్దు క్రింద జీతాలు తీసుకునే ప్రతీ ఒక్కరికీ కూడా ఈ గృహాలను తీసుకొనే హక్కు కల్పించడం జరిగింది. గౌరవ సభ్యులు పాతూరి సుధాకర్ రెడ్డి గారు "మా ఉపాధ్యాయులను ఎప్పుడూ ఆహ్వానించలేదని" చెప్పారు కాబట్టి, తదుపరి సమావేశానికి ఉపాధ్యాయ సంఘాల నాయకులకు ప్రత్యేకంగా సమాచారం ఇవ్వడం జరుగుతుంది. అందరూ కూడా అర్హులే. దానిలో ఎటువంటి వివక్ష ఉండదు. పోలీస్ డిపార్ట్‌మెంటు వారు కూడా అర్హులే అని గతంలో చెప్పడం జరిగింది. ఇంకెవరైనా ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఇవి తీసుకోవడానికి అర్హులే. ఆన్‌లైన్ సిస్టమ్‌లో ఫస్ట్ కమ్ ఫస్ట్ ప్రయారిటీ క్రింద ఇవ్వడం జరుగుతుంది.

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న దశలో, 2014 సంవత్సరం కంటే ముందు రూ. 919.31 కోట్లు బ్యాంకులలో అప్పులున్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రూ. 723.13 కోట్లు, తెలంగాణ ప్రభుత్వ హామీతో రూ. 400 కోట్లు, అంటే మొత్తం రూ. 1,123 కోట్లు వడ్డీని మనం చెల్లించడం జరిగింది. ఇప్పుడు బండ్లగూడలో నిర్మాణం పూర్తయిన ఫ్లాట్లకు ఒక చదరపు అడుగుకి రూ. 1,900/-లుగా, పాక్షికంగా పూర్తయిన వాటికి రూ. 1,700/-లుగా నిర్ణయించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఉద్యోగస్తుల నాయకులతో చర్చించి ప్రభుత్వానికి నష్టం వచ్చినప్పటికీ ఈ ధరలను నిర్ణయించడం జరిగింది. పోచారంలో నిర్మాణం పూర్తయిన ఫ్లాట్లకు ఒక చదరపు అడుగుకి రూ. 1,700/-లు, పాక్షికంగా పూర్తయిన వాటికి రూ. 1,500/-లుగా నిర్ణయించడం జరిగింది.

గౌరవ సభ్యులు శ్రీ బలసాని లక్ష్మీ నారాయణ గారు మాట్లాడుతూ, ఖమ్మంలో 576 ఫ్లాట్లను నిర్మించడం జరిగిందనీ, గతంలో అక్కడున్న మంత్రివర్యులు కూడా

నిర్ణయం తీసుకొని ఉద్యోగస్తులకు ఇచ్చి ఉండుంటే బాగుండేదని, ఆక్యుపేషన్ లేక ఆ నిర్మాణాలు పాడవుతున్నాయని చెప్పారు. కాబట్టి, ఆ నిర్మాణాల పట్ల కూడా త్వరలో ఒక మంచి నిర్ణయం తీసుకుని ఖమ్మంలో ఉన్న వాటిని కూడా కేటాయింపు పూర్తి చేయడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు పల్లా రాజేశ్వర రెడ్డిగారు మాట్లాడుతూ, క్వాలిటీ గురించి ప్రస్తావించారు. క్వాలిటీ బాగుంది. ఆ పరిసర ప్రాంతాలను పూర్తిగా రిపేర్లు చేయడం జరుగుతుంది. ఈ అప్పులు పూర్తయిన తరువాత, ఆన్‌లైన్ సిస్టమ్ ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ ప్రయారిటీ క్రింద ఇవ్వడం జరుగుతుంది కాబట్టి, ఈ గృహాలు తీసుకున్న వారికి మంచి సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుంది. పోచారం, బండ్లగూడలలో దాదాపు 3,710 ఫాట్లు ఉన్నాయి. అతి తొందరలోనే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.

**SRI MOHAMMED ALI SHABBIR (ASSEMBLY CONSTITUENCY):**

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): کیا آپ منسٹر ہیں جو بار بار اُٹھ رہے ہیں۔ ایسا مت بولیے کیوں کہ دوسروں کو بھی موقع ملنا چاہیے، یہ debate ہے۔ آپ کھڑے ہو کر میرے تعلق سے کہے ہیں، آپ چیلنج کر رہے ہیں کیا میں کچھ بھی نہ کہوں۔

తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ క్రింద ఎన్ని ఫాట్లు కట్టారు? వాటిలో ఎన్ని ఆక్యుపేషన్ అయ్యాయి? మిగిలిన వాటిని ఎప్పటిలోగా అలాట్ చేస్తారు? ఉద్యోగస్తులకా, టీచర్లకా లేదా ఓపెన్ ఆక్షన్‌లో పెడతారా? ఆ తరువాత ఓపెన్ ఆక్షన్‌లో డిస్కౌంట్ పెట్టి, ఏదోఒక విధంగా దాన్ని డిస్పోజ్ చేస్తేనే, ప్రభుత్వం మీద అప్పుల భారం తగ్గుతుంది. వడ్డీ కూడా తగ్గుతుంది. కామారెడ్డి నియోజకవర్గంలో కూడా వందలకొద్దీ ఇళ్ళు అలానే పడి ఉన్నాయి. ఏదో ఒక పాలసీని తీసుకుని, ఆ ఇళ్లను తొందరగా డిస్పోజ్ చేయమని మొత్తం గౌరవ సభ్యులందరూ చెబుతున్నారు. వారందరి భావం ఏమంటే, ప్రైవేటు వాళ్ళకో, మధ్యతరగతి వాళ్ళకో, ఎవరో ఒకరికి ఉపయోగపడే విధంగా దానిని త్వరగా డిస్పోజ్ చేయమని కోరుతున్నారు. అవసరమైతే లెజిస్లేటివ్ అసెంబ్లీలో ఒక కమిటీ వేసి, డిస్పోజ్ చేయమని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

11.00 ఉ. **శ్రీ సబావత్ రాములు నాయక్:–** అధ్యక్షా, సబ్సిడీతో ఇస్తున్న రాజీవ్ స్వగృహ ఇళ్ల విషయం గురించి మంత్రి వర్యులకు ఇంతకు ముందు లెటర్ రాయడం జరిగింది. వీటి ధర చాలా ఎక్కువగా ఉన్నది. వీటిని ప్రభుత్వ స్థలంలో కట్టడం జరిగింది. ఉద్యోగస్థులు చాలా మంది తక్కువ రేటు అయితే కొనుక్కుంటామని దరఖాస్తులు పెట్టుకున్నారు. ప్రైవేటు కంపెనీలలో కూడా ఇంత రేటు లేదు. ఐరన్ కిటికీలు, డోర్లు ఉన్న ఇండ్లకు చదరపు అడుగు రూ. 1900 లు అంటే కొనడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. కొన్ని ఇండ్లు పడిపోయే దశలో ఉన్నాయి, మరికొన్ని ఇండ్ల కిటికీలు విరగ్గొట్టుకొని తీసుకొని వెళ్లినట్లుగా కనపడుతున్నాయి. వీటికి ధర తక్కువ చేసి ఎవరికైతే ఇండ్లు లేవో వారికి శాంక్షన్ చేస్తే వారు ముందుకు వచ్చి కొనుక్కునే అవకాశాలు ఉంటాయని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మొత్తం నిర్మాణం చేసిన గృహాలు 11,135. దానిలో 3,677 గృహాలు అమ్మడం జరిగింది. అమ్మవలసిన గృహాలు 8,458. ప్రభుత్వం హౌజింగ్ బోర్డుద్వారా నిర్మించిన గృహాలను లబ్దిదారులు మరియు ఆసక్తి ఉన్న ఇతరులకు అమ్మడానికి తొందరగానే ప్రయత్నం జరుగుతోంది. కామారెడ్డి, నల్గొండ, ఖమ్మం, గాజులరామారం, జవహర్ నగర్ వంటి ప్రాంతాలలో అమ్మవలసిన గృహాలు ఉన్నాయి.

అదే విధంగా శ్రీ సబావత్ రాములు నాయక్ గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చదరపు అడుగు రూ.1900లు అంటే ఎక్కువ రేటు అంటున్నారు. ఓపెన్ మార్కెట్లో రూ. 2600లకి ఇచ్చినా తీసుకోవడానికి చాలా మంది సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులందరు ప్రాతినిథ్యం వహించారు కాబట్టి, ముఖ్యమంత్రిగారు ప్రాముఖ్యత ఇచ్చి ఇంత తక్కువ ధరకు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. ఓపెన్ మార్కెట్లో రూ. 3000ల ధర పలుకుతుంది. అందరూ ఈ విషయాన్ని ఒప్పుకున్నారు. శ్రీ సబావత్ రాములు నాయక్‌గారు కొత్తగా ఇప్పుడు రేటు ఎక్కువ ఉందని అంటున్నారు. మరొకసారి విచారణ చేయమని చెబుతాము. ఉపాధ్యాయులకు ఇవ్వాలని అంటున్నారు కాబట్టి ఒకసారి మీటింగ్ పెట్టి తెలియజేస్తాం. బ్యాంకుల ద్వారా లోన్ తీసుకొని వారి జీతాల నుండి కూడా అడ్జస్ట్ చేయించుకునే సౌకర్యం కూడా ఉంది.

## నిమ్స్ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కొరత

ప్రశ్న నెం. 2388 (119) శ్రీ సబావత్ రాములు నాయక్, ఎం.ఎల్.సి.,:–గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) నిమ్స్ ఆసుపత్రిలో పరికరాలు, వసౌలిక సదుపాయాలు లేనందువల్ల రోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి;

(ఇ) రోగుల అవసరాలను తీర్చడానికి కొత్త పరికరాలను కొనుగోలు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. సి. లక్ష్మారెడ్డి):- (అ)లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ఇదివరకే పరికరాలను సేకరించడమయింది. వివరాలను అనుబంధం రూపంలో సభాసమక్షంలో ఉంచడమయింది.

**Annexure**

**List of equipment procured for NIMS during the year 2015-2016.**

| S. No. | Name of the Equipment | Quantity | Equipment Model / Make | Total Cost |
|---|---|---|---|---|
| 1 | Ultrasonic Generator with Vessel Sealing System | 1 no. | Ethicon | Rs.19,00,446/- |
| 2 | Bipolar Saline TURP Vessel, Sealing | 1 no. | Thunder Beat | Rs.25,89,451/- |
| 3 | Elisa Reader | 1 no. | Thermo Fisher Scientific, USA | Rs.2,86,537/- |
| 4 | -80$^{0}$ C Deep Freezer | 1 no. | Thermo Fisher Scientific USA | Rs.5,86,465/- |
| 5 | Cytocentrifuge | 1 no. | Shandon Cystospin 4 | Rs.7,93,931/- |
| 6 | -20º C Freezer | 1 no. | Model:F400 SAEV-TS Thermo Scientific GPS Series Lab Freezer | Rs.2,47,448/- |
| 7 | THERAPAPEUTIC VIDEO BRONCHOSCOPE | 1 no. | Model: EB-1970K PENTAX | Rs.18,41,371/- |
| 8 | 128 Channel Long Term Monitoring Digital Video EEG System | 1 no. | Nicolet | Rs.70,55,044/- |
| 9 | EMG V 21 Synergy System | 01 no. | Nicolet | Rs.57,61,885/- |
| 10 | Three Channel Monitors | 44 nos. | Philips Intellivue MP5 | Rs.80,52,000/- |
| 11 | Echo Machines with TEE Transducer | 03 nos. | Philips make | Rs.1,39, 02,000/- |
| 12 | Multichannel Monitor | 12 nos | Nihon Kohden make | Rs.37,90,884/- |
| 13 | 3 Pin Mayfield Head Clamps | 03 nos | Rs.9,09,562/ | Rs. 27,28,686/- |
| 14 | Anaesthesia Workstations | 08 nos | U.S.$ 50,490/- CIF, Hyd | Rs. 2,92,53,628/- |
| 15 | Autoclaves | 02 nos | Rs.5,64,367/- | Rs.11,28,734/- |
| 16 | Defibrillators | 17 nos | Rs.2,27,000/- | Rs. 38,59,000/- |
| 17 | Mid Range Colour Dopplers | 02 nos | Rs.39,00,000/- | Rs.78,00,000/- |
| 18 | TMT Machine | 01 no. | U.S $ 25,000/- CIF,Hyd. | Rs.19,12,358/- |
| 19 | 5 KVA UPS for 30 Minutes Back up for TMT Machine | 01 no. | Rs.1,00,000/- | Rs.1,00,000/- |
| 20 | Ultrasonic Aspirator | 02 nos | 43,123/- CIF, Hyd | Rs. 69,65,567/- |
| 21 | Video Endoscope System | 01 no. | Rs.58,74,154/- | Rs.58,74,154/- |
| 22 | Video Laryngoscope with Disposable Blades | 02 nos. | Rs.3,54,900/- | Rs.7,09,800/- |

| | | | | |
|---|---|---|---|---|
| 23 | Video Laryngoscope with all handle Blades | 02 nos | Rs.8,62,096/- | Rs.17,24,192/- |
| 24 | 300/400 Ma X-Ray Machine | 2 nos. | Multi Ease/Muiltipohos 450/Standix of Siemens make. | Rs.25,89,320/- |
| | **Total** | | | **11,14,52,901/-** |

**List of equipment procured for NIMS during the year 2016-2017.**

| S. No | Description | Quantity | Each rate | Amount (Rs.) |
|---|---|---|---|---|
| 1 | Single Chamber Temporary Pulse Generators | 10 nos | 82,795/- | 8,27,950/- |
| 2 | Multichannel Monitors | 02 nos | 1,75,329/- | 3,50,658/- |
| 3 | Mammography System (Analog) | 01 no | 45,00,000/- | 45,00,000/- |
| 4 | 3.0 T MRI | 01 no | 13,70,90,000/- | 13,70,90,000/ |
| 5 | Single Plane Cardiovascular Catheterization with Digital Substraction Angiography Labs | 2 nos | 1)6,40,00,000/-<br>2)4,48,53,579/- | 10,88,53,579/- |
| 6 | C-Arm Image Intensifier for Urology/MGE | 01 | 54,05,400/- | 54,05,400/- |
| 7 | C-Arm Image Intensifier for Orthopaedics Dept. | 01 | 54,60,000/- | 54,60,000/- |
| 8 | C-Arm for Neurosurgery Department | 01 | 61,05,450/- | 61,05,450/- |
| 9 | Spiro Meter DLCO for Respiratory Medicine Dept. | 01 | 21,50,000/- | 21,50,000/- |
| 10 | Liver Transplant Retractor System | 2 sets | 6,21,560=50 | 12,43,121/- |
| 11 | Sleep Lab system | 01 no. | 13,00,000/- | 13,00,000/- |
| 12 | Star Drive DBS Application | 01 | 34,25,000/- | 34,25,000/- |
| 13 | Basic Ultrasound and Colour Doppler Sytem (Bibinagar ) | 01 | 7,88,109/- | 7,88,109/- |
| 14 | 300/400 Ma X-Ray Machine (Bibinagar) | 01 | 6,57,890/- | 6,57,890/- |
| | **Total** | | | **27,81,57,157/-** |

## List of equipment for which Orders Placed during the year 2017 to till date

| S.No | Description | Quantity | Each rate | Amount (Rs.) |
|---|---|---|---|---|
| 1 | 128 Slice Multi Detector C.T.Scanner | 01 (To be supplied) | 6,46,24,000/- | 6,46,24,000/- |
| 2 | PET-CT | 01 (To be supplied) | 14,87,15,000/- | 14,87,15,000/- |
| 3 | Dual Head SPECT-CT | 01(To be supplied) | 5,65,88,010/- | 5,65,88,010/- |
| 4 | Dual Head SPECT-Gamma Camera | 01(To be supplied) | 1,83,44,000/- | 1,83,44,000/- |
| 5 | Gastroendosonography System & Endobronchial Ultrasound Scope | 01 (To be supplied) | 2,25,00,000/- | 2,25,00,000/- |
| 6 | Haemodialysis Machines | 30 | 4,72,500/- | 1,41,75,000/- |
| 7 | R.O.System with capacity upto 4000 liters/hour | 01 | 56,00,000/- | 56,00,000/- |
| 8 | Platelet Aggregometer | 01(To be supplied) | 48,30,000/- | 48,30,000/- |
| 9 | Ultrasonic Aspirator for SGE | 01 | 54,00,000/- | 54,00,000/- |
| 10 | 3D Laproscopy System | 01 | 72,04,674/- | 72,04,674/- |
| 11 | ICU EEG System (NL) | 01 | 24,07,860/- | 24,07,860/- |
| 12 | Medical Thoracoscopy | 01(To be supplied) | 16,71,375/- | 16,71,375/- |
| 13 | Electrically Operated Micro Driver with Cutting Tools | 01 (To be supplied) | 23,30,999/- | 23,30,999/- |
| | | | Total | 35,43,90,918/- |

Note:

| | |
|---|---|
| * List of quipment procured for NIMS during the year 2015-2016. | Rs. 11,14,52,901-00 |
| * List of quipment procured for NIMS during the year 2016-2017. | Rs. 27,81,57,157-00 |
| * List of quipment procured for NIMS during the year 2017. | Rs. 35,43,90,918-60 |
| | Rs. 74,40,00,976-00 |

**శ్రీ సబావత్ రాములు నాయక్:–** అధ్యక్షా, నిమ్స్ ఆసుపత్రి చాలా ప్రాముఖ్యత కలిగినది. చాలా మంది రోగులు ఇక్కడికి వస్తూ ఉంటారు. ఇప్పటి వరకు రూ.74,40,00,976 విలువ గల పరికరాలను కొనుగోలు చేయడం జరిగిందని మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో పొందుపరచబడి ఉంది. బెడ్స్ 1140 నుండి 1500 వరకు పెంచడం జరిగింది. అదే విధంగా రోజుకు రోగులు 1500 నుండి 2500 మంది వస్తూ ఉంటారు. రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్న తరువాత రిపోర్టు రావడానికి దాదాపు 4 రోజుల సమయం పడుతుంది. పరికరాలు కొన్నారు గానీ రిపోర్టులు రావడం మాత్రం చాలా ఆలస్యం అవుతుంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత డా.సి. లక్ష్మారెడ్డిగారు, డైరెక్టర్ మనోహర్ గారు చాలా కృషి చేస్తున్నారు. వారు వచ్చిన తరువాత ఆసుపత్రిని బాగా అభివృద్ధి చేయడం వలన రోగుల సంఖ్య పెరగడం జరిగింది. లిఫ్ట్ సౌకర్యం కూడా లేదు. పాత భవనం నుండి కొత్త భవనానికి రోగులు నడుచుకుంటూ వెళుతున్నారు. క్యాథల్యాబ్ అనే పరికరం లేక రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రోజుకు 200 నుండి 300 వరకు యాంజియోగ్రామ్ పరీక్ష చేయించుకోవడం కొరకు రోగులు నిమ్స్ ఆసుపత్రికి వస్తూ ఉంటారు. ప్రజా ప్రతినిధులకు కూడా యాంజియోగ్రామ్ రిపోర్టుల కొరకు రెండు, మూడు రోజులు ఎదురు చూడవలసిన పరిస్థితులు ఉన్నాయి. మరి సామాన్య ప్రజానీకము విషయంలో ఇంకా ఎంత సమయం పడుతుందో ఆలోచించాలని కోరుతున్నాను. కొన్ని పరీక్షలు చేయించుకోవడం కోసం బయటకు వెళ్లవలసిన పరిస్థితి ఉంది. అయితే ఏ విభాగంలో అయితే పరికరాలు తక్కువగా ఉన్నాయో అక్కడ ఆ పరికరాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. Bonemarrow Transplantationకి సంబంధించిన వివరాలను తెలుపవలసిందిగా కోరుతున్నాను. హార్ట్ పేషంట్లు మరియు వృద్ధులు క్యూలో నిలబడకుండా ఉండే విధంగా చూడాలని కోరుతున్నాను. తమరి ద్వారా మంత్రిగారికి లిస్ట్‌ను పంపిస్తున్నాను. ఏ ఆసుపత్రులలో అయితే పరికరాలు తక్కువ ఉన్నాయో అక్కడ కొనుగోలు చేసి పెట్టాలని కోరుతున్నాను. రెవెన్యూకి సంబంధించిన రోగులు చాలా తక్కువ మంది వస్తున్నారు.

ఆసుపత్రికి సంబంధించి రూ.74,40,00,976 పరికరాలు కొనుగోలు చేయడం జరిగింది. అలా కాకుండా డైరెక్టర్ దగ్గర రూ.5 కోట్లు ఉంచితే అత్యవసర పరికరాల కొనుగోలుకు ఉపయోగపడుతుందని తెలుపుతున్నాను. అదే విధంగా ప్రజాప్రతినిధులు లెటర్ రాసి ఇస్తే ఏమన్నా కన్సెషన్ ఇస్తారా అని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ (శాసనసభ నియోజకవర్గం):–** అధ్యక్షా, ఇంతకు ముందు కూడా మంత్రిగారిని అనుబంధ ప్రశ్నను అడిగాను. కానీ నాకు సరైన సమాధానం రాలేదు. సి.టి. యాంజియోగ్రామ్ పరికరాన్ని రోగుల కోసం కొనుగోలు చేశారా? ఈరోజుల్లో 40 సంవత్సరాలు దాటిన వారికి గుండె సంబంధిత రోగాలు ఎక్కువగా వస్తున్నాయి. శ్రీ సబావత్ రాములు నాయక్ గారు చెప్పినట్లు యాంజియోగ్రామ్ చేయాలంటే it is a painful process. బైపాస్ చేసి క్లాట్స్ ఎన్ని ఉన్నాయి, ఆ క్లాట్స్ ప్రకారం ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలా లేదా స్టంట్‌లు వేయాలా వంటి విషయాలను కనుగొనడం జరుగుతోంది. సి.టి. యాంజియోగ్రామ్ పరికరాన్ని ప్రైవేటు ఆసుపత్రుల వారు ఉపయోగిస్తున్నారు. దీని ప్రకారం మనిషిని పండుకోబెట్టి పరీక్ష చేస్తే వెంటనే ఎన్ని క్లాట్స్ ఉంటాయనే విషయాన్ని with in minituesలో రిపోర్ట్ వస్తోంది. కాబట్టి అటువంటి పరికరాన్ని కొనుగోలు చేశారా? లేదా కొనుగోలు చేసే ఆలోచనలో ఉన్నారా అని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ బలసాని లక్ష్మీనారాయణ:–** అధ్యక్షా, సామాన్యులకు అందుబాటులో ఉండే ఆసుపత్రి నిమ్స్ ఆసుపత్రి. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత మన వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగారు శ్రద్ధ వహించి మంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ నిన్న రాత్రి ఒక రోగి భూపాల్ పల్లి జిల్లా వెంకటాపురం నుండి వస్తే చేర్చుకోవడానికి బెడ్స్ లేవు అన్నారు. నేను ఫోన్ చేస్తే ఇప్పటివరకు కూడా స్ట్రెచర్ మీదనే ఉన్నాడని తెలిసింది. అక్కడ చాలా భవనాలు ఉన్నాయి కానీ, అవన్నీ పాత సామానులతో నిండిపోయి ఉన్నాయి. కావలసినన్ని బెడ్స్ కూడా లేవు. సామాన్యులకు అందుబాటులో ఉండే వైద్యశాల నిమ్స్ ఆసుపత్రి. ప్రైవేటు ఆసుపత్రులకు వైద్యం కోసం వెళితే లక్షల రూపాయలు ఖర్చు పెట్టవలసి వస్తోంది. తెల్ల రేషన్ కార్డుదారులు ఇక్కడికి వచ్చి వైద్యం చేయించుకునే సదుపాయం కూడా ఉంది. కాబట్టి నిమ్స్ ఆసుపత్రిలో బెడ్స్ పెంచాలని కోరుతున్నాను. అదే విధంగా శ్రీ సబావత్ రాములు నాయక్ గారు అన్నట్లుగా పరీక్షల కోసం కొత్త భవనంలోని వారు కూడా పాత భవనానికి రావలసి వస్తోంది. రెండు భవనాలలో కూడా కావలసిన పరికరాలను ఉంచే ఏర్పాట్లు చూడాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**డా. ఆర్. భూపతి రెడ్డి (స్థానిక సంస్థలు – నిజామాబాద్):–** అధ్యక్షా, రోగులను పరీక్షించడానికి డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్, ఎలక్ట్రానిక్ గూడ్స్, అల్ట్రా సౌండ్, సి.టి. స్కాన్, ఎంఆర్ఐ మొదలగు పరికరాలు ఉంటాయి. చాలా ఆసుపత్రులల్లో కొన్ని కోట్ల రూపాయలను వెచ్చించి ఏర్పాటు చేయడం జరిగింది. కానీ అవి పని చేయడం లేదు. ఎందుకంటే రెగ్యులర్ మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ అనేది సరిగ్గా లేదు. తెలంగాణలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల పరికరాలను మెయింటెనెన్స్ కోసం ఒక ఏజన్సీకి ఇస్తారనే సమాచారం నాకు తెలిసింది. అలాంటి నిర్ణయం తీసుకున్నారా? ఈ మధ్య కాలంలో ఒక వ్యక్తి గాంధీ ఆసుపత్రికి వెళితే ఎంఆర్ఐ స్కాన్ చేయడానికి నాలుగు నెలల సమయం పడుతుందని చెప్పారంట. అక్కడ పరికరం ఉంది కాని అది పని చేయడం లేదు. దీని వలన ప్రజాధనం నిరూపయోగమువుతుంది. కారణం మెయింటెనెన్స్ లేకపోవడమే. దానికి సంబంధించిన వివరాలను తెలియజేయవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ కొంపల్లి యాదవరెడ్డి (శాసనసభ నియోజకవర్గం):–** అధ్యక్షా, చాలా ప్రభుత్వ ఆసుపత్రులల్లో పరికరాలు పాతవి అయిపోయినాయి. ఈ మధ్య నిమ్స్ ఆసుపత్రిలో కొత్త పరికరాలను కొనుగోలు చేసి పెట్టారు. గౌరవ సభ్యులు తెలిపినట్లుగా సిటి యాంజియో అనే పరికరం మన దగ్గర లేదు. ఆ పరీక్ష చేయించుకోవాలంటే ప్రైవేటు ఆసుపత్రులల్లో రూ.10,000 నుండి రూ.15,000 వరకు ఫీజును తీసుకుంటున్నారు. సభ్యులు బయటి ఆసుపత్రులకు వెళ్లి చేయించుకుంటున్నారు. డైరెక్టర్ గారిని కూడా నేను వెళ్లి కలవడం జరిగింది. అటువంటి పరికరం తప్పకుండా కొనుగోలు చేసే అవకాశం ఉందా? ఫిజియోథెరపి యూనిట్‌లో చాలా పాతకాలం నాటి పరికరాలు ఉన్నాయి. అక్కడికి వెళ్లడానికి సభ్యులు ఎవరూ ఇష్టపడటం లేదు. కాబట్టి కొత్త ఫిజియోథెరపీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తారా? లేదా దానిలో ఏమన్నా మార్పులు తీసుకురావడానికి ప్రత్యేక నిబంధనలను తీసుకొస్తారా? అని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు (స్థానిక సంస్థలు – హైదరాబాద్):–** తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత నిమ్స్ ఆసుపత్రే కాకుండా చాలా ఆసుపత్రులు అభివృద్ధిలోకి వచ్చాయి. చాలా సంతోషం. ఇప్పుడు రూ.74 కోట్లతో కొన్ని పరికరాలు పాత పరికరాల స్థానంలో వీటిని తెచ్చారా లేదా అడిషనల్‌గా కొనుగోలు చేశారా? చాలా పరికరాలు ఉన్నాయి కానీ అవి ఉపయోగంలో లేవు. అదే విధంగా బయో టెక్నీషియన్స్ సిబ్బంది లేరు వారిని నియమిస్తారా? అని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అదే విధంగా ఈ రోజు పేపర్లో ఒక వార్త వచ్చింది. కార్డియాలజి కొత్త విభాగంలోని 1,2,3 బ్లాక్‌లలోని టాయిలెట్స్‌ను బంద్ చేశారు. అక్కడికి వచ్చే పేషంట్లకు, అటెండర్లకు, డాక్టర్లకు కూడా ఇబ్బంది అవుతుందనే వార్తలు వచ్చాయి. ఎందుకు టాయిలెట్లను బంద్ చేశారు మరియు పరికరాల కొనుగోలు విషయాలను గురించి తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ కర్నె ప్రభాకర్ (నామినేటెడ్):** అధ్యక్షా, నిత్యం ప్రజా జీవితంలో ఉంటాము కాబట్టి, రోజూ మా దగ్గరికి ఎవరో ఒకరు రోగులు వస్తూనే ఉంటారు. ప్రతిరోజు నేను ఫోన్‌లో డాక్టర్‌గారితో లేదా డైరెక్టర్‌గారితో మాట్లాడతాను. ఈ సంవత్సరంలో దాదాపు 8 సార్లు మాట్లాడాను. గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన వాటిలో ఆసుపత్రులు కూడా ఉన్నాయి. రోగుల సంఖ్య పెరుగుతున్నది. కానీ వస్తున్నటువంటి ఫిర్యాదులు ఏమంటే సరైనటువంటి పర్యవేక్షణ లేదు, బెడ్స్ అందుబాటులో లేవు, రోగులను పట్టించుకోవడం లేదనే మాటలు వినపడుతున్నాయి. అలాంటి మాటలు రాకుండా చూడాలని కోరుతున్నాను.

**డా. సి. లక్ష్మారెడ్డి:** అధ్యక్షా, సభ్యులందరూ అడిగిన ప్రశ్నలలో ఎక్కువగా బెడ్స్ మరియు పరికరాల గురించి అడగడం జరిగింది. నిమ్స్ ఆసుపత్రిలో బెడ్స్ సంఖ్యను 1100 నుండి 1500ల వరకు మరియు అత్యవసర బెడ్స్‌ను 40 నుండి 100కి పెంచడం జరిగింది. నిమ్స్ ఆసుపత్రి మీద ప్రజలకు నమ్మకం ఉండటం వలన చాలా మంది రోగులు వస్తూ ఉంటారు. బెడ్స్ నిండిన తరువాత వచ్చే రోగులను జాయిన్ చేసుకోవడానికి అవకాశం ఉండదు. కాబట్టి ఆ పరిస్థితిని గౌరవ సభ్యులు, ప్రజలు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. అత్యవసర బెడ్స్‌ను 100కి పెంచినా ఇంకా ఎక్కువగానే రోగులు వస్తున్నారు. దాని తీవ్రతను తట్టుకోవడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలా అని ఆలోచిస్తున్నాం. ఇప్పటి వరకు దాదాపు మూడు సంవత్సరాల నుండి కొత్త ఫర్నీచర్‌కు రూ. 2 కోట్లను వెచ్చించి 850 కొత్త పడకలను, 6,000 బెడ్‌షీట్స్‌ను కొనుగోలు చేయడం జరిగింది. వైద్య పరికరాలు రూ.42కోట్లతో సిటీస్కాన్, ఎంఆర్ఐ, మరియు రెండు క్యాథ్‌ల్యాబ్స్‌లను కొనుగోలు

చేయడం జరిగింది. దానిలో ఒకటి హైఎక్విప్‌మెంట్ కలిగినది. క్యాథ్‌ల్యాబ్స్ పరికరాలు సౌత్ ఇండియాలో ఎక్కడా లేవు. కార్డియాక్‌కు సంబంధించి హైదరాబాదులోని ఏ కార్పొరేట్ ఆసుపత్రిలో లేని క్యాథ్‌ల్యాబ్స్, కేవలం మన నిమ్స్ ఆసుపత్రిలోనే ఉన్నాయి. తరువాత మూడు C - Arm, మమ్మోగ్రఫీ మిషన్లను కొనుగోలు చేయడం జరిగింది. sleep lab అనే దానిని కొత్తగా ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా మెడిసిన్, అర్థోపెడిక్, న్యూరాలజి, యూరాలజి ఈ నాలుగు అదనపు యూనిట్లను కొత్తగా ఏర్పాటు చేయడం జరిగింది. రూ.4కోట్లతో కొత్తగా 90 స్పెషల్ రూమ్‌లను ఆధునీకరించడం జరిగింది. దానిలో 45 రూమ్‌లు అందుబాటులోకి వచ్చాయి. రూ.33 కోట్ల రూపాయలతో SPECT-CT, PET.CT వంటి అధునాతన పరికరాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. రూ.2 కోట్ల రూపాయలతో పి.జి. హాస్పిటల్‌ను ఆధునీకరించడం, స్టెమ్ సెల్ థెరపీ కొరకు రూ. 20 కోట్ల వ్యయంతో మూల కణాల పరిశోధన భవనాలను తొందరలోనే ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను. రూ.5 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ ల్యాబొరేటరీ ఏర్పాటు చేస్తాం. అదే విధంగా రూ.2.5కోట్లతో వయోవృద్ధుల చికిత్స విభాగాన్ని ప్రారంభిస్తున్నాం. కొత్త ఓపి టవర్లు, కిడ్నీ టవర్లు ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. డాక్టర్ల సంఖ్యను ఇప్పటికే పెంచడం జరిగింది. వివిధ దశల్లో ప్రమోషన్లు మరియు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతుల్లో 75 ఫ్యాకల్టీ మెంబర్స్‌ని తీసుకొని ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 116 నుండి 191కి పెంచడం జరిగింది. వైద్య విద్యార్థులు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు 80 సీట్లకు అదనంగా 44 సీట్లను పెంచడంతో మొత్తం 124 పీజీ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ చర్యల వల్ల ప్రతిరోజు ఓపిల సంఖ్య 1500 నుండి 2500 వరకు పెరిగింది. ఇన్‌పేషంట్ల సంఖ్య 1140 నుండి 1500 వరకు పెరిగింది. అవయవ మార్పిడి శస్త్ర చికిత్స వంటి సంక్లిష్ట శస్త్ర చికిత్సలను కూడా నిమ్స్ ఆసుపత్రిలో చేస్తున్నాము. నిమ్స్ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో 1000 కిడ్నీ ఆపరేషన్లు చేయడం జరిగింది.

గౌరవ సభ్యులు శ్రీ కొంపల్లి యాదవరెడ్డి, శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ గార్లు C.T. యాంజియోగ్రామ్ గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆ పరికరాన్ని కొనుగోలు చేయడం జరిగింది. అది రెండు నెలల్లో అందుబాటులోకి వస్తుందని తెలియజేస్తున్నాను. ఎక్విప్‌మెంట్ మెయింటెనెన్స్ గురించి గౌరవ సభ్యులు భూపతి రెడ్డిగారు ఇంతకుముందు ప్రస్తావించారు. కొత్త ఎక్విప్‌మెంట్‌ను కొనుగోలు చేస్తే, వాటికి పది సంవత్సరాల వరకు ఆయా కంపెనీల వారెంటీ ఉంటుంది కాబట్టి, వారే ఇస్తారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల్లో ఉపయోగంలో ఉన్న ఎక్విప్‌మెంట్‌కు మెయింటెనెన్స్ సర్వీసు కొరకు టెండర్లను పిలవడం జరిగింది. చాలా తక్కువ రేటుకు అగ్రిమెంట్ కూడా చేసుకోవడం జరిగింది. దానివల్ల, అసుపత్రుల్లో ఉపయోగంలో ఉన్న పాత పరికరాల మెయింటెనెన్స్ కూడా ఒక సంస్థ అందుబాటులోకి వచ్చింది.

అదేవిధంగా గౌరవ సభ్యులు మాట్లాడుతూ, టాయిలెట్ల గురించి ప్రస్తావించారు. సాంకేతిక సమస్యల కారణంగా అటువంటి ఇబ్బంది కలిగి ఉండవచ్చు. దాని గురించి తెలుసుకుంటాము.

బెడ్స్ గురించి గౌరవ సభ్యులు శ్రీ లక్ష్మీనారాయణగారు అడిగారు. దానికి సమాధానంగా ఉన్న బెడ్స్‌కు సరిపోను తీసుకోవడం జరుగుతోంది. ఉన్న బెడ్స్ కంటే రోగులు ఎక్కువగా వస్తే వెయిట్ చేయవలసి వస్తోంది. భవిష్యత్తులో వీటిని పెంచడానికి కృషి చేయడం జరుతుందని మనవి చేస్తున్నాను.

రిపోర్టులు ఆలస్యంగా వస్తున్నాయని శ్రీ సబావత్ రాములు నాయక్‌గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా సంతోషకరమైన వార్త ఏమిటంటే ఈరోజే ఒక ప్రత్యేక యాప్‌ను లాంచ్ చేస్తున్నాము. దీని వలన రిపోర్టు యొక్క ఫలితాలను వారి ఫోన్‌లో చూసుకోవచ్చు. అదే విధంగా ఆన్‌లైన్‌లో కూడా ఉంచడం జరుగుతుంది. దాని ద్వారా రిపోర్టును తీసుకోవచ్చు. వీటి వలన ప్రజలకు ఆలస్యం కాకుండా వెంటనే రిపోర్టును అందుకోవచ్చని తెలియజేస్తున్నాను. ఇప్పటికీ నిమ్స్ ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా పరికరాలను, సౌకర్యాలను పెంచడం జరిగింది. రాబోయే రోజుల్లో మెరుగైన సేవలను తీసుకొస్తామని తెలియజేస్తున్నాము.

11.20 ఉ. **శ్రీ కె. యాదవ రెడ్డి:–** అధ్యక్షా, ప్రభాకర్‌గారు చెప్పినట్లు వైద్య పరికరాల సప్లై మరియు మెయింటెనెన్సు కొరకు కాంట్రాక్టు ఉంది. కాని వారు సరిగా సప్లై చేయడం లేదు. దాని గురించి ప్రభుత్వం చర్య తీసుకోవడం లేదు. దాని గురించి చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

**డా. సి. లక్ష్మారెడ్డి:** అధ్యక్షా, ఫిజియోథెరపీకి సంబంధించి బిల్డింగ్ పాతది. దానిని ఆధునీకరిస్తున్నాము.

దానిని త్వరలోనే మెరుగుపరుస్తాము. ఎక్విప్‌మెంట్ మెయింటెనెన్సు గురించి ఇంతకుముందే చెప్పాను. రాష్ట్రమంతటా అన్ని ఆసుపత్రులలో టెండర్ ప్రాసెస్ అయిపోయింది. ఎక్విప్‌మెంటు వాళ్లే చూస్తారు. నిమ్స్‌లో కూడా అదే పద్ధతి ఉంటుంది. ఎక్కడా ఇబ్బంది లేకుండా చూస్తాము.

### ENCROACHMENT OF "BATHUKAMMA GUNTA LAKE" IN JANAGAON TOWN

L.C.Q.No.2230 (113)

Sri Ponguleti Sudhakar Reddy, M.L.C.,:-Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

(a) whether it has come to the notice of the Government that several illegal structures have raised by encroaching Bhathukamma Gunta Lake in Jangaon Town;

(b) if so, the extent of Lake so encroached upon;

(c) the action taken against the encroachers as well as the persons responsible therefore; and

(d) the steps to be taken to protect and preserve the said Lake from encroachments?

Hon'ble Deputy Chief Minister, (Revenue) Sri Md. Mahmood Ali:- (a) (i) One encroachment in Shikam Land.

(ii) Six (6) structures in patta land within Full Tank Level (FTL)

(b)(i) Shikam land encroached an extent of 3855 Sq. Yards

(ii) Structures in patta land an extent of 976 Sq. Yards within Full Tank Level (FTL)

(c) Necessary instructions were issued to the District Collector to take action against the encroachers as per Law.

(d)The District Collector, Jangaon directed the District Irrigation Officer to keep a strict vigil on lake and protect and preserve the said Lake from encroachments.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః–** అధ్యక్షా, ఛైర్ పట్ల మాకు అపారమైన గౌరవం ఉంది. సింగిల్ సిగ్నెటరీ అయినప్పటికీ అవకాశం కల్పించారు. ఇందులో ఉన్న అంశాన్ని బట్టి, సమస్య చాలా తీవ్రమైనది కాబట్టి, హడావుడిగా కాకుండా, కొంచెం వివరంగా చర్చించవలసి ఉందని వినమ్రతతో కోరుతున్నాను. ఉపముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు తమ సమాధానంలో ఆక్రమణలు ఉన్నట్లు చెప్పారు. పూర్తి చెరువు, FTL, పట్టా భూములలో ఆరు నిర్మాణాలు ఉన్నట్లు చెప్పారు. ఇది జనగామ పట్టణంలో, బతుకమ్మ కుంట చెరువు. సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం రెండు ఎకరాలకు మించి చెరువుని పూడ్చకూడదు, to maintain ground water. కాని ఇక్కడ ఐదు ఎకరాల పైన చెరువుని బ్యాలెన్సు చేసి, పూడ్చివేసారు. నాకు ఈ నిబంధనల గురించి కొంత తెలుసు. నా దగ్గర ఆడియో క్యాసెట్టు కూడా ఉంది. ఆ జిల్లా కలెక్టర్ దేవసేనగారు మాట్లాడిన 7 నిమిషాల నిడివితో ఉంది. వారు దానిని విజిట్ చేసి, స్థానిక ఎమ్మెల్యే ఆక్రమించారు, ఎంత మేరకు ఆక్రమించారో కూడా చెప్పడం జరిగింది. ఇది స్థానిక ఎమ్మెల్యే మరియు కలెక్టర్‌కి మధ్య ఏర్పడిన వివాదం. ఇది చెప్పింది నేను కాదు, ఒక కలెక్టర్...

(అంతరాయం)

ఒక చోట మహిళా జిల్లా కలెక్టర్ మీద .....

(అంతరాయం)

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః–** అధ్యక్షా, ఉపముఖ్యమంత్రి (రెవెన్యూ)గారు చాలా స్పష్టంగా చెప్పారు. ఆ చెరువు కొంత ఆక్రమణకు గురైంది. అదే విధంగా పట్టా భూమిలో కూడా కొన్ని అక్రమ కట్టడాలు వెలిసాయి అని వారే చెప్పారు. ఇంకా వీడియో చూపించవలసిన అవసరం ఏముంది? కలెక్టర్‌గారు దాని గురించి విచారణ చేసి, తక్షణ చర్యలు తీసుకోమని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః** ఆ సభలో ఉన్న వ్యక్తి గురించి ఇక్కడ చెప్పకూడదు. ఆ విషయం నాకు తెలుసు. ఈ సంఘటనలో సీరియస్‌నెస్ ఉంది. సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్ ఉల్లంఘన జరిగింది. కలెక్టర్ is on record. ఒకవేళ కలెక్టర్ తప్పు మాట్లాడుతున్నారా, లేక, ఎమ్మెల్యే తప్పు మాట్లాడుతున్నారా అనే విషయంలో నిర్ధారణ కొరకు జ్యుడిషియల్ ఎంక్వైరీ వేయండి. ఇది చాలా సీరియస్ ఇష్యూ. ఇందులో అవినీతి జరిగింది. రూ.30లక్షలు ఎమ్మెల్యే వసూలుచేశారు. అక్కడ స్థానికంగా.....

(అంతరాయం)

**శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్ః** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు అడిగిన ప్రశ్నకు గౌరవ ఉపముఖ్యమంత్రి (రెవెన్యూ)గారు చాలా క్లియర్‌గా

సమాధానం చెప్పారు. అది FTL లో ఉంది. అయినప్పటికీ కొంత ఎంక్రోచ్‌మెంటు జరిగింది. కలెక్టర్‌గారికి ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. దాని గురించి రాజకీయం చేయడం మంచిది కాదు.

40, 50 సంవత్సరాల నుండి దేశాన్నంతా దోచుకుని, ఎక్కడ పడితే అక్కడ కబ్జాలు చేసుకుని, ఆ నాడు అలా వ్యవహరించారు. కాని ఈ ప్రభుత్వం చాలా స్పష్టంగా జరిగింది జరిగినట్లు చెబుతున్నది. అక్కడ జరిగిన పరిణామాలు, పరిస్థితుల దృష్ట్యా అక్కడ ఏదో దేవాలయ నిర్మాణం జరిగినట్లు ఉన్నది. అంతేగాని ఎమ్మెల్యేగారో, మరొకరో కబ్జాలు చేసినట్లు చెప్పలేదు. దాని గురించి చట్టపరంగా చర్యలు మొదలుపెట్టామని చెప్పారు. అంతేగాని అక్కడ ఏమీ జరగలేదని చెప్పలేదు. ఉన్నది ఉన్నట్లు వాస్తవం చెప్పారు. అంతేగాని నేను వీడియో రికార్డు తెచ్చినా, ఆడియో రికార్డు తెచ్చినా అంటూ చరిత్ర చెప్పుకుంటూ పోతే, మేము కూడా ఇక్కడికి అన్ని రికార్డులు తీసుకువస్తాము. వారు బాధ్యతతో చెబుతున్నారు. మంచిదే. ప్రభుత్వం ఇప్పటికే చర్యలు మొదలుపెట్టింది. అంతేగాని హౌజ్‌ని మిస్‌గైడ్ చేస్తూ మంత్రిగారు చెప్పలేదు.

రెండవది ఎమ్మెల్యేగారు కలెక్టర్‌గారి గురించి చెప్పారు. ఆ తరువాత ఎమ్మెల్యేగారు చీఫ్ సెక్రటరీగారి దగ్గరకు వచ్చి, ఒక లెటర్ ఇచ్చినట్లు మనందరికీ తెలుసు. కాబట్టి ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని మాట్లాడాలి. బురద చల్లడం కరెక్టు కాదు. ఇది డెమోక్రసీ. ఇష్యూ బేస్డ్‌గా వారు మాట్లాడవచ్చు. వారికి ఆ హక్కు ఉంటుంది. ప్రతిదీ రాజకీయం చేయాలనే ఆలోచన మంచిది కాదు. దీనికి జ్యుడిషియల్ ఎంక్వైరీ జరగాలి, మా దగ్గర ఆడియో, వీడియోలు ఉన్నాయంటే, మా దగ్గర కూడా మస్తు ఉన్నాయి. నలభై సంవత్సరాలలో వారు చేసింది ఎన్ని చెప్పాలంటే అన్ని చెబుతాము.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, మా గౌరవ సభ్యులు శ్రీ సుధాకర్ రెడ్డిగారు వెరీ స్పెసిఫిక్‌గా జనగాంలో బతుకమ్మ కుంట చెరువు ఆక్రమణ గురించి చెప్పారు. దానికి మంత్రిగారు కూడా ఆ స్థలంలో illegal construction జరిగిందని చెప్పారు. మేము ఏమంటున్నామంటే ఆ సంభాషణ అంతా విన్నారు. కాబట్టి ఈ విషయంలో పారదర్శకంగా ఉండాలంటున్నాము. ఇప్పటివరకు ఏ ఎంక్వైరీ వేసారో చెప్పమంటున్నాము. ఎందుకంటే ఇది ఒక ఐఎఎస్ ఆఫీసర్ మరియు ఒక ప్రజాప్రతినిధికి సంబంధించిన విషయం కాబట్టి, కలెక్టర్‌గారు ఇచ్చిన రిపోర్టు మీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నదో తెలపవలసిన అవసరం ఉంది. కాబట్టి ఇది మంచి సమయం. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే, ఐఎఎస్ అధికారుల మీద ఎక్కువగా దాడులు జరుగుతున్నాయి. వాటిని అరికట్టాలంటే .....

(అంతరాయం)

**శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు:** అధ్యక్షా, మా జనగాం పట్టణంలో ఉన్న బతుకమ్మ గుంట చెరువుని నేను స్వయంగా వెళ్లి, చూశాను. సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు ఈ రోజు ఏదైతే ప్రశ్న వేసారో, దాని గురించి ప్రభుత్వం స్పష్టంగా సమాధానం చెప్పినప్పటికీ, వారు రాజకీయ దురుద్దేశంతో మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: మీరు మాట్లాడండి. ఎల్ఓపిగారిని ఎందుకు అడుగుతున్నారు? మీకు మైకు ఇచ్చినా కదా?

**శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు:** అదే అంటున్నా అధ్యక్షా, ఎల్ఓపిగారు లేచి, నిలబడితే మాకు బాధ అనిపిస్తుంది. ఈ రోజు సుధాకర్ రెడ్డిగారు ఏదైతే ప్రశ్న లేవనెత్తారో దానికి గౌరవ ఉపముఖ్యమంత్రిగారు చాలా స్పష్టమైన సమాధానం చెప్పారు. వాస్తవాలను పక్కన పెట్టి, ఈ రోజు నేను వీడియో తీసుకువచ్చాను, ఎమ్మెల్యే ఉన్నాడు, కలెక్టర్ ఉన్నాడు అంటున్నారు. ఎవరైనా ఉండనీ. ఎవరైనా ఉండనీ.

(అంతరాయం)

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, గౌరవ ఉపముఖ్యమంత్రి (రెవెన్యూ)గారు చాలా అనుభవం ఉన్నవారు. కాని వారిని జవాబు ఇవ్వనీకుండా ఇటు మంత్రులు, అటు విప్‌లు ఎందుకు? ఆయన అసమర్థుడు కాదు కదా?కాబట్టి మా డిమాండ్ ఒక్కటే. జ్యుడిషియల్ ఎంక్వైరీ వెయ్యండి. అప్పుడే మనకు వాస్తవాలన్నీ బయటకు వస్తాయని మేము నమ్ముతున్నాము.

**శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్:–** అధ్యక్షా, షబ్బీర్ అలీగారు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి శ్రీ మహమ్మద్ మహమూద్ అలీగారు చాలా అనుభవం ఉన్న వ్యక్తి అని చెప్పారు. వారికి అనుభవం లేదని మేము చెప్పామా? ఇష్యూని తప్పుదారి పట్టించాలని వారు చూస్తున్నారు.

جناب محمد محمود علی (Janab Md.Mahmood Ali): صاحب! ریونیو ریکارڈ اور تاسمرو پیمائی کے مطابق بھتا گنٹہ Survey No.85، جنگوں میں Government Sikham land ہے جو جنگاؤں کے پاس ہے۔ یہاں پر پہلے سے ایک مندر بھی اور Sikham land کے اندر پٹہ لینڈ بھی ہوتی ہے۔ یہاں پر ریکارڈ کے مطابق جملہ بیس ایکڑ تیس گنٹہ زمین ہے اس میں دس ایکڑ تینتیس گنٹہ پٹہ شکم لینڈ ہے نو ایکڑ اور دس گنٹہ شکم لینڈ ہے۔ جس میں اس وقت تین ایکڑ چھبیس گنٹہ پر پارک بنایا گیا۔ اور سولہ گنٹہ پر Track area ہے اور چار ایکڑ سولہ گنٹہ پر تالاب موجود ہے۔ وہ زمین پر مندر بنا تھا تو مندر کا تھوڑا سا extension ہو گیا اور جو شکم لینڈ میں پٹہ لینڈ ہوتی ہے اس میں Construction نہیں کیا جا سکتا۔ اس میں چھ مکانات بنائے گئے ہیں۔ دو ڈبل اسٹور مکانات بنائے گئے ہیں، اور باقی سنگل اسٹور ہیں۔ ان کے خلاف action لیا جائے گا انہیں Demolish کیا جائیگا۔ مندر ایک مذہبی مسئلہ ہے، ایک بار جب وہ بن جاتا ہے تو اس کے خلاف کارروائی کرنا مشکل ہے کیوں کہ جتنے بڑے تالاب و ندیاں ہوتے ہیں اس کے پاس میں ہر جگہ مندر بھی ہوتی ہے۔ عوام وہاں پر نہاتے ہیں۔ ہم اس کا احترام کرتے ہیں۔ اس مندر کا ایک ٹرسٹ بنا تھا۔ اس وقت کے ایم ایل اے اس کے چیرمین مقامی کونسلر اور مندر کا خادم تینوں مل کر اس کے انتظامات کرتے ہیں ہر جگہ ایسا ہوتا ہے۔ اگر مسجد بنتی ہے تو اس کی بھی ایک کمیٹی بنائی جاتی ہے اور اگر مندر بنتی ہے تو اس کی بھی ایک کمیٹی بنتی ہے۔ یہ کوئی نئی بات نہیں ہے۔

**మిస్టర్ ఛైర్మన్:** ప్రశ్న నెంబర్ 2504 సమయాభావం వలన వాయిదా వేయడమైనది. ప్రశ్నోత్తరాల సమయం ముగిసినట్లుగా భావించవలసి ఉంటుంది.

(అంతరాయం)

## II. సభా కార్యక్రమం

### 1. వాయిదా తీర్మానం

**మిస్టర్ ఛైర్మన్ :** రాష్ట్రంలో పలు విశ్వ విద్యాలయాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం లెక్చరర్స్ .....

(అంతరాయం)

పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు, ఎల్ఓపిగారు దయచేసి వినాలి. రొటీన్ సమయం కన్నా ఈ రోజు ప్రశ్నోత్తరాల కొరకు ఐదు నిమిషాలు ఎక్కువగానే కేటాయించాము. జవాబు పూర్తయిన తరువాత మాత్రమే వాయిదా తీర్మానం చేపట్టాము. కావాలంటే మరొక రూపంలో వస్తే చర్చకు తీసుకుందాము. ఒకసారి క్వశ్చన్ అవర్ క్లోజ్ అయిన తరువాత దానిని ఓపెన్ చేయలేము.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు ఇతరులు ఇచ్చిన రాష్ట్రంలో పలు విశ్వ విద్యాలయాల్లో పని చేస్తున్న పార్ట్ టైం లెక్చరర్స్ తమ న్యాయమైన డిమాండ్ల కోసం గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నారు. కావున నేటి సభా కార్యక్రమాలను వాయిదా వేసి, ఈ అంశాన్ని వెంటనే చర్చించాలని, వారికి తగు న్యాయం చేయాలని ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది.

(అంతరాయం)

ఇంకా చాలా పద్ధతులు ఉన్నాయి. ఆ పద్ధతుల్లో ఆ ప్రశ్నను తీసుకోవచ్చు కదా. వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన తరువాత దాని గురించి మాట్లాడేది ఏముంటుంది? మీరు ఈ సీట్లో కూర్చున్నా అదే పని చెయ్యాలి.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** కాదు సార్, మీరే చెప్పారు. అవసరమున్న చోట, క్వశ్చన్ అవర్ పూర్తయిన తరువాత చర్చను టేకప్ చేద్దామని మనం బిఏసిలో నిర్ణయం తీసుకున్నాము. కాబట్టి కనీసం రెండు నిమిషాలు ఇచ్చి, మాట్లాడిన తరువాత ఛెయిర్ ఇష్టం. తమరికి ఆ అధికారం ఉంది. మేము ఛెయిర్‌ని ఛాలెంజ్ చేయడం లేదు. కాని మా ఇష్యూ గురించి చర్చించాలి కదా? మేము చెప్పేది ఏమిటంటే పది యూనివర్శిటీలలో పని చేస్తున్న పార్ట్ టైం లెక్చరర్స్ చాలా రోజుల నుండి సమ్మె చేస్తున్నారు. తమరు కూడా ఉద్యోగుల నుండే వచ్చారు. కాబట్టి వారికి న్యాయం చేస్తారని.....

(అంతరాయం)

**మిస్టర్ ఛైర్మన్:** ఇప్పుడు స్పెషల్ మెన్షన్స్.

### 2. ప్రత్యేక ప్రస్తావనలు

a) **శ్రీ బలసాని లక్ష్మీనారాయణ:–** అధ్యక్షా, డ్వాక్రా గ్రూప్ పథకం క్రింద అభయ హస్తం అనే పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్న పింఛన్ల పంపిణీలో గత సంవత్సర కాలం నుండి లబ్ధిదారులకు ఆ డబ్బు సకాలంలో అందడం లేదు. ఈ పింఛన్లను ప్రతి నెలా చెల్లించుటకు ప్రభుత్వం తీసుకునే చర్యలు ఏమిటో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ:–** గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. చర్య తీసుకుంటాము.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

b) **శ్రీ ఎన్. రామచంద్రరావు:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో అనేక సంచార జాతులు ఉన్నాయి. అందులో Nomadic and Semi-Nomadic, de-notified tribes ఉన్నాయి. వారు బిసి వర్గానికి చెందినప్పటికీ, వారిని బిసిలలో గాని, ఇతర కులాలల్లో గాని చేర్చడం లేదు. వారికి అర్హత ఉన్నప్పటికీ, వారిని బిసి జాబితాలో చేర్చడం లేదు. కాబట్టి వారిని బిసి జాబితాలో చేర్చాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ:–** గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. చర్య తీసుకుంటాము.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

c) **శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:–** అధ్యక్షా, సిద్దిపేట జిల్లా, కోహెడ మండలం, బూరెల్ల గ్రామంలో సింగరాయ కొండ అనే ఊరు ఉన్నది. అక్కడ జరిగే జాతరలో సుమారు లక్షమంది భక్తులు పాల్గొంటుంటారు. అటువంటి ప్రాముఖ్యత కలిగిన చారిత్రక ప్రదేశంలో దేవాలయానికి మెట్లు లేకపోవడం వలన భక్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి తమరి ద్వారా మా దేవాదాయ శాఖ మంత్రిగారిని, అదే విధంగా టూరిజం శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. అది చాలా మంచి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందడానికి ఎంతో అవకాశం ఉంది. దేవాదాయ శాఖ మంత్రిగారు తక్షణమే సమాచారం తెప్పించుకుని, అక్కడ 125 మెట్లను నిర్మించినట్లయితే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి ఆ మేరకు చర్యలు తీసుకోవలసిందిగా నేను ఈ ప్రత్యేక ప్రస్తావన ద్వారా కోరుతున్నాను.

**శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. వెంటనే సమాచారం తెప్పించుకుని, నిధులు మంజూరు చేసి, సమస్య పరిష్కరిస్తామని తెలియజేస్తున్నాను.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

11.40 ఉ. d) **శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్:–** సార్, తమరి ద్వారా ఈ స్పెషల్ మెన్షన్ విషయాన్ని పంచాయతీరాజ్ మినిస్టర్‌గారి దృష్టికి తీసుకొస్తున్నాను. తమరికి తెలియంది కాదు. ఐకెపి–సెర్ప్ ఉద్యోగులు 30వ తారీఖు నుంచి స్ట్రైక్ చేస్తున్నట్లు సమ్మె నోటీసు ఇచ్చారు. 4226 మంది సెర్ప్ ఉద్యోగులు తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయమని కోరుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు.. ముఖ్యమంత్రి కాక ముందు ఆయన ఉపన్యాసంలో – నేను మొట్టమొదటి సంతకం మీకు సంబంధించిన ఫైలు మీదే పెట్టి, మీ సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తాననే హామీ ఇచ్చారు. తర్వాత ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒక కమిటీ వేశారు, తమరు కూడా ఒక మెంబర్‌గా ఈ కమిటీలో ఉన్నారు. ఈరోజు 4,226 మంది ఉద్యోగులు చాలా ఆశలు పెట్టుకొని ఉన్నారు. కొంత మంది జీతం నెలకు రూ.7,000/- మాత్రమే ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీకి సంబంధించిన పేపర్ కటింగ్స్ కూడా ఉన్నాయి, నేను వాటిని తమరికి పంపిస్తాను. తమరు కూడా ప్రభుత్వం వేసిన కమిటీలో మెంబర్‌గా ఉండి, ఆ ఉద్యోగులకు ఫేవర్‌గా ఆర్గ్యుమెంటు చేశారు. ఆ విషయం పత్రికలలో కూడా వచ్చింది. తమరు దయచేసి ప్రభుత్వంతో మరొకసారి చర్చలు జరిపి, ఈ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతున్నాను. ఈ పథకం ఇందిరమ్మ పేరు మీద ఉందనే భావనతో ఆ ఉద్యోగులకు అన్యాయం చేయకండి. పేరు మారిస్తే మార్చండి కానీ వారికి మాత్రం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ యల్ఓపి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. పంచాయతీరాజ్ మినిస్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

## 3. పిటిషన్

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:–** అధ్యక్షా, నల్గొండ జిల్లాలో డెవలప్‌మెంటు అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ అనే ఒక సంస్థ ఉంది. ఆ సంస్థ తరపున నల్గొండ పట్టణంలో ఒక స్కూల్ నిర్వహిస్తున్నారు. ఆ స్కూల్‌లో చదువుతున్న అంధ విద్యార్థులకు సన్నబియ్యం సరఫరా చేయమని పలు పర్యాయాలు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. ఆ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖామంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సంస్థ వాళ్లు ఇచ్చిన పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను. దీన్ని పిటిషన్ కమిటీకి పంపించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్‌ని గౌరవ ఛైర్మన్‌కి సమర్పించారు.)

**మిస్టర్ ఛైర్మన్:** టీ విరామం కొరకు సభను 15 నిమిషాల పాటు సభను వాయిదా వేయడమైంది.

('టీ' విరామం కొరకు సభ ఉదయం 11.43 గంటలకు వాయిదా పడింది.)

**12.00 ప.** ('టీ' విరామం అనంతరం సభ మధ్యాహ్నం 12.05 గంటలకు పునఃప్రారంభమైంది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

**మిస్టర్ ఛైర్మన్:–** గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కొరకు చర్యలకు సంబంధించి, గొర్రెల, చేపల పంపిణీ మరియు పాడి పరిశ్రమ అభివృద్ధిపై లఘు చర్చలో. యానిమల్ హజ్‌బెండ్రీ మినిస్టర్‌గారు స్టేటుమెంటు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

## III. <u>లఘు చర్చ</u>

### "గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కొరకు చర్యలు - గొర్రెల, చేపల పంపిణీ మరియు పాడి పరిశ్రమ అభివృద్ధి" గురించి

**శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్:–**అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాలు చేపట్టాం. గతంలో సమైక్య రాష్ట్రంలో కుల వృత్తుల మీద ఆధారపడిన జీవితాలు ధ్వంసమైన పరిస్థితుల్లో, నూతనంగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత తప్పకుండా గ్రామీణ వ్యవస్థను బలోపేతం చేయాలనే సంకల్పంతో, ఈరోజు గొర్రెల పంపిణీ, చేపల పంపిణీ, పాల ఉత్పత్తి, ఈవిధంగా అన్ని గ్రామాల ప్రజలకు, 50,60 సంవత్సరాల క్రితం గ్రామాలు ఏవిధంగా ఉన్నాయో ఆవిధంగా బలోపేతం చేయాలని సంకల్పించాం. చాలా మంది గ్రామాలను వదలిపెట్టి ...

جناب چیر مین(Janab Chairman): actually اسٹیٹمنٹ پڑھنے کی صورت میں وقت زیادہ لگے گا۔ اس کے salient features کہنے کے بعد آپ لوگ بات کریں اس کے بعد جواب دینگے۔

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, మీ అనుమతి తీసుకొని చెప్పమనండి. లిస్ట్ చెబుతామంటే చెప్పమనండి, లేదంటే మొత్తం స్టేటుమెంటు చదువమనండి. స్టేటుమెంటులో లేనిది చెబితే, అదెక్కడ ఉందో మాకు దొరకడం లేదు.

**శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్:–** స్టేటుమెంటు చాలా పేజీలు ఉంది కాబట్టి, ఛైర్మన్‌గారి పర్మిషన్‌తో సేలియంట్ ఫీచర్స్ చెబుతున్నాను. మెయిన్ పాయింట్స్‌ను హైలైట్ చేయాలని, ఎలాగూ డిస్కషన్ ఉంది కాబట్టి ఈవిధంగా చెబుతున్నాను. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయాలనే సంకల్పంతో, తెలంగాణ రాష్ట్రంలో చాలా కుల వృత్తులు .. గొల్ల కుర్మలు, మత్స్యకారులు, గంగపుత్ర ముదిరాజ్‌లు, నేత, గీత, కమ్మరి, కుమ్మరి, రజక, నాయీబ్రాహ్మణ... ఈవిధంగా అన్ని కులాలను బలోపేతం చేయాలనే సంకల్పంతో మనం చాలా కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. ప్రధానంగా ఈరోజు చర్చ మాత్రం – గొర్రెల కాపర్లు, మత్స్యకారులు, పాల ఉత్పత్తికి సంబంధించిన కార్యక్రమాలలో భాగంగా ఇప్పటి వరకు చాలా కార్యక్రమాలను గడచిన మూడు సంవత్సరాలలో ఎంతో పెద్ద ఎత్తున ప్రభుత్వం చేపడుతోందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆల్‌రెడీ స్టేటుమెంటు గౌరవ సభ్యులందరి దగ్గర ఉంది కాబట్టి దయచేసి మీరు డిస్కషన్ ఎలా చేయవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:–** అధ్యక్షా, ఈ లఘు చర్చలో పాల్గొనడానికి అవకాశం కల్పించినందుకు ముందుగా తమకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఏ స్కీము తీసుకొచ్చినా, ఏ ప్రభుత్వ పాలనలో తెచ్చినా ఉద్దేశ్యం చాలా బాగానే ఉంటుంది. దీన్ని కూడా ఆ కోణంలోనే స్వాగతిస్తున్నాం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కుల వృత్తుల వారికి ముఖ్యంగా గొర్రెల పంపిణీ, చేపల పంపిణీ, గేదెల పంపిణీకి సంబంధించి ఒక టార్గెట్ పెట్టుకొని, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపట్టిన మాట వాస్తవం. 20 గొర్రెలు,ఒక పొట్టేలు ను ఒక యూనిట్‌గా పరిగణిస్తూ, యాదవ గొల్ల కుర్మ కమ్యూనిటీకి 15మిలియన్ల టార్గెట్‌తో, రెండు సంవత్సరాలలో రూ. 10 వేల కోట్లతో ఈ స్కీమును ప్రవేశపెట్టినట్లుగా గౌరవ మంత్రిగారు స్టేటుమెంటు ఇవ్వడం జరిగింది. నాకున్న సమాచారం ప్రకారం, subject to verification, ఈ గొర్రెల యూనిట్ల కొరకు 7.61లక్షల అర్హత గల వ్యక్తుల నుండి అప్లికేషన్స్ వచ్చిన పరిస్థితి ఉంది. అనేక వ్యయ ప్రయాసలకోర్చి, ఎందుకు ఈవిధంగా అంటున్నానంటే, మన రాష్ట్రంలో లభ్యం కాకపోతే ఇతర రాష్ట్రాల నుంచి గొర్రెలను తీసుకొచ్చేటప్పుడు అనేక ఇబ్బందులు జరుగుతున్నాయి. మేము ఈ కాన్సెప్ట్‌ను, గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడం, ఈ మూడు రంగాలలో జరుగుతున్న నేపథ్యాన్ని తప్పనిసరిగా ఆహ్వానిస్తున్నాం. మేము magnanimity ఉన్న వ్యక్తులం. సుదీర్ఘకాలం దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలించిన పార్టీగా ఒకమంచి జరుగుతున్నపుడు, ఒక మంచి కాన్సెప్ట్ తీసుకొచ్చినపుడు తప్పనిసరిగా అప్రిషియేట్ చేస్తాం. But, at the same time, మంచి జరుగుతోందన్న కోణంలో అసలు ఏమి జరుగుతోందనే విశ్లేషణ కూడా అవసరం. కాబట్టి ఏమి జరుగుతోందో చూస్తే, ఈ స్లైసింగ్, రీస్లైసింగ్ గురించి మాట్లాడాలి. నేను గతంలో

ఆఫ్ ది రికార్డ్సు, మంత్రిగారి దృష్టికి ఈ విషయం తీసుకెళ్లడం జరిగింది. వారు కొన్ని చర్యలు తీసుకొన్నారు. ఆ చర్యలను అభినందిస్తున్నాం. మాచర్లలో రీసైక్లింగ్ జరిగి ఇక్కడికి రావడం, వాటిని వెంటనే అమ్ముకోవడం జరిగింది. డిమాండ్ అండ్ సప్లైలో బక్రీద్ పండగ వచ్చినా, హిందువుల పండగ వచ్చినా, ఏ రెలిజియస్ ఫెస్టివల్స్ వచ్చినా పెద్ద ఎత్తున వీటినే ఉపయోగించడం జరుగుతోంది. మేము ఒక టాస్క్‌ఫోర్సుని ఏర్పాటు చేయాలని సూచించాం. గవర్నమెంటు కూడా ఆలోచన చేసి ఈ శాఖతోబాటుగా మూడు, నాలుగు డిపార్టుమెంట్లతో, అందులో పోలీసు శాఖను కూడా చేర్చి ఒక టాస్క్‌ఫోర్స్‌ని ఏర్పాటు చేసిన కాన్సెప్ట్‌ని మేము వెల్‌కమ్ చేస్తున్నాం. ఇంత పెద్ద ఎత్తున స్కీమును తీసుకున్నపుడు, అవకతవకలు ఏ స్థాయిలో జరిగినా, దాని మీద పకడ్బందీ వ్యూహంతో, పకడ్బందీ ప్లానుతో చర్యలు తీసుకోవాలి, ప్రతి పైసా వినియోగించబడాలి. వీరు రూ.10 వేల కోట్లు పెట్టినా, రూ.20 వేల కోట్లు పెట్టినా, అది సద్వినియోగం కావాలి. ఎందుకంటే అది tax paid by the public. మనం అప్పు తెచ్చినా, ఇంకొకటి తెచ్చినా మళ్లీ అంతిమంగా ప్రజల మీదే భారం పడుతుంది. విజ్ఞులు ముఖ్యమంత్రిగారు మంచి విజన్‌తో కుల వృత్తుల వారికి ఆదాయ వనరులు సృష్టించడం కోసం చాలా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారు. దాన్ని మేము డిస్ప్యూట్ చేయడం లేదు. కానీ ఇంప్లిమెంటేషన్‌లో కొన్ని ఇబ్బందులు వస్తున్న పరిస్థితి ఉంది. వెటర్నరీ డాక్టర్స్, సంబంధిత సిబ్బంది సరిపడ లేక ఇబ్బంది వస్తోంది. వాళ్లు కూడా ఈమధ్య రివోల్ట్ అయినట్లు పేపర్లలో చూశాను. మమల్ని ఎందుకు బలి పశువులను చేస్తారు, మమ్మల్ని ఎందుకు సస్పెండ్ చేస్తారని అడుగుతున్నారు.

గొర్రెలను ఎక్కడి నుంచో తెస్తున్నపుడు, వాటిని చెక్ చేసుకొని తీసుకురావలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఒక గొర్రెకు వైరస్ సోకితే, ప్రక్కన ఉన్న గొర్రెలన్నింటికీ అది సోకుతుంది. వాటి నివారణకు అవసరమైన డాక్టర్ల సంఖ్య తక్కువగా ఉంది. వ్యాధి నిరోధక చర్యలు చేపట్టడంలో ఇబ్బంది ఉంది. గవర్నమెంటు మిషనరీ సరిపోవడం లేదు. ఎన్ని మొబైల్ వ్యాన్లు పెట్టినా, ఫోన్ చేస్తే అంబులెన్సను పంపిస్తున్నామని చెబుతున్నా, గ్రౌండ్ రియాలిటీ వేరుగా ఉంది, చాలా ఇబ్బంది ఉంది. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, వెస్ట్ బెంగాల్ తదితర ప్రాంతాలనుంచి తెస్తున్న గొర్రెలు ఇక్కడ స్థానిక భౌగోళిక పరిస్థితులకు తట్టుకోలేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది. ఆవిధంగా 50వేల గొర్రెలు చనిపోయినట్లుగా ఒక ఎనాలిసిస్ వచ్చింది, subject to verification. అదొక డిజాస్టర్‌లా మారకుండా, ఒక ఉద్దేశ్యంతో చేస్తున్న కార్యక్రమం కాబట్టి, ఒక యూనిట్‌కి రూ.1.25లక్షలు ఖర్చు పెడుతున్నపుడు, అందులో రూ.96వేలు ప్రభుత్వం చెల్లిస్తున్నపుడు తీసుకోవలసిన జాగ్రత్తలలో అనేక ఇబ్బందికర పరిస్థితులున్నాయి. ముఖ్యంగా వికారాబాదు, సిరిసిల్ల, మెదక్, మహబూబ్‌నగర్, ఆదిలాబాదు, నల్గొండ, ఖమ్మంలో గొర్రెలు వైరల్ డిసీజెస్‌తో ఎఫెక్ట్ అయ్యాయి. రెండోది – రీసైక్లింగ్ జరుగుతోంది. దీని మీద వీరు తీసుకున్న నివారణ చర్యలేమిటి? వీరికున్న యాక్షన్ ప్లాన్ ఏమిటి? అందరినీ కాన్ఫిడెన్సులోకి తీసుకొని చర్యలు చేపట్టండి. గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే – ఇంట్రెస్టున్న ఒక ఐదుగురు ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీలతో ఒక అడ్వయిజరీ కమిటీని ఏర్పాటు చేసి, నెలకొకసారి, రెండుసార్లు సమావేశాలు ఏర్పాటు చేస్తే, ఇంప్లిమెంటేషన్ మెకానిజానికి సంబంధించి వీరికి అనేక సూచనలు వస్తాయి. గ్రౌండ్ రియాలిటీ తెలుస్తుంది. అధికారులు ఇచ్చే సమాచారం తప్పని అనను. అయితే కొంత మంది అధికారులు ఆ నెపాన్ని రోగాల మీద, లేకపోతే ఇంకొకరినో బలిపశువు చేస్తున్న పరిస్థితి ఉంది. స్టేజ్–1, స్టేజ్–2, స్టేజ్–3 ఈవిధంగా మూడు దశలలో మానిటరింగ్ మెకానిజం ఉంటే తప్పనిసరిగా ఈ స్కీములో ఫలితాలు వస్తాయి. ఆ దిశలో చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రిగారికి మనవి చేస్తున్నాను. వంద అంబులెన్సులను ఖరీదు చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేస్తున్నపుడు జాగ్రత్తలు తీసుకోవాలి. రీసైక్లింగ్ చేస్తున్నారు, వాటిని తీసుకొచ్చి మార్కెటింగ్ చేస్తున్నారు. ఇచ్చిన పర్పస్ సర్వ్ కావడం లేదు. అవసరమైన పరిమాణంలో గొర్రెలను ఇవ్వలేకపోతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసి తీసుకొచ్చిన గొర్రెలు ఇక్కడి క్లైమాటిక్ కండిషన్స్‌కి తట్టుకోలేక చనిపోతున్నాయి. వీటన్నింటి దృష్ట్యా, ఈ విషయంలో మీకున్న యాక్షన్ ప్లాన్ ఏమిటో సభకు అర్థమయ్యేలా చెప్పండి. అప్పుడు ఫర్దర్ స్టెప్స్‌కి అవసరమైన సూచనలు వస్తాయి. ఈ గొర్రెలకు ఫుట్ రాట్ అనే వ్యాధి కాళ్లకు వస్తుంది. దీని కంట్రోల్ మెకానిజంలో కొన్ని ఇబ్బందులున్న మాట వాస్తవం. ఓపెన్‌గా డాక్టరు స్టేటుమెంటు ఇచ్చారు. 250 గొర్రెలకు ట్రీటుమెంటు ఇచ్చాం, ఈ రకంగా ఇబ్బందులున్నాయి, అనేక కారణాలున్నాయని చెప్పారు. వెటర్నరీ శాఖతో ఒక మీటింగు పెట్టి, ఒక అడ్వయిజరీ/ సబ్‌కమిటీని వేసి, రోగాలు రాకుండా చూసుకోవడం,

టాస్క్‌ఫోర్స్ ద్వారా జరుగుతున్న అవకతవకలను అరికట్టడం, ప్రభుత్వ ఖజానా దెబ్బతినకుండా చూసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇందులో మూడు సబ్జెక్టులున్నాయి. ఒకటి–గొర్రెలు, రెండు–చేపలు, మూడు–గేదెల అంశాలున్నాయి. గొర్రెల పంపిణీ విషయంలో నిజమైన సొసైటీలను పరిగణనలోకి తీసుకోమనండి. సూర్యాపేటలో కొన్ని సంవత్సరాలుగా నాతో ఆత్మీయంగా ఉండే కొంత మంది యాదవ సోదరులు నా దృష్టికి తీసుకొచ్చారు. ఒర్జినల్ సొసైటీలను పరిగణనలోకి తీసుకోకుండా ఏదో కలిపేసి, అందులో అర్హత లేని వారిని పెట్టి ఒక సొసైటీగా ఏర్పాటు చేశారని నా దృష్టికి తీసుకొచ్చారు. ఆ వివరాలు లెటరు ద్వారా మంత్రిగారికి పంపిస్తాను. అందులో వాస్తవం ఉంటే చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఓవరాల్‌గా ఇంత పెద్దస్కీములో అనేక రకాలుగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

పాడి పరిశ్రమకి సంబంధించి శ్రద్ధ తీసుకున్నందున దాన్ని స్వాగతిస్తున్నాం. ఒక కోటి లీటర్ల పాలను 1.3కోట్ల హౌస్‌హోల్డ్స్‌కి వీరు పంపిణీ చేయవలసిన అవసరం ఉంది. ఈ పాలకి సంబంధించి కొన్ని చోట్ల డిమాండ్ అండ్ సప్లైకి మధ్య తేడా ఉంటే, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల నుంచి కూడా వాళ్లు వచ్చి ఇక్కడ సప్లై చేస్తున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం తెలంగాణాలోని 31 జిల్లాలలో గేదెలతో కలుపుకొని మొత్తం 90.50 లక్షల పశు సంపద ఉంది. ఉత్తర తెలంగాణాలోని నిర్మల్, ఆదిలాబాదు, కొమురం భీమ్–ఆసిఫాబాదు జిల్లాలలో Highest density of cattle population ఉంది. వెయ్యి మంది జనాభాకి 650 నుండి 700 పశు సంపద ఉంది. వీరు ప్రోత్సాహకాలు ఇచ్చి ఇప్పటికే లీటరు పెంచారు. దీనికి సంబంధించిన మానిటరింగ్ మెకానిజంలో ఏమి చేస్తున్నారు, ఎలా కార్యక్రమాలు చేపడుతున్నారో చెప్పాలని కోరుతున్నాను. రాష్ట్రంలో క్షీర విప్లవం తీసుకొచ్చే దిశలో ముందుకెళ్లాలని కోరుతున్నాను.

పాల కల్తీ జరుగుతోంది. దీని మీద కూడా ఒక టాస్క్‌ఫోర్స్ వేయాలి. నామమాత్రపు కేసులు నమోదు అవుతున్నాయి. ఇంతకంటె క్రైమ్ ఇంకొకటి ఉండదు. పసిపిల్లలు తాగే పాలను కల్తీ చేస్తున్నారు. IPC Section 272 ప్రకారం .. punished with imprisonment of either description for a term which may extend to six months or with fine which may extend to Rs.1000/- అని ఉంది. ఎన్ని కేసులు నమోదు అయ్యాయి?

12.20 మ. 'Food Safety Standards Act-2006' ప్రకారం లక్షరూపాయల వరకు ఫైన్ ఉంది. కేసులను నమోదు చేయవలసిన అవసరం ఉంది. Dairy farmers are injecting hormones, like Oxytocin to enhance the production of milk. ఎక్కువ పాలను ఉత్పత్తి చేసేందుకు Oxytocin Hormone inject చేస్తారు. ఇది చాలా ప్రమాదకరం. ఆ కారణంగా మరణాలు సంభవిస్తున్నాయి. ఆ విధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే, according to Food Safety and Standards Act, a punishment of minimum jail imprisonment for 7 years, maximum life term in addition to fine of Rs.10.00 lakhs అని ఉంది. కాబట్టి, పాల కల్తీని అరికట్టడానికి పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవలసిన అవసరముంది. Adulterationపై ఏ చర్యలు తీసుకున్నారు? ఎన్ని కేసులు నమోదయ్యాయి? వెటర్నరీ కాలేజీల్లో సిబ్బంది సంఖ్య ఎంత ఉంది? ఖాళీలను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? ఈమధ్య తెలంగాణ ప్రభుత్వం వెటర్నరీ డాక్టర్ల పోస్టులను మంజూరు చేసింది. ఎన్ని పోస్టులను మంజూరు చేసింది? అనే వివరాలను తెలుపవలసిందిగా కోరుతున్నాను.

డా. పి.వి. నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్శిటీ తరఫున తీసుకుంటున్న చర్యలేమిటి? ఆ యూనివర్శిటీతో interact అయ్యారా? ఎన్ని శాంపిల్స్ టెస్ట్ చేశారు? బ్రాండెడ్ శాంపిల్స్ ఎన్ని టెస్ట్ చేశారు? నాన్ బ్రాండెడ్ శాంపిల్స్ ఎన్ని టెస్ట్ చేశారు? ఏ రకమైన పరిస్థితి ఉంది? 76% of milk samples from restaurants, 48% of traditional milk from vendors (non branded) were found to be adultered by uria used for making synthetic milk. యూరియాని ఉపయోగించి synthetic milk తయారుచేసే పరిస్థితి ఉంది. Ammonium Sulphate ఉపయోగించే పరిస్థితి ఉంది. ముందస్తు సమాచారం లేకుండా ఒక టాస్క్‌ఫోర్స్ డైరెక్టుగా వెళ్ళి శాంపిల్స్ కలెక్ట్ చేయవలసిన అవసరముంది. రాష్ట్రంలో మొత్తం ఎన్ని డెయిరీ ఫామ్‌లు నడుస్తున్నాయి? ప్రభుత్వం వద్ద రిజిస్టరైన డెయిరీలెన్ని? డెయిరీలు పెట్టుకొని నడుపుతున్న వాటిలో ఎన్ని చోట్ల కల్తీలు జరుగుతున్నాయి? అసలు ప్రభుత్వం వద్ద సమాచారం ఉందా? సిటీ చుట్టుప్రక్కల చాలా చోట్ల నుండి పాలు వస్తుంటాయి. పాలు తెచ్చిన అరగంటకే, కాగబెడితే,

ఎల్లోయిష్‌గా మారుతున్నాయి. అది తప్పనిసరిగా adulteration అయినటువంటి పాలు. దీనిమీద ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? Solids not Fats-SNF. Storch and vegetable oils కలిపి ఈ ఎస్.ఎన్.ఎఫ్. పెంచుతారు. పాలల్లో fat levels పెంచడానికి అనేక విద్యలు తెలిసిన మహానుభావులు, కల్తీ మాఫియా ఈరకమైన పనులు చేస్తున్న పరిస్థితి ఉంది. కాబట్టి, గౌరవ మంత్రిగారు ఈ విషయమై దృష్టిసారించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మంచిపని చేసి మంచిపేరు తెచ్చుకోండి. చెడు జరిగితే మేము expose చేస్తాం.

మత్స్య పరిశ్రమకి సంబంధించి ఇన్ని కోట్ల చేప పిల్లలను వేశామని చెప్తున్నారు. ఆ లెక్క ఎలా వేస్తారో నాకు తెలియట్లేదు. గుండుగుత్తగా ఇన్నయితే ఇన్నని లెక్కేస్తారో, ఏమో నాకు తెలియదు. విజన్ అయితే బ్రహ్మాండమైన విజన్. ఇన్ని కోట్లు, అసలు ఆ లెక్క, పత్రం ఏంటి? దానికి scientific method ఏంటి? అసలు ఎన్ని బ్రతుకుతున్నాయి? ఎన్ని చనిపోతున్నాయి? వాటిని ఎవరు సప్లై చేస్తున్నారు? చేపపిల్లలను సప్లై చేయడానికి వెస్ట్ గోదావరి నుంచి 3 పర్మనెంటు ఏజెన్సీలున్నాయి. అడిషనల్ డైరెక్టరు స్థాయి అధికారి ఒకరున్నారు, ఆయనే మానిటర్ చేస్తుంటారు. గతంలో విజిలెన్స్ ఎంక్వైరీ జరిగింది. వాళ్ళ రిపోర్టు కూడా ఉంది. అక్కడ వాళ్లను బ్లాక్ లిస్టులో పెట్టారు. మరి అలాంటి వాళ్ళకు అవకాశమేమైనా ఉందా? అంటే, గాంబ్లింగ్‌లో కూడా మాస్టర్స్ ఉంటారు. ఇది అందరికీ తెలిసిన విషయమే. అలాంటి గ్యాప్స్ లేకుండా, లెక్కాపత్రంలో కరెక్టుగా చేయాల్సిన అవసరముంది.

Fisheries is a fast growing sector. Its contribution to gross state domestic product is 3.47%. It is providing livelihood to 3,26,154 fishermen. 65% of fishermen are concentrated in Warangal, Mahaboobnagar, Nalgonda, Karimnagar and part of Khammam. Apart from being a staple food for many, exotic sea food industry, slowly thriving in Metros. It is a lucrative source of income for some fishermen. దీన్ని ప్రోత్సహించేందుకు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా?

Aqua culture farms are concentrated in Khammam District, farmers Mahaboobnagar, Karimnagar, Nalgoda, Adilabad. They are mostly in pron culture. Total Minor Irrigation tanks-13,746, total irrigation tanks-4,324; total reservoirs-78; total water spread areas are 5,62,819 Ha. Average productivity of tank is 300 to 400 Kg/Ha. Reservoir productivity 30Kg/Ha. రిజర్వాయర్ల నిర్వహణ కోసం డిపార్ట్‌మెంట్ ఏమి చేస్తోంది? ఎక్కడైనా పొల్యూషన్ జరుగుతోందా? ఇటీవల వరదలు వచ్చినప్పుడు కూకట్‌పల్లిలో తెల్లటి నురుగు వచ్చి ఒక చెరువులో ఉన్న దాదాపు 50 శాతం చేపలు చనిపోవడం జరిగింది. గౌరవ మంత్రిగారు నగరంలోనే ఉంటారు కాబట్టి, వారికీ ఈ విషయం తెలుసు. కెమికల్స్ వచ్చి ఆ చెరువుల్లో కలుస్తున్నాయి. ఈ చెరువులను సంరక్షించేందుకు ఏమి చేస్తున్నారు? ప్రభుత్వం ఇంత పెద్ద పథకాన్ని ప్రవేశపెట్టి, ఉత్పత్తి సామర్థ్యాని పెంచాలనే లక్ష్యంతో కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెట్టినందుకు, సిటీ చుట్టు ప్రక్కలా ఒక డ్రైవ్‌ని చేపట్టి, Pollution Control Board తో కలిసి దాడులు చేయాల్సిన అవసరముంది. State Governments, Union Territories' data is available with me. ఏది ఏమైనా ప్రభుత్వం యొక్క concept బాగుంది. Concentration speed పెంచాలి. Conviction లేదు అని నేను చెప్పడంలేదు. Concept, Concentration, Conviction. ఈ మూడు "సి"లతో ఏ చర్య తీసుకున్నా ఫలితం బాగుంటుందని తమరిద్వారా ప్రభుత్వానికి నేను మనవి చేస్తున్నాను.

ఈ పథకం అమలు తీరుపైన కూడా అనేక ఆరోపణలున్నాయి. నాకున్న సమాచారాన్ని గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. I may be wrong, or I may be right. There are 10-15 complaints about collusion of some officials with the agencies... ఇవన్నీ తమ దృష్టిలో ఉంచుతాను. టాస్క్‌ఫోర్స్ ద్వారా పరిశీలించి, చర్యలు తీసుకోవాల్సిందిగా, మా కాంగ్రెస్ పార్టీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

Out of 72 sample collected recently by the State Pollution Control Boad, traces of Coloromethene, a solvent used in pharma-ceuitical industry, is found in 10 cases. Unidentified chemicles in Rampally lake, September 8th 2017, dumped into the water board, fishes worth about Rs.60.00 lakhs died. Not only chemical water, but the entire lake has been polluted with sewege and other garbage. The investigation into such dumping of sewege and garbage is under progress.

Case study-3. May 23rd 2017, Shamirpet Lake. Official figures state that the loss would be 10,000 fishes or 10 tonns. The cause of death of the fishes in the Shamirpet lake may be due to High temperature, Low oxyzen level in the water of the tank.

గత ప్రభుత్వాలైన కాంగ్రెస్, తెలుగుదేశం హయాములో కూడా కులవృత్తుల్ని ప్రోత్సహించడం జరిగింది. అయినా, దానికి భిన్నంగానే చేస్తున్నారు. ప్రభుత్వం రూరల్ ఎకానమీని ఇంత పెద్ద ఎత్తున బలోపేతం చేస్తూ, మాకంటే బ్రహ్మాండంగా చేయాలని కాన్సెప్ట్ పెట్టుకున్నప్పుడు, మేము చెప్పిన అంశాలని కూడా పరిగణనలోకి తీసుకొని, sportive & constructive spirit తో, ఒక mechanism తో, result oriented గా ఉంటే తప్పనిసరిగా, మనమందరం కలిసి ప్రయాణం చేస్తాం. ultimate గా ప్రజలు బాగుండాలి. ఆ కులవృత్తులు చేసుకునేవాళ్ళు బాగుండాలని మేమందరం కోరుకుంటున్నామని చెప్తూ, నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదములు.

**శ్రీ కర్నె ప్రభాకర్:–** అధ్యక్షా, కులవృత్తులను కాపాడాలి, కులవృత్తుల్లో ప్రధానమైనటువంటి గొర్రెల కాపరులు, చేపల ఉత్పత్తి, పాడి పరిశ్రమలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు పోతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మంచి పనుల గురించి మాట్లాడే అవకాశం, ఈ అంశంపై లఘు చర్చలో పాల్గొనే అవకాశం కల్పించిన తమకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. "నీళ్ళు, నిధులు, నియామకాలు" అనే ట్యాగ్‌లైన్‌తో తెలంగాణ ఉద్యమం జరిగితే, దానిలో అంతర్లీనంగా అనేక సందర్భాల్లో కులవృత్తులను కూడా కాపాడాలని మాట్లాడుకుంటూ ఉండేవాళ్ళం. కులవృత్తులను కాపాడకపోతే మనం అనుకున్న తెలంగాణ నిర్మాణం సాధ్యం కాదని చాలా సందర్భాల్లో మాట్లాడుకునే వాళ్ళం. అది నిజమవుతున్నందుకు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈరోజు కులవృత్తులు అభివృద్ధి చెందకపోతే, కులవృత్తుల పరిరక్షణ జరగకపోతే, ఈ రాష్ట్రం అభివృద్ధి చెందడం అసాధ్యం అనే విషయాన్ని ఎవ్వరైనా నమ్మవలసిన సత్యం. ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందాలనుకుంటున్న ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా తప్పనిసరిగా కులవృత్తులను రక్షించుకోవలసిన అవసరమున్నది. నూతన రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో కులవృత్తులను కాపాడుకోవలసిన బాధ్యత తప్పనిసరిగా ఉంటుంది. హైదరాబాదు వంటి పట్టణ ప్రాంతాలను ప్రక్కనబెట్టి చూస్తే, తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 70 శాతం గ్రామీణ ప్రాంతాలే ఉన్నాయి. తెలంగాణలో గ్రామీణ ప్రజల జీవనం వాళ్ళు నమ్ముకున్న వృత్తులపైనే ఆధారపడి ఉంటోంది. ఒకవైపు కులవృత్తులను ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకుంటుంటే, మరొకవైపు, గొర్రెలిస్తే బ్రతుకుతారా? చేపలిస్తే బాగుపడతారా? పశువులిస్తే వాళ్ల జీవితాలు బాగుపడతాయా అంటూ అపహాస్యం చేస్తున్నటువంటివాళ్ళు కూడా ఉన్నారు. పత్రికల్లో చూస్తున్నాం. విమర్శించడానికి ఏమీ లేని సందర్భంలో కూడా, గుడ్డు మీద ఈకను పీకే ప్రయత్నాలు చేయడం చాలా దురదృష్టకరం.

గ్రామాల్లో ఉన్న ఆర్థిక వ్యవస్థ అంతా కుంటుపడి పోయింది. ఎలాంటి జీవనాధారం లేక, వ్యవసాయం చేసుకునే పరిస్థితి లేక, వ్యవసాయానికి అనుబంధంగా ఉన్నటువంటి కులవృత్తులతో ఏదీ సాధించలేక, హైదరాబాదుకు పొట్టచేతబట్టుకొని అడ్డా మీద కూలీలుగా ఉన్నటువంటి పరిస్థితిలో, 'కులవృత్తులు బాగుపడకపోతే, ఈ కులాలు అభివృద్ధిలోకి రాకపోతే, ఈ రాష్ట్రం అభివృద్ధిలోకి రాదు" అని బలంగా నమ్మిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఒక గొప్ప యజ్ఞాన్ని ప్రారంభించారు. ఒక కార్యక్రమం తీసుకోవాలంటే గొప్ప ధైర్యం కావాలి. ధైర్యం లేనిదే ఏ పనీ చేయలేరు. రాష్ట్రముఖ్యమంత్రి గారు ఏదైనా కార్యక్రమం రూపకల్పన చేసేందుకు సిద్ధమైతే, ముఖ్యమంత్రిగారు తీసుకున్న కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమం, దీన్ని ముందుకు తీసుకుపోవడం ఎలా సాధ్యమవుతుంది?' అనేటువంటి భయం అధికారులలో కలగడం చాలా సందర్భాల్లో చూశాం. ముఖ్యమంత్రిగారే ఒక అధికారిగా పనిచేస్తూ, అధికారులందర్లో నమ్మకాన్ని కలిగిస్తూ, అనేక కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు. అలాంటి ముఖ్యమంత్రి గారికి అన్ని కులాలకు చెందిన వారు, అన్ని కులవృత్తులను చేసుకునేవారు కూడా మనస్ఫూర్తిగా ఆశీర్వాదం అందిస్తున్నారు.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో దాదాపు 29 లక్షల కుటుంబాలు పశు మరియు కోళ్ళ పరిశ్రమల మీద ఆధారపడి బ్రతుకుతుంటే, అందులో దాదాపు 30 లక్షల మంది గొర్రెల పెంపకాన్ని తమ జీవనాధారంగా చేసుకొని బ్రతుకుతున్నారు. గొర్రెల పంపిణీ అనే విషయాన్ని చాలామంది చాలా చిన్న విషయంగా మాట్లాడుతున్నారు. మన రాష్ట్రంలో ఒక రోజుకు తినడానికి

ఉపయోగించే మాంసంలో మన రాష్ట్రం నుండి 22 శాతం నుండి 25 శాతం మాత్రమే దొరుకుతోంది. మిగతా మాంసాన్ని ప్రక్క రాష్ట్రాల నుండి తెప్పించు కుంటున్నాం. బయటి రాష్ట్రాల నుండి మాంసం తెచ్చుకోవడం కంటే, మన రాష్ట్రంలో ఉన్న కులవృత్తులను ప్రోత్సహించి, మనకు కావలసిన మాంసాన్ని మనమే ఉత్పత్తి చేసుకోవడం ద్వారా, ఆయా కులవృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్న వాళ్ళకు ఆర్థికంగా చేయూతను అందించవచ్చునని భావించిన మన రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి గారు, బాగా ఆలోచించి తీసుకున్న కార్యక్రమమే, ఈ "గొర్రెల పంపిణీ" కార్యక్రమం.

ఎంత గొప్ప ఆలోచన అంటే, 20 గొర్రెలు, 1 గొర్రె పొట్టేలు కొనడానికి అయ్యే మొత్తం ఖర్చులో లబ్ధిదారుడు కేవలం 25 శాతం మాత్రమే భరిస్తాడు, మిగిలిన 75 శాతం కూడా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతానికి వెళ్తున్నా కూడా, గొర్రెల మందలు ఎదురవుతున్నాయి. ఈ గొర్రెల పంపిణీ విషయంలో తప్పులు జరగకూడదనే ఆలోచనతో జియో-ట్యాగింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఎక్కడైనా ఒకటి, రెండు శాతం జరిగే లోపాలను బూతద్దంలో పెట్టి చూపే ప్రయత్నం చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ నైతిక సామర్థ్యాన్ని దెబ్బతీయాలని ఎవరైనా చూస్తే, అటువంటి వాటిని ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోదు. తెలంగాణ రాష్ట్రానికి పని ప్రారంభించిన నాడు "తెలంగాణ రాష్ట్రం వస్తుందా" అంటూ అవమానించి మాట్లాడినప్పటికీ, అటువంటివి పట్టించుకో కుండా, పోరాడి, తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నట్లుగా, ఈ రోజు చేస్తున్న ప్రతీ కార్యక్రమాన్ని, ప్రతీ యజ్ఞాన్ని కూడా చివరిదాకా చేరేవరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం వెనకడుగు వేయదు.

గొర్రెల పెంపకం కులవృత్తిగా గల వారిని ప్రోత్సహించేందుకు ఐదు వేల కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెట్టిన ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, తెలంగాణ యావత్ ప్రజానీకం అభినందిస్తోంది. గొర్రెల కాపరుల ఆశీర్వాదం గౌరవ ముఖ్యమంత్రిగారిపైన ఉంది. కాబట్టి, కేవలం విమర్శలు మాత్రమే చేసే వాళ్ళు, ఇటువంటి మంచి కార్యక్రమాన్ని సమర్థించే బాధ్యత కూడా తీసుకుంటే బాగుంటుంది.

గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు మాట్లాడుతూ, గొర్రె పిల్లలను రాజస్థాన్ తదితర ప్రాంతాల నుండి తీసుకువస్తున్నారు, అవి ఇక్కడి వాతావరణం తట్టుకోలేక చనిపోతున్నాయని అన్నారు. గౌరవ మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో చాలా స్పష్టంగా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర నుండి గొర్రెలను తీసుకువస్తున్న విషయం స్పష్టంగా పేర్కొన్నారు. కాబట్టి, ఎట్టిపరిస్థితుల్లో ఉత్తర భారతదేశం నుండి గొర్రె పిల్లలను తీసుకువచ్చే అవకాశమే లేదని తెలియజేస్తున్నాను.

12.40 మ. అధ్యక్షా, ఒక ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రారంభించి నప్పుడు, అంతర్గతంగా అనేక రకాల చర్చోపచర్చలు జరిపిన తరువాతనే ప్రభుత్వం ఆ పథకాన్ని రూపకల్పనలోకి తీసుకువస్తుంది. ఏ వాతావరణంలో ఏవి మనుగడ సాధిస్తాయి, ఏ పద్ధతుల్లో అవి ఉంటాయనే విషయాన్ని అనేక సందర్భాల్లో చర్చలు చేసిన తరువాతనే ఈ పథకాన్ని కార్యరూపంలోకి తీసుకురావడం జరిగింది.

అలాగే మన రాష్ట్రానికి అనుకూలంగా ఉండేటువంటి మన ప్రక్క రాష్ట్రం అయినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు, ప్రకాశం, అనంతపూర్ జిల్లాల గొర్రెలను తీసుకురావడం జరిగింది. ఇప్పటికే రూ.1,619 కోట్లతో దాదాపు 1.29లక్షల యూనిట్లను పంపకం చేయడం జరిగింది. ఏదేమైనప్పటికీ, ప్రభుత్వం ఒక కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ముందుకు తీసుకువెళుతున్నప్పుడు అక్కడక్కడ కొన్ని లోపాలు రావచ్చు. అలా ఏవైనా లోపాలున్నప్పుడు అటువంటి వాటిలో అధికారులు తప్పకుండా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.

**<u>గేదెల పంపిణీ</u> :**

గేదెల పంపిణీ కార్యక్రమాన్ని తీసుకుంటే కూడా, రాష్ట్రంలోని ప్రజలకు అవసరమైన పాలు ఎన్ని, రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న పాలెన్ని అని చూసుకుంటే, రాష్ట్రంలోని దాదాపు 85 లక్షల కుటుంబాలకి కేవలం 30 లక్షల లీటర్లు మాత్రమే వినియోగంలో ఉన్నాయని తెలియజేస్తున్నాను. కనీసం ఒక మనిషి రోజుకి ఒక లీటరు పాలు త్రాగకపోతే ఆరోగ్యంగా ఉండరని అప్పుడప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు చెబుతుంటారు. 30 లక్షల లీటర్లలో విజయడైరీ నుండి 4.5 లక్షలు లీటర్లు, అలాగే ఇతరత్రా పాలు హెరిటేజ్, దొడ్ల, తిరుమల డైరీల నుండి వస్తున్నాయి. ఈ 30 లక్షల లీటర్లలో 27 లక్షల లీటర్ల పాలు కేవలం హైదరాబాద్‌లోనే అమ్ముతున్నట్లు నాకున్న సమాచారం.

మన రాష్ట్ర ప్రజలకు కావాల్సిన పాలెన్ని, మనకు అందుబాటులో ఉన్న పాలెన్ని అని చూసుకుంటే మన

రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న పాలు చాలా తక్కువ. కాబట్టి, మన పక్క రాష్ట్రాలైనటువంటి ఆంధ్రప్రదేశ్ మరియు గుజరాత్ రాష్ట్రాల్లోంచి పాలని దిగుబడి చేసుకుంటున్నాము. కాబట్టి, మనమే మన రాష్ట్రంలోనే పాలను సమృద్ధిగా ఉత్పత్తి చేసుకోవాలనే ఆలోచనతో మన రాష్ట్రంలో ఉన్నటువంటి విజయ, ముల్కనూరు, కరీంనగర్ డైరీల్లో ఎవరైతే పాల ఉత్పత్తిని ఆదర్శంగా చేస్తున్నారో వారికి గేదెలను ఇచ్చినట్లయితే వారిని అభివృద్ధి పరిచిన వారం అవుతామని ఒక్కో కుటుంబానికి రెండు గేదెలను ఇవ్వాలనే ఆలోచన చేసి, ప్రభుత్వం గేదెలను ఇవ్వడం జరుగుతోంది. తప్పకుండా ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు, మన్ననలు ఉంటాయనేదానికి ఇది నిలువెత్తు నిదర్శనం.

అలాగే గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, కల్తీ పాలు చాలా కనిపిస్తున్నాయని అన్నారు. నిజానికి నేను ఆయన మాటతో ఏకీభవిస్తున్నాను. పాలల్లో గంజీ, కాస్టిక్ సోడా కలుపుతారు. ఇవే కాకుండా అనేక రకాలైన వస్తువులు కలిపి తద్వారా పాలను కల్తీ చేస్తున్నారు. కాబట్టి, దానిపైన కూడా ప్రభుత్వం సీరియస్ నిఘా పెట్టాలని మీద్వారా కోరుతున్నాను. అలాగే రాష్ట్రంలో పాల ఉత్పత్తే సమృద్ధిగా జరిగినట్లయితే కల్తీ జరిగే అవకాశమే ఉండదని తెలియజేస్తున్నాను.

తెలంగాణ ప్రాంతం రెండు పూటలా పాలు తీసుకోవడానికి అవకాశం లేనటువంటి ప్రాంతం. కారణం ఏమిటంటే, ఇక్కడ కలెక్షన్ సెంటర్స్ ఒక పూట మాత్రమే ఉంటాయి. రాత్రి తీసిన పాలు ప్రొద్దున పోయాలనుకుంటే మధ్యలో దాదాపు పది గంటల సమయం ఉంటుంది. కానీ, ఆ పది గంటల సమయంలో పాలు విరిగిపోయే ప్రమాదం ఉంటుంది. దాంతో రాత్రి తీసిన పాలని కల్తీ చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి, పాల ఉత్పత్తిని పెంచితే అసలు కల్తీకి అవకాశమే ఉండదని తెలియజేస్తున్నాను. అలాగే ఈ గేదెల పెంపకం మరియు పాల ఉత్పత్తిలో తీసుకుంటున్న చర్యలకు గౌరవ ముఖ్యమంత్రి గారిని మరియు మంత్రివర్యులను అభినందిస్తున్నాను.

<u>చేపల పెంపకం:-</u>

అధ్యక్షా, ఉమ్మడి రాష్ట్రంలో 23 జిల్లాలుంటే మత్స్య అభివృద్ధికి కేవలం కోటి రూపాయలు దాటి ఖర్చు చేసినటువంటి సందర్భాలు ఎప్పుడూ లేవు. గతంలో చెరువులు మరియు చేపల పెంపకం లేకపోవడం వల్ల చేపల పెంపకం చేసుకునేటటువంటి ముదిరాజ్‌లు మరియు బెస్తవారు హైదరాబాద్‌కి వచ్చి కూలీ పని చేసుకుంటున్నటువంటి సందర్భాలు ఎన్నో మనం చూశాం. ఒకవేళ దానిమీదనే బ్రతికే వారుంటే మహారాష్ట్ర నుండి గానీ, కాకినాడ నుండి గానీ చేపలను తెచ్చుకొని అమ్ముకుంటూ జీవించేవారు. ఒకవేళ ఈ రెండూ అందుబాటులో లేకపోతే పాతబస్తీకి వెళ్లి క్యాట్‌ఫిష్ తెచ్చి అమ్ముకొని చాలా దురదృష్టకరమైన పరిస్థితుల్లో బ్రతికేవారు.

అందుకొరకు, మన రాష్ట్రం చేపల పెంపకంలో అభివృద్ధి సాధించాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించి చేపల పంపకం కొరకు రూ.1,000 కోట్లు కేటాయించడం అనేది చాలా ముఖ్యమైన విషయం. అందు కొరకే ఈ రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 46 వేల చెరువులను అభివృద్ధి చేయాలని ఆలోచించింది. అందులో భాగంగానే ఒకవైపు 35 వేల చెరువులను అభివృద్ధి చేసుకొని, మరోవైపు చేప పిల్లల్ని అందులో వేసుకుంటూ పోతున్నాము.

ఈ రకంగా జీరో శాతం సబ్సిడీతో గంగపుత్రులను అభివృద్ధిలోకి తీసుకురావాలని ఆలోచన చేస్తున్నటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారికి గంగపుత్రుల ఆశీర్వాదం ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. తీసుకున్నటువంటి పథకాన్ని అందరూ అభినందించాల్సిందే అయినప్పటికీ, అధికారులకు చిన్న విన్నపము చేయదలచుకున్నాము. రెండు సంవత్సరాల క్రితమే చెరువుల పూడిక తీయడం జరిగింది. నిజానికి చేపపిల్లలు చెరువుల్లోని నాచు, ఇతరత్రా తిని బ్రతుకుతుంటాయి. కానీ అప్పుడే పూడిక తీసిన ఫ్రెష్ చెరువుల్లో చేప పిల్లల్ని వేయడం ద్వారా గత సంవత్సరంలో చేప పిల్లల దిగుబడి తక్కువ వచ్చిందనే అభిప్రాయం గ్రామీణ ప్రాంతాల్లోని బెస్త వారినుండి వచ్చింది. అప్పుడు మొదటి ఒకటి, రెండు సంవత్సరాలు గ్రామీణ ప్రాంతాల్లోని బెస్తవారు ఇబ్బంది పడ్డమాట వాస్తవం. ఇప్పుడైతే రెండు సంవత్సరాలు గడిచిపోయింది, ఇప్పుడు చెరువుల్లో నాచు వచ్చి ఉండవచ్చు. ఇటువంటి కార్యక్రమం చేస్తున్నప్పుడు వేస్తున్నటువంటి చెరువుల్లో నాణ్యమైనటువంటి చేప పిల్లల్ని తీసుకోవడమే కాకుండా, సదరు చెరువులన్నీ కూడా చేప పిల్లల్ని పెంచుకోడానికి యోగ్యమైనటువంటి పరిస్థితుల్లో ఉన్నవా, లేవా అనేది కూడా ఆలోచించుకోవాలని మీద్వారా అధికారులకు తెలియజేస్తున్నాను.

ప్రభుత్వం తీసుకున్న ఈ మూడు కార్యక్రమాలకి ప్రజల యొక్క ఆశీస్సులున్నాయని తెలియజేస్తున్నాను. గతంలో

మత్స్య, కోళ్ల, గేదెల ఇతరత్ర పరిశ్రమలు ఏవైనా కూడా ఎవరికి వారు వారి కాళ్లమీదవారు నిలబడే పరిస్థితి ఉండేది, ప్రభుత్వం వైపు నుండి చాలా తక్కువ సహకారం ఉండేది. ఇంతకు ముందు గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, మేము చేశామని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసి ఉంటే, ఈరోజు ఈ పరిస్థితి ఉండి ఉండేది కాదనే విషయం స్పష్టంగా ప్రజలకు తెలుసు. కాబట్టి, ప్రభుత్వం తీసుకున్న ఈ కార్యక్రమం చాలా అద్భుతమైన కార్యక్రమమని తెలియజేస్తూ ఏవైనా చిన్న, చిన్న లోటుపాట్లు ఉంటే సవరించుకోవాల్సిన బాధ్యత తప్పకుండా ప్రభుత్వంపై, ఆ శాఖ అధికారులపై ఉంటుందని తెలియజేస్తున్నాను. ఒకవేళ అటువంటి లోటుపాట్లు ఏవైనా అధికారుల దృష్టికి వస్తే వెంటనే వాటిని సరిదిద్దుకొని ఆ వర్గాలపై మనకున్న కన్సర్న్ ఏమిటో చూపించాల్సిందిగా అధికారులను మరియు సంబంధిత మంత్రివర్యులను మీద్వారా కోరుతున్నాను.

నాకు మాట్లాడే చక్కటి అవకాశం ఇచ్చినందుకు మీకు మనసారా ధన్యవాదాలు తెలియజేసుకొంటూ సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ !!

**డా. ఎం. శ్రీనివాస రెడ్డి (నామినేటెడ్):-** అధ్యక్షా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కొరకు గొర్రెలు, చేపల పెంపకం, పాడిపరిశ్రమల అభివృద్ధిలో భాగంగా లఘు చర్చలో పాల్గొనేందుకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

లైవ్ స్టాక్ సెక్టారైనటువంటి గొర్రెలు, చేపలు, కోళ్లు పెంపకం అనేది చాలా వరకు కులవృత్తుల మీద ఆధారపడి ఉన్నటువంటిది. ఎవ్వరైనా చూస్తే కుల వృత్తులను అభివృద్ధి పరుస్తున్నామన్నామాటే తప్ప, వాటితో ఎంతమందికి జీవనోపాధి కల్పిస్తున్నామనేది చాలా తక్కువ మందికి తెలుసు.

కుల వృత్తులను బలోపేతం చేయడమే కాకుండా, దానిద్వారా వచ్చే లాభాలు చాలా ఉన్నాయి. ప్రస్తుతం చిన్న కమతాలు ఉన్నటువంటి రైతులు వ్యవసాయం చేస్తే, వారికి గిట్టుబాటు ధర రావడం లేదు. ఎందుకంటే, నిలకడలేని ధరలతో పంటకు కావాల్సిన పెట్టుబడులు పెరుగుతున్నాయి, దిగుబడి తగ్గుతుంది. వీటితో ఏ వ్యవసాయదారుడైనా వ్యయసాయం చేయాలన్నా, అందులో ముఖ్యంగా చిన్న కమతాలల్లో చేయడం చాలా కష్టం.

మామూలుగా చెప్పులు కుట్టేవారు చెప్పుల ధరలు ఫిక్స్ చేస్తారు. బట్టలు కుట్టే వారు, కుట్టు ధరలు ఫిక్స్ చేస్తారు. కానీ, ఇక్కడ వ్యవసాయదారుడు పండించిన పంటలకు మాత్రం ఆయనే ధర ఫిక్స్ చేసే అవకాశం లేదు. మనందరికీ తెలుసు శ్రీ ఎం.ఎస్. స్వామినాథన్‌తో ఒక కమిటీ వేయడం జరిగింది. కనీస మద్దతు ధరను ఏవిధంగా ఫిక్స్ చేయాలనే విషయంలో శ్రీ ఎం.ఎస్. స్వామినాథన్ సూచనలు ఇవ్వడం జరిగింది. వ్యవసాయదారుడు తాను పండించే పంటకు అయ్యే పెట్టుబడి ధరకు 50శాతం ధర కలిపి కనీస మద్దతు ధర కల్పించాలని చెప్పడం జరిగింది. కానీ, ఈరోజుల్లో ప్రొడక్షన్ కాస్ట్ వస్తే సంతోషమనే పరిస్థితి ఉంది. కాబట్టి, ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, మనం పండించే పంటలకు మనమే కనీస మద్దతు ధరను ఫిక్స్ చేయాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు రైతు సమన్వయ సమితులు తీసుకురావడం జరిగింది.

మనం ఏది చూసినా ఒక పాజిటీవ్ ధృక్పథంతో చూస్తేనే వాటి గురించి తెలుస్తుంది. కాబట్టి, రైతు సమన్వయ సమితులు టిఆర్ఎస్ పార్టీని బలోపేతయ చేయడానికి పెట్టారనేది చాలా తప్పు. గొర్రెలు, చేపలు, పాడీపరిశ్రమల ఇంపార్టెన్స్ తెలుసుకోవాలంటే మామూలుగా ఒకమనిషితాను ఉన్నటువంటి బరువునుబట్టి, తాను ఒక కేజికి ఒక గ్రాము ప్రోటీన్ తీసుకోవాల్సి ఉంటుంది. అందులో 30% of the protein should come from the animal source. అది మీట్‌గానీ, మిల్క్ గానీ, ఎగ్, చేపా అనేది ఇమ్మెటీరియల్. కాబట్టి, ఖచ్చితంగా ఈ ఉత్పత్తి మనకు చాలా అవసరం. అలా మనం పాడి పరిశ్రమను తీసుకుంటే, పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడానికి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుంది. గేదెలు కొనుగోలు చేసుకోడానికి సబ్సిడీ ఇస్తుంది. అలాగే గత మూడు సంవత్సరాల క్రితం ఇదే నవంబర్‌లో లక్ష లీటర్ల పాలు అందుబాటులో ఉంటే, ప్రభుత్వం లీటరు పాలకి రూ.4/- పెంచడం వల్ల ఇప్పుడు ఐదు లక్షల ఇరవై వేల లీటర్ల పాలను సేకరిస్తున్నాము.

లీటరు పాలు కొనే ధర పెంచడం వల్ల పాడిపరిశ్రమలపై కొంత శ్రద్ధ చూపెడుతున్నారు. పాడి పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి చాలా అవకాశాలున్నాయి, ప్రభుత్వం కూడా వాటిని ప్రోత్సహిస్తుంది. గోపాలమిత్ర అనే ఒక పథకం ఉంది. ఆవు ఎప్పుడైతే యదకు వస్తుందో, ఆ సమయంలో ఈ గోపాలమిత్రలు ఆ ఆవులో ఆర్టిఫిషియల్‌గా ఇన్సిమినేషన్ చేసి,

మంచి దూడలను పుట్టించే ప్రయత్నం జరుగుతుంది. ఇలా గోపాలమిత్రను ఎంకరేజ్ చేయడం చాలా సంతోషకరం.

సాధారణంగా పశువులకు సంబంధించి ఫెర్టిలిటీ క్యాంప్స్ నిర్వహిస్తుంటారు. జనరల్‌గా కొన్ని పశువుల్లో సంతాన ఉత్పత్తి జరుగదు. దీనిని పోగొట్టడానికి బోవైన్ ఫెర్టిలిటీ క్యాంప్స్ అని పెడుతున్నారు. ఈ బోవైన్ ఫెర్టిలిటి క్యాంప్‌లో అసలు సంతానం కలుగకపోవడానికి కారణాలేమిటో తెలుసుకొని వాటికి మందులివ్వడం వంటి తదితర కార్యక్రమాలు జరుగుతుంటాయి.

ఈమధ్యనే Veterinary Biological Research Institute అని హైదరాబాద్‌లో ఉన్నది. అందులో prevention is better than cure అన్నట్లుగా పశువుల వ్యాధి నివారణ కొరకు ఎనిమిది రకాల వ్యాక్సిన్స్‌ని తయారు చేస్తున్నా రు. అలాగే ఎక్కడైతే వర్షాలు పడక, గడ్డి మొలవక పశువులకు గడ్డి సమస్యలు ఉన్నాయో, అటువంటి ప్రాంతాల్లో ఫొడర్ బ్యాంక్స్ అవసరమని తెలియజేస్తున్నాను. కాబట్టి, గడ్డి బాగా దొరికినప్పుడు దానిని కట్ చేసి బేల్ చేయడం, తరువాత ర్యాపింగ్ స్టోరేజ్ చేస్తే మనకు ఎప్పుడైతే పరిస్థితులు అనుకూలంగా ఉండవో, అప్పుడు అటువంటి ఫొడర్‌ని అందించడం జరుగుతుంది. అలాగే పశు వైద్యశాలల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వీటికొరకు Rural Infrastructure Development Corporation ద్వారా 95 శాతం నాబార్డు, 5శాతం రాష్ట్రా వాటా క్రింద నిధులు కేటాయించుకోవచ్చు.

ఏదేమైనా పాడిపరిశ్రమ నిలదొక్కుకొని లాభాల్లో నడవాలంటే, కనీసం 5 బఫెలోస్ ఉండాలి. అలాగే కనీసం 5 బఫెలోస్ ఉంటేనే దానిని వయబుల్ యూనిట్ అంటారు. ఒకటి, రెండు పెట్టుకొని వాటిమీద బ్రతుకుదామని అనుకోవడం కరెక్ట్‌కాదు. కాబట్టి, ఈ వయబుల్‌యూనిట్స్‌ని ప్రోత్సహించి కుల వృత్తులమీద ఆధారపడే వారిని బాగు చేయాలని కోరుకుంటున్నాను.

చేపలను రెండు రకాలుగా చెప్పవచ్చు. 1. సీ ఫిష్(sea fish) 2. ఫ్రెష్‌వాటర్ ఫిష్(fresh water fish). మొదటిది – సీ ఫిష్. ఇది సముద్ర తీరాలలో ఉండే ప్రజలకు లభించే అవకాశం ఉంటుంది. ఈమధ్య సీ ఫిష్ చాలా తక్కువగా లభిస్తుంది. ఎందుకంటే, సీ ఫిష్‌ను పట్టడం తప్ప, పెంచే ప్రయత్నాలు ఏ దేశంలోను జరగడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఫ్రెష్‌వాటర్ ఫిష్ ఎక్కువగా లభించే అవకాశముంది. మిషన్ కాకతీయ (Mission Kakatiya) వల్ల చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు, డ్యాములలో నీరు సమృద్ధిగా చేరుతుండటంతో, వాటిలో చేపలు పెంచడం మంచి అవకాశం మరియు లాభదాయకంగా ఉంటుంది.

100 శాతం సబ్సిడీతో చేపలను గ్రామాల్లోని చెరువుల్లో వేయడం వల్ల గ్రామాల్లోని కుల వృత్తులను ప్రోత్సహించి వారికి జీవనోపాధి కల్పించడం వల్ల ప్రజలకు కూడా మంచి రుచికరమైన ఫుడ్ కూడా దొరుకుతుంది.

1.00 మ. ఇంకొక విషయం ఏమిటంటే, ఈ చేపల పెంపకంలో ఎటువంటి నష్టం ఉండదు, అంతా లాభమే ఉంటుంది. వాటికి న్యూట్రిషన్ బాగా ఇచ్చినట్లయితే, బ్రహ్మాండంగా పెరిగే అవకాశముంటుంది. కాబట్టి సాధ్యమైనంతవరకు దీనిని ప్రోత్సహించాలని, తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అన్నింటికంటే ముఖ్యంగా ఈ చేపలలో చాలా రకాలున్నాయి. అందులో ప్రత్యేకంగా ఫ్రెష్ వాటర్‌కు సంబంధించి, తెలంగాణలో ఎక్కువగా మరల్స్‌ను ఇష్టపడతారు. ఆ మరల్స్‌లలో జెయింట్ ఫిష్, స్ట్రిప్డ్ ఫిష్, స్పొటెడ్ ఫిష్‌మరియు మడ్ ఫిష్‌వంటి రకాలున్నాయి. నాకు తెలిసినంత వరకు వీటివల్ల చాలా లాభాలున్నాయి. ఇంతకుముందు ఒకసారి వీటి గురించి నేను చెప్పడం జరిగింది. It may reduce heart diseases, it may reduce Alzheimer's, it may reduce depression and improve skin condition. It also improves brain development and eye health and reduces some types of cancer and control diabetes. ఇన్ని లాభాలున్నాయి కాబట్టి, కేవలం కులవృత్తులకే జీవనోపాధిని కల్పించి, వారి ఆర్థికపరిస్థితులను మెరుగుపరుస్తున్నామనేది కాకుండా వీటివల్ల ప్రజలకు చాలా రకాలైన ప్రయోజనాలు అందుతాయని చెబుతున్నాను.

కేవలం కొన్ని కులాల వారు పైకి వస్తున్నారనే భావన ఉండేది. డాక్టరు కొడుకు డాక్టరు, లాయరు కొడుకు లాయరు కావాలనే విధంగా ఉండేది. అలాగే గొర్రెల పెంపకంలో చూసినట్లయితే, గొర్రెల పెంపకందారుల ఇంట్లో గొర్రెల వాతావరణం ఉంటుంది. కాబట్టి వారి పిల్లలు పాఠశాలలకు వెళ్లకుండా వృత్తి పరంగా ఎన్నో విషయాలు నేర్చుకునే అవకాశముంటుంది. అందువల్ల గొల్ల, కురుమ, యాదవ కుటుంబాలకు ఒక యూనిట్‌కి 20 గొర్రెలు, ఒక పొట్టేలును ఇవ్వడం జరుగుతోంది. ఇందులో 75 శాతం ప్రభుత్వం భరిస్తే, 25 శాతం లబ్దిదారుడు ఖర్చు పెట్టవలసి ఉంటుంది. దీని ముఖ్య ఉద్దేశ్యం మాంసం ఎక్కువ ఉత్పత్తి చేయడం.

తెలంగాణలో ఇప్పటికే కొన్ని వేల గొర్రెలను దిగుమతి చేసుకోవడం, స్లాటర్ చేయడం జరుగుతోంది. మన రాష్ట్రానికి గొర్రెలను తక్కువగా దిగుమతి చేసుకొని, అవసరమైతే ఎగుమతి చేసే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం వల్ల గొల్ల, కురుమ, యాదవ కుటుంబాలను ప్రోత్సహించడం జరుగుతోంది.

ఇంతకుముందు చెప్పినట్లు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తిని ఈ సంఘాలలో సభ్యుడిగా చేర్చుకోవాలి, సంఘాలు లేనిచోట కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలి. ఈ మధ్యకాలంలో వ్యవసాయానికి సంబంధించిన భూములు తక్కువైనాయి. అయితే గతంలో గొర్రెలను బయటికి తీసుకెళ్లి మేపుకొని వస్తుండేది. ఇవ్వాళ వాటిని బయటికి తీసుకెళ్లి మేపే అవకాశాలు తక్కువై పోయాయి. దాంట్లో grazing, intensive, semi-intensive అని మూడు రకాలున్నాయి. బహుశా, semi-intensive లో పెంచే పరిస్థితి వస్తుంది కాబట్టి, మనం stylo grass ని పెంచవలసిన అవసరముంది. వీలైతే semi-intensive లో పెట్టి, దీని మాంసం బాగా ఉత్పత్తి చేసి, వారికి పని కల్పించడతోపాటు మంచి ఆహారం తీసుకుంటున్నామనేది ఒకటి. గొర్రెల పెంపకం డిస్ట్రిబ్యూషన్‌ను లిస్టు-1, లిస్టు-2 అని రెండుగా డివైడ్ చేయడం జరిగింది. అందులో సగం మందికి మొదటి సంవత్సరం, మిగతా సగం మందికి రెండవ సంవత్సరం గొర్రెలను ఇవ్వడం జరిగింది. ఈ గొర్రెలను పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి కొనుగోలు చేయవలసి వస్తోంది.

ఏదేమైనప్పటికీ, ఈ గొర్రెలు, చేపలను ఉత్పత్తి చేయడం వల్ల కులవృత్తులను ప్రోత్సహించి, వారు ఆర్థికంగా బలపడటమే కాకుండా, ఆహారంలో మంచి న్యూట్రిషన్ పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు పోతుంది. ఈ మధ్యనే 100 మొబైల్ వెటర్నరీ క్లినిక్‌లను ఏర్పాటు చేసింది. ఈ మధ్యనే తెలంగాణ ప్రభుత్వం 190 మంది వెటర్నరీ డాక్టర్లను అపాయింట్ చేయడం జరిగింది. రాబోయే కాలంలో ఇంకా ఇటువంటి పథకాలను ప్రవేశపెట్టి, ఆయా కులాల వారికి ఆదాయం కల్పించడమే కాకుండా, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిన అవసరముందని తెలుపుతూ, ఈ అవకాశం ఇచ్చిన తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**శ్రీ ఎన్. రామచంద్రరావు :** అధ్యక్షా, ధన్యవాదాలు. కొన్ని విషయాలను మాత్రమే తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను. భారతదేశం ఒక గ్రామీణ నేపథ్యంతో ఉన్నటువంటిది. అదేవిధంగా తెలంగాణ కూడా 60శాతం గ్రామీణ ప్రాంతం. ఇక్కడ కులవృత్తులు చేసుకునే వారికి ప్రభుత్వం ద్వారా ప్రోత్సాహం దొరకడం అభినందనీయం. అయినా, కొన్నిచోట్ల ఈ పథకాలు ప్రజలకు చేరడం లేదు. అందులో కొన్ని అక్రమాలు జరుగుతున్నాయి. కాబట్టి ఆ పథకాలు అందరికి అందుతున్నాయా, లేదా అనేది ఆలోచించవలసిన అవసరముంది.

ఈరోజు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో చేపలు, గొర్రెల పెంపకం మరియు డెయిరీ ఫార్మ్ మీద చాలా మంది కులవృత్తుల వారు ఆధారపడుతుంటారు. గత అసెంబ్లీ సమావేశాలలో దీని గురించి చర్చించి, అనేకమంది గౌరవ సభ్యులు వారి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం ఈ మధ్యకాలంలో ఇతర రాష్ట్రాలనుండి గొర్రెలను తీసుకొచ్చేటప్పుడు, అందులో దాదాపు ఒక లక్ష గొర్రెల వరకు చనిపోయినట్లు తెలిసింది. కొన్ని గొర్రెలను ట్రాన్స్‌పోర్ట్ చేసేటప్పుడు నాలుగు నుండి ఐదు యూనిట్లుగాని, మూడు నుంచి ఐదు యూనిట్లకు మాత్రమే ట్రాన్స్‌పోర్ట్ చేయాలి. కానీ, 8 యూనిట్లు ట్రాన్స్‌పోర్ట్ చేయడం వల్ల, లేదా ఒకే వాహనంలో పిల్ల గొర్రెలు, పెద్ద గొర్రెలను కుక్కడం వల్ల కొన్ని గొర్రెలు చనిపోవడం జరుగుతుంది.

వీటికొరకు ఇన్సూరెన్స్ స్కీమ్‌ను కూడా ప్రవేశపెట్టడం జరిగింది. ఇన్సూరెన్స్ విషయంలో ఏవైనా అనుమానాలు వస్తే వాటి కొరకు 198 ఫోన్ నెంబరు కేటాయించాము. అప్పుడప్పుడు ఈ 198 కూడా సరిగ్గా స్పందించడం లేదని చాలా ఫిర్యాదులు మాకు రావడం జరిగింది. ఇటువంటి నేపథ్యంలో ఈ ఇన్సూరెన్స్ వెంటనే క్లెయిమ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. ఇంతకుముందు చెప్పినట్లు, డెయిరీ డెవలప్‌మెంట్ విషయంలో సంబంధిత కుల వృత్తుల వారే కాకుండా, ఇతర కులాల వారు కూడా నిర్వహిస్తుంటారు. ఈ డెయిరి డెవలప్‌మెంట్‌కోసం ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం రావలసిన అవసరమున్నది. ముఖ్యంగా 2014-15 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నుండి National Livestock Mission ద్వారా రావడం జరిగింది. దీనిద్వారా ఈ livestock ని సేవ్ చేసే ప్రయత్నంలో, నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం దాదాపు రూ.1,000 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి రావడం, రూ.3,000 కోట్లు NCDC నుంచి ఋణ రూపంలో రాష్ట్ర

ప్రభుత్వానికి రావడం జరిగింది. కాబట్టి కేంద్రప్రభుత్వంగాని, రాష్ట్రప్రభుత్వంగాని భారీ ఎత్తున తీసుకున్నటువంటి పథకాల్లో ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా చూడవలసిన అవసరముంది.

మధ్యకాలంలో విజిలెన్స్ ఎంక్వైరీ చేసినప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాలో 22 యూనిట్లు రీసైక్లింగ్ జరిగినట్లు తెలిసింది. ఇటువంటి అక్రమాలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఈ పథకాల వల్ల లబ్ధిపొందే వారికి నష్టం జరుగుతున్నది. ఇంతకు ముందు గౌరవ సభ్యులు చేపల పెంపకం గురించి మాట్లాడడం జరిగింది. గతంలో రిజర్వాయర్లు ఎండిపోయే పరిస్థితి ఉండేది. ఇప్పుడు కూడా కొన్ని రిజర్వాయర్లు ఆ విధంగానే ఉన్నాయి. ప్రభుత్వం రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఉన్నది. అలాగే చేపల పెంపకందారులకు కూడా నేరుగా ఈ సబ్సిడీ ఇచ్చే విధంగా ఏమైనా అవకాశాలున్నాయా? అదేవిధంగా చేపల సీడ్స్ మొత్తం ప్రైవేటు సంస్థలకే ఇవ్వడం జరిగిందా, లేకపోతే ప్రభుత్వమే సీడ్ సెంటర్లలో ఈ చేపలను ఉత్పత్తి చేసే కార్యక్రమం చేపడుతుందా, అనే విషయాన్ని ఆలోచించవలసిన అవసరముంది.

అదేవిధంగా చేపల పెంపకం దారులు మరియు కులవృత్తుల వారి యొక్క పిల్లలు కూడా ఇదే వృత్తిలో ఉండే పరిస్థితి ప్రభుత్వం తీసుకురాకుండా చూడాలి. వారి పిల్లలు సమాజంలో జరుగుతున్న మార్పులకు అనుకూలంగా పెరగాలి, మంచి విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం వారి కుటుంబాల గురించి ఆలోచించాలని చెబుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, ధన్యవాదాలు. ఇంతకుముందు మా సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు మరియు రామచంద్రరావుగారు, కర్నె ప్రభాకర్‌గారు చాలా విషయాలు చెప్పడం జరిగింది. ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేస్తే, అందుకు మేము అభినందిస్తాము. అందులో ఎప్పుడు వెనకడుగు వేయము. ప్రభుత్వం గొర్రెల పెంపకం పథకాన్ని ప్రవేశపెట్టింది. కానీ అందులో రీసైక్లింగ్ జరుగుతుందని వారు చెప్పడం జరిగింది. అందుకు గౌరవ మంత్రిగారు సమాధానం ఇస్తారని అనుకుంటున్నాను. నేను అడిగే ప్రశ్న ఏమిటంటే, ఎన్నో సంవత్సరాల నుండి 12 బ్యాక్‌వర్డ్ క్లాస్ ఫెడరేషన్స్ ఉన్నాయి. కానీ, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ మూడున్నర సంవత్సరాల నుండి 12 ఫెడరేషన్స్‌లో రజకుల ఫెడరేషన్ ఉన్నదా, లేదా? ఉన్నట్లయితే వారికి ప్రతి సంవత్సరం నిధులు మంజూరు చేస్తే బాగుంటుంది. అలాగే వారికి లైసెన్స్ ఇచ్చారా? సమయానికి సంబంధిత మంత్రిగారు ఇక్కడే ఉన్నారు.

(గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు మరియు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి నుండి అంతరాయం)

అధ్యక్షా, బిసి, ఎస్సీ, ఎస్టీల గురించి నేను మాట్లాడుతున్నప్పుడు పాతూరి సుధాకర్ రెడ్డి గారు ఎందుకు అడ్డు తగులుతున్నారు?

**మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్:–** గౌరవ ఎల్ఓపిగారు సబ్జెక్ట్ గురించి మాట్లాడండి.

(అంతరాయం)

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, ఫిషరీస్ ఫెడరేషన్ గురించి చెబుతుంటే వారు మాట్లాడనీయడం లేదు. మరి, దేనిగురించి మాట్లాడాలి అధ్యక్షా. మొత్తం 12 ఫెడరేషన్స్ ఉన్నాయి. ఆ ఫెడరేషన్స్ గురించి మాట్లాడాలంటే వారి అనుమతి తీసుకోవాలా? నేను కూడా 1989 నుండి ఉభయ సభల్లో ఉన్నాను. కాబట్టి వారు నాకు డైరెక్షన్స్ ఇస్తే బాగుండదు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యల గురించి నేను ఏది మాట్లాడినా వారు అడ్డు పడుతుంటారు.

(అంతరాయం)

**మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్:–** గౌరవ ఎల్ఓపిగారు సమయం వృథా అవుతోంది. తొందరగా సబ్జెక్టు గురించి మాట్లాడండి.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, రజక, మంగలి, ఉప్పర, కుమ్మరి, కమ్మరి, ముదిరాజ్, వడ్డెర, షాలివాహన, భట్రాజు, కృష్ణ బలిజ, వాల్మీకి బోయ, కల్లు గీత కార్మికుల ఫెడరేషన్స్ గత ప్రభుత్వాల హయాంలో ఉన్నాయి. ఇందులో బిసిలకు సంబంధించిన ఫెడరేషన్స్ ఉన్నాయి. తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడిగేదేమంటే, ఈ 12 ఫెడరేషన్స్‌కి ఎన్ని నిధులు కేటాయించారు? ఎటువంటి కార్యక్రమాలు చేస్తున్నారు? అలాగే ప్రభుత్వం డెయిరీ, చేపల పెంపకం వంటి మంచి కార్యక్రమాలు చేస్తోంది. అందుకు మేము కాదని అనడం లేదు. నేను చెప్పేది, ఈ 12 ఫెడరేషన్స్‌లో బిసి కులాల వారు కూడా వెనకబడి ఉన్నారు. వచ్చే సంవత్సరంలోనైనా ఈ ఫెడరేషన్స్ కొరకు నిధులు కేటాయించి, వాటి ద్వారా వెనకబడిన తరగతుల సంక్షేమానికి కృషి చేయవలసిన అవసరముందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్:-** అధ్యక్షా, ఇంతకుముందు గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు, కర్నె ప్రభాకర్‌గారు, పెద్దలు డా. శ్రీనివాస రెడ్డిగారు, రామచంద్రరావుగారు మరియు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు అందరూ చాలా విషయాలు చెప్పడం జరిగింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టి కావాలనే సంకల్పంతో, వారి నుంచి మంచి సూచనలు రావడం జరిగింది. గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు దానికి సంబంధించిన సమాచారాన్ని తీసుకొని కొన్ని సూచనలు కూడా ఇచ్చారు. దానికి నేను సమాధానం చెబుదామనుకుంటే, మన గౌరవ ఎల్‌ఓపిగారు మాకు కళ్లు తెరిపించారు. ఎందుకంటే, వారు 40 సంవత్సరాల తరువాత ఈ ఫెడరేషన్స్ గురించి మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:-** (మైకు లేకుండా) : అధ్యక్షా, 1990 సంవత్సరంలో మర్రిచెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను ఫిషరీస్ మినిస్టర్‌గా పని చేశాను. గౌరవ మంత్రిగారు గత 40 సంవత్సరాల నుండి మాటలు మాట్లాడడం అలవాటై పోయిందని అంటున్నారు.

**మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్:-** సమయం లేదండి, గౌరవ మంత్రిగారిని క్లారిఫికేషన్స్ చెప్పనీయండి.

**శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్:-** అధ్యక్షా, టిఆర్ఎస్ ప్రభుత్వమున్నా, కాంగ్రెస్ ప్రభుత్వమున్నా మొత్తం లెక్కలు ప్రభుత్వం వద్ద ఉంటాయి అధ్యక్షా. వారు వేసిన లెక్కలు తెప్పించమంటే, నేను తెప్పిస్తాను. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న కులవృత్తుల మీద ఆధారపడినటువంటి జీవితాలలో వెలుగు నింపాలి, పాత కాలంలో గ్రామాలు ఏ పద్ధతుల్లో ఉన్నాయో, అటువంటి పునర్ వైభవం రావాలనేటటువంటి సంకల్పంతో ప్రభుత్వం ఉంది. ఈరోజు 30 లక్షల మంది ఈ గొర్రెల మీద ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయం తర్వాత ప్రధానమైన వృత్తి ఇది. ఆరోజు కరువుకాటకాలు వచ్చినప్పుడు పాడి పశువుల మీద ఆధారపడిన జీవితాలు గ్రామాలలో ఉన్నటువంటి విషయం మనకందరికీ తెలిసిందే. గతంలో 1996వ సంవత్సరంలో సొసైటీలు పెద్ద ఎత్తున ఏర్పాటు అయినవి. అందులో NCDC స్కీమ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రప్రభుత్వానికి సుమారు రూ.400 కోట్లు రావలసి ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 23 జిల్లాలలో సొసైటీలు ఏర్పాటు చేసి, నిధులు ఎప్పుడు వస్తాయని 20 సంవత్సరాలు కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురు చూసే పరిస్థితి ఉండేది. ఆ కుటుంబాలన్నీ ఇబ్బంది పడుతున్న దరిమిలా, ఆ రోజు ఉన్న ప్రభుత్వాలను కౌంటర్ గ్యారంటీ ఇవ్వాలని కేంద్రప్రభుత్వం కోరడం జరిగింది.

1.20 మ. అధ్యక్షా, ఈ సొసైటీ వారు డబ్బులు కట్టకపోతే గవర్నమెంట్ కడుతుందనే విధంగా కౌంటర్ గ్యారంటీ ఇవ్వమంటే గత ప్రభుత్వం ముందుకు రాలేదు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారి దగ్గరికి వెళ్లి పరిస్థితి ఈ విధంగా ఉందని వివరిస్తే వారు ఒక్క మాట కూడా మాట్లాడకుండా దానికి సంబంధించిన ఫైల్‌ను తీసుకురండి తెలంగాణ బిడ్డలకు మనం కౌంటర్ గ్యారంటీ ఇవ్వకపోతే ఎవరిస్తారని సంతకం చేశారు. తరువాత వాటికి సంబంధించిన నిధులను విడుదల చేశారు. ఆ నిధులు విడుదల అయిన తరువాత మహబూబ్‌నగర్ మొదలగు జిల్లాలలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్న సందర్భంలో "ఈ కార్యక్రమం ఇంతటితో సరిపోదు, పెద్ద ఎత్తున నిర్వహించాలని దీనికి దాదాపు రూ.5000 కోట్లను పెట్టుబడి పెడితే గానీ ముప్పై లక్షల మందిని మనం ఆదుకోలేమని" ముఖ్యమంత్రిగారు అన్నారు. వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ఈ కార్యక్రమం తీసుకురావడం జరిగింది. వారు 25శాతం కడితే ఏ బ్యాంక్‌తో సంబంధం లేకుండా 75 శాతం సబ్సిడీతో రుణాన్ని ఇవ్వడం జరుగుతోంది. మన రాష్ట్రంలోనే గొర్రెలను కొనాలంటే ఇన్ని గొర్రెలు మన రాష్ట్రంలో ఉండవని మరియు రీసైక్లింగ్ జరగవనే ఉద్దేశ్యంతో ఇతర రాష్ట్రాల నుండి కొనుగోలు చేయాలని అది కూడా కలెక్టర్ల ఆధర్వంలో MRO, MPDO, మా శాఖకు సంబంధించిన అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమం ప్రారంభించడానికి ముందు పెద్ద ఎత్తున కృషి చేయడం జరిగింది. అధికారులు కూడా బాగా కృషి చేశారు. 30 జిల్లాలో ఉన్న వారు ఏ రాష్ట్రంలో, ఏ మండలంలో గొర్రెలను కొనాలి వంటి విషయాలను ఇతర రాష్ట్రాలకు వెళ్లి నిర్ణయాలను అధికారులు తీసుకోవడం జరిగింది. ఆనాడు ముఖ్యమంత్రిగారు ఈ పథకం గురించి అసెంబ్లీలో ప్రసంగించినప్పుడు చాలా మంది ఆశ్చర్యపోయారు, మరి కొంత మంది ఇది నిజంగా జరుగుతుందా! అనే అనుమానాలను కూడా లేవనెత్తారు. ఒక రాష్ట్రాన్ని పరిపాలించే నాయకుడికి ఒక సంకల్పం, ధైర్యం ఉండాలి. ఆ రెండు

పుష్కలంగా ఉన్న వ్యక్తే మన ముఖ్యమంత్రిగారని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ధైర్యంతో ఈ పథకాన్ని తీసుకురావడమే కాకుండా దాదాపు రూ.5000 కోట్లను ప్రభుత్వ లోనుగా తీసుకొచ్చి గొల్ల, కురుమలను ఆదుకోవాలనే సంకల్పం నిజంగా గొప్పదని తెలియజేస్తున్నాను.

ఈ పథకాన్ని ప్రారంభించి దాదాపు నాలుగు మాసాలు కావస్తోంది. ఈనాడు మన రాష్ట్రానికి 27లక్షల పైగా గొర్రెలు వచ్చాయంటే ఒక్కసారి కళ్లు మూసుకొని ఊహించుకోండి ఎన్ని ఉంటాయో? అక్కడక్కడ కొన్ని పొరపాట్లు జరిగిన మాట వాస్తవం. సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు చెప్పిన మాట కూడా వాస్తవం. ప్రభుత్వ పరంగా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్న మాట కూడా వాస్తవం. ఈనాడు మన రాష్ట్రంలో ఉన్న డాక్టర్లు, మన రాష్ట్రంలో ఉన్నటువంటి అధికారులు వేరే రాష్ట్రాలకు, మండలాలకు, గ్రామాలకు ఒక్కొక్కరు 10 రోజుల చొప్పున వెళ్లడం జరిగింది. అక్కడ ఉన్న గొర్రెల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి ఒక డాక్టర్, ఆ డాక్టర్లు నెగోషియేషన్ చేయాలి, అవి మన రాష్ట్రానికి వచ్చేటప్పుడు జియో ట్యాగింగ్ చేయాలి, ఇన్సూరెన్స్ కూడా చేయాలి.

వారు అన్నట్లు 2 శాతం గొర్రెలు చనిపోయిన మాట కూడా వాస్తవం. దానికి ఏం గొర్రెలు తెచ్చారని, గొర్రెలన్ని చనిపోయాయని ప్రతిపక్షాలు మాట్లాడుతున్న మాట కూడా వాస్తవం. కానీ వారికి తెలియని విషయం ఏమిటంటే చనిపోయిన గొర్రెలకు ఇన్సూరెన్స్ ఉంది. ఎన్ని గొర్రెలు చనిపోవడం జరిగిందో వాటికి సంబంధించిన వివరాలు, నిధులు కలెక్టరేట్‌లో ఉంటాయి. మనం వాటి తాలూకు వేరే గొర్రెలను కూడా తెప్పించి ఇచ్చిన మాట కూడా వాస్తవమని తెలియజేస్తున్నాను. ఈనాడు గ్రామీణ ప్రాంతాలలోని గొర్రెల వారి దగ్గరికి వెళ్లితే 'చరిత్రలో ఏ ప్రభుత్వాలు కూడా మా కోసం ఆలోచించిన దాఖలాలు లేవు' అని వారు తెలుపుతున్నారు. ఒక యూనిట్ క్రింద 20 గొర్రెలు, 1 గొర్రెపొట్టేలును ఇస్తున్నారు.

రెండు సంవత్సరాలలో మనం గొర్రెల కొనుగోలు కోసం దాదాపు ఒక కోటి రూపాయాలను ఖర్చు చేయడం జరుగుతోంది. సంవత్సరానికి 2 లేదా 3 కాన్పులు జరుగుతాయి. గొర్రెలను ఇచ్చి మా కార్యక్రమం అయిపోయింది అనే విధంగా కాకుండా ముఖ్యమంత్రిగారు అటవీ శాఖా అధికారులను, ఉద్యానవన శాఖఅధికారులను, కలెక్టర్ గారిని వారితోపాటు మా వెటర్నరీ అధికారులను అందరినీ కూర్చోబెట్టి గొర్రెలు ఇప్పించడమే మన కార్యక్రమం కాదు, దీనికి కావలసిన డీవార్మింగ్, వాక్సినేషన్, మందులు, మేత అదే విధంగా స్టైలో హెమట అనే గడ్డి విత్తనం వీటిని అడవులలో పెంచాలనే కాకుండా అన్ని జిల్లాలలోని అడవులల్లో గడ్డి పెంచుతున్న మాట వాస్తవం. గతంలో అడవులలో కాలుపెట్టవద్దనే జీ.ఓలు ఇచ్చిన పరిస్థితులను మనం చూడటం జరిగింది. అయితే ఇక్కడ ఉన్న అటవీ శాఖా అధికారులను, ఉద్యానవన శాఖ అధికారులను, మా శాఖ అధికారుల కో ఆర్డినేషన్‌తో, ఎవరైతే అడవులలో పెంచే గడ్డితోపాటు ఎవరైతే రైతులకు 1/2 లేదా ఎకరం, రెండు ఎకరాలు ఉన్న వారికి 75 శాతం సబ్సిడీతో గడ్డి విత్తనాలను ఇవ్వడం జరుగుతోంది. వారి యొక్క ఫామ్‌లో కూడా పెంచుకునే అవకాశాన్ని కూడా కల్పించాం.

గతంలో మనుషులకు రోగాలు వస్తే డాక్టర్లు లేని పరిస్థితులు ఉండేవి. కానీ ఈనాడు పశువులకు సంచార పశు వైద్య శాలలను, ఒక డాక్టర్‌ను, ఒక వెటర్నరీ అసిస్టెంట్, కాంపౌండర్, మందులను ఇచ్చి '1962' అనే ఒక నెంబర్‌ను కేటాయించి రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజక వర్గానికి మొబైల్ వెహికల్స్‌ను ఇచ్చిన మాట వాస్తవం. ఈ దేశంలో ఈ విధానం ఎక్కడా లేదు. వారికి ఫోన్ రాగానే అర్ధగంటలోపులో ఆ గ్రామానికి చేరుకునే విధంగా మనం మార్గం చూపించడమే కాకుండా ఎప్పటికప్పుడు మన కమిషనరేట్‌లో, ప్రిన్సిపల్ సెక్రటరీ గారి ఆఫీసులో ఏ,ఏ గ్రామాలకు వెహికల్స్ వెళుతున్నాయి, ఎక్కడెక్కడ హాజరవుతున్నారు, ఏ,ఏ మందులు ఇస్తున్నారు వంటి విషయాలను తెప్పించుకోవడమే కాకుండా అన్ని రాష్ట్రాలకు ఒక ఉదాహరణలాగా ఉన్నామని తెలియజేస్తున్నాను. వేరే రాష్ట్రాలవారు దీనిని అమలు చేయలేరని నేను ఛాలెంజ్ చేసి చెబుతున్నాను.

ఈ కార్యక్రమాన్ని మంచిగా అమలు చేస్తున్నాము. అందరూ సంతోషిస్తున్నారు. కొన్ని గొర్రెలు చనిపోయిన మాట వాస్తవం. వాటికి ఇన్సూరెన్స్ ఉన్న మాట వాస్తవం. రీస్లైకింగ్ విషయంలో కూడా వీడియో కాన్ఫరెన్సులు జరిగాయి. కలెక్టర్లు, పోలీస్ అధికారులు, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, బోర్డర్‌లలో కూడా చెక్ పోస్టులను పెట్టడం జరిగింది. ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పుడు కొన్ని ఇబ్బందులు కూడా వస్తాయనేది వాస్తవం. దానిని అధిగమించడానికి ప్రయత్నం చేస్తున్నాము. మన దేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చింది. కానీ తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు, వెనకబడిన తరగతులకు,

అణగారిన ప్రజలకు గౌరవ ముఖ్యమంత్రిగారు కెసిఆర్‌గారు వచ్చిన తరువాతనే స్వాతంత్ర్యం వచ్చిందని ధైర్యంగా చెప్పగలుగుతున్నాము.

అధ్యక్షా, అవును మేము కాలర్ ఎగరేసుకొని ధైర్యంగా చెబుతున్నాము. మాకు స్వాతంత్ర్యం ఇప్పుడే వచ్చింది. మేము ఆర్థికంగా పరిపుష్టమవుతున్నామంటే దానికి కారణం మాకు ఇప్పుడు స్వాతంత్ర్యం రావడమే. ఎన్నికలలో ఓట్ల కోసమే వాడుకున్న జీవితాలలో వెలుగులు నింపాలని, వారిని ఆర్థికంగా మరియు విద్యారంగంలో బలోపేతం చేయాలని, వారు కూడా సమాజంలో గొప్పగా బ్రతకాలనే ఆలోచనతో ఈ పథకానికి శ్రీకారం చుట్టడం జరిగింది. రాజకీయాల కోసమే మరి దేనికోసమో కాకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్న విషయం గ్రామాలలో వెళ్లి పరిశీలిస్తే తెలుస్తోంది.

గొల్ల కురుమలు, గంగపుత్రులు, ముదిరాజులు దాదాపు 70 నుండి 80 లక్షలదాకా ఉన్నారు. సభ్యులు అన్నట్లుగా సూర్యాపేటలో గతంలో ఉన్న సొసైటీలు వారిని తీసుకోకుండా వేరే వారిని తీసుకోవడం జరిగిందన్నారు. ఈనాడు ముఖ్యమంత్రిగారు కలెక్టర్లకు దిశానిర్దేశం ఇచ్చిన తరువాత పాత సొసైటీలు లేదా కొత్తగా ఒక్క కుటుంబం కూడా మిగలకుండా అందరిని సొసైటీలోకి తీసుకురావడం జరిగింది. 100 శాతం గొల్ల కురుమలకు ఈ పథకం వర్తిస్తుంది. లాటరీ పద్ధతిలో కుటుంబంలో ఒక్కరికే కాకుండా ఇద్దరూ లేదా ముగ్గురు కూడా దీనికి అర్హులే. ఫేజ్ I క్రింద 50 శాతం, ఫేజ్ II క్రింద 50 శాతం వంటి విధానాలతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.

అదే విధంగా చేపల గురించి సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్‌గారు సింగూరుకు వెళ్లి లక్షలాది చేపలను వేసినట్లుగా చెప్పారు. దానిని నేను విభేదించేది లేదు. కాని ఈరోజు ఈ ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను ఇస్తోంది. గతంలో ఈ శాఖను తీసుకోవాలంటేనే ఎవరూ ముందుకు వచ్చేవారు కాదు. దీనికి బడ్జెట్ లేదు. గత 20 సంవత్సరాల నుండి రికార్డులను తెప్పించమంటే తెప్పిస్తాను. కానీ ఈరోజు వ్యవసాయ శాఖకు, మరియు ఈ శాఖకు అనుసంధానంగా భారీ బడ్జెట్‌తో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. గతంలో చేప పిల్లలు అంటే పక్క రాష్ట్రం వైపు చూస్తుండేవారు.. ఇచ్చేది రూ. 5కోట్ల బడ్జెట్ అవి కూడా వేరే ప్రాంతాలకు వెళ్లేవి. గంగపుత్రులు, ముదిరాజులను ఆదుకున్న సంఘటనలు గతంలో కనిపించలేదు. గత సంవత్సరం 22 కోట్ల చేప పిల్లలను చెరువులలో వేయడం జరిగింది. ఈ సంవత్సరం దాదాపు 70 కోట్ల వరకు చేపపిల్లలను వేయాలని అది ఈనాటి వరకు 45 కోట్ల చేప పిల్లలను వేయడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు నేను గంగ పుత్రులను, ముదిరాజులను, అధికారులందరినీ కూర్చోబెట్టి మొదట వారితో మాట్లాడిన తరువాతనే దీనిని ప్రారంభించడం జరిగింది. గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా– సప్లైయర్స్ దగ్గర ఉన్న పనిముట్లు మంచిగా లేవు కొద్దిగా ఇబ్బందులు ఉన్నాయి అంటే వాటిని ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇచ్చింది. వారి దగ్గర ఒక పాత్ర ఉంటుంది దానిలో చేప పిల్లలను వేయడం జరుగుతోంది. వాటితోపాటు కొన్ని నీళ్లు కూడా వెళతాయి. ఆ నీటిని తొలగించిన తరువాత లెక్కగట్టి ఆ ప్రకారంగా అందరికీ పంచడం జరుగుతోంది. క్వాలిటీ, క్వాంటిటి దగ్గర రాజీ పడేది లేదు. సైజ్ దగ్గర కూడా కాంప్రమైజ్ కాకుండా చేపలను పంపిణీ చేయడం జరుగుతోంది.

అధికారులను, సొసైటీ మెంబర్స్‌ను, వీడియో కెమేరాను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈనాడు 45 కోట్ల చేప పిల్లలను ఇవ్వడం జరిగింది. ఇన్ని ఇచ్చినా కూడా ఎక్కడ నుండి కూడా ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన దాఖలాలు లేవు. అదే విధంగా చెరువులల్లో చేపలు చనిపోయాయని అన్నారు. అది వాస్తవం. కానీ అవి మనకు సంబంధించినవి కావు. ప్రైవేటు వ్యక్తులకు సంబంధించినవి. పొల్యూషన్ ఉన్న ప్రాంతాలలోని చెరువులలో మనం వేయలేదు. కానీ పటాన్‌చెరు ప్రాంతంలో పరిశ్రమలు ఉన్నాయి. ఈ మధ్య కాలంలో పెద్ద ఎత్తున చేపలు చనిపోతే ఆ సొసైటీల మీద కోటి రూపాయలు నష్ట పరిహారంగా ఇవ్వాలని కేసులు పెట్టడం జరిగింది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో మాట్లాడటం జరిగింది. అవసరం అనుకుంటే వారి అనుమతులను క్యాన్సిల్ చేస్తామని కూడా తెలియజేసాం.

దాదాపు 500 మంది గంగ పుత్రులు, ముదిరాజులు కమ్యూనిటీ హాల్స్ కట్టుకుంటామంటే వాటికి కూడా అనుమతులు ఇవ్వడం జరిగింది. గౌరవ ప్రజా ప్రతినిధులు, MLA, MLCలు దీనిని ఇనీషియేటివ్‌గా తీసుకోవాలి. గతంలో కమ్యూనిటీ హాల్స్ కట్టుకోవాలంటే అధికారుల అనుమతి అవసరం ఉండేది. కానీ ఇప్పుడు డైరెక్ట్‌గా వారికే అధికారం ఇవ్వడం జరిగింది. దానికి రూ.9 లక్షలు ప్రభుత్వం ఇస్తోంది. వారు ఒక లక్ష రూపాయలు సమకూర్చుకుంటే సరిపోతుంది. గతంలో గొర్రెలను పెంచాలంటే కొన్ని నిబంధనలు ఉండేవి వాటిని ఇప్పుడు సడలించడం జరిగింది. చేపల సొసైటీలో

మెంబర్ కావాలంటే అతనికి జాలరు వేసేటటువంటి అనుభవం మరియు ఈత కొట్టేటటువంటి అనుభవం ఉండాలి. కానీ ఇప్పుడు వాటన్నింటిని సడలించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో 5 సంవత్సరాల పిల్లలకు కూడా ఈత వస్తుంది. అవేం బ్రహ్మ విద్యలు కాదు. అవసరం అనుకుంటే ప్రభుత్వమే శిక్షణ ఇస్తోంది.

సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫిషరీస్ కాలేజీలు ఒక్క నెల్లూరు ప్రాంతంలోనే ఉండేది. కానీ మన ప్రభుత్వం వచ్చిన తరువాత వనపర్తి నియోజక వర్గంలోని పెబ్బేరులో ప్రారంభించడం జరిగింది. ఇంకొకటి కరీంనగర్ జిల్లాలో (మానేరు డ్యామ్ దగ్గర) శాంక్షన్ చేయడం జరిగింది. దీనిని వచ్చే సంవత్సరం ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాం.

అదే విధంగా నీలకంఠ రొయ్య అనేటటువంటి దానిని ఈ సంవత్సరం పైలట్ ప్రాజెక్టు క్రింద తీసుకోవడం జరిగింది. 9 స్థలాలలో రొయ్యలను పెంచాలనే పథకానికి శ్రీకారం చుట్టడం జరిగింది. రాబోయే రోజుల్లో ఈ కుటుంబాలన్ని ఆర్థికంగా బలోపేతం కావాలని, వీరి పిల్లలను కూడా మంచి చదువులను చదివించుకోవాలని అనేక విధాలుగా వారు లాభపడాలని ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. చేపలు అమ్ముకునే వారికి కూడా మోపెడ్ వాహనాలను, మార్కెటింగ్ చేయడానికి సైకిల్స్‌ను కూడా పంపిణీ చేస్తున్నాం.ప్రతి నియోజక వర్గం హెడ్ క్వార్టర్‌లో మార్కెట్లు కట్టడానికి ప్రపోజల్స్ తెప్పిస్తున్నాం. ఇప్పటి వరకు 40 మార్కెట్లు కట్టడానికి అనుమతులు ఇవ్వడం జరిగింది. ఎందుకంటే వారు చెరువుల ప్రక్కన మురికి కాల్వల ప్రక్కన అమ్ముకోవద్దనే సంకల్పంతో మంచి మార్కెట్లు కట్టాలనే ఆలోచన చేయడం జరిగింది. ఇవే కాకుండా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోసం కూడా దాదాపు రూ.30 లక్షల వరకు శాంక్షన్ చేయడానికి ప్లాన్ చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

మన "విజయా డైరీ" పరిస్థితి తమరికి తెలియంది కాదు. గతంలో ఉన్న పాలకులు, ప్రభుత్వాలు డైరీ మూత పడిపోవాలి, దానిని ఏ విధంగానైనా వైండ్ అప్ చేయాలనే సంకల్పంతోనే వెళ్లడం జరిగింది. అక్కడ నుండి రోజుకు ఒక లక్ష లీటర్ల పాలు సరఫరా అవుతాయి. అక్కడ ఉన్న ఉద్యోగులు ఎప్పుడూ ఇబ్బంది పడేవారు. కానీ మన ప్రభుత్వం వచ్చిన తరువాత పాల ధరతోపాటు రూ.2ల Incentive ఇవ్వాలని వారు అడిగారు. కానీ మన ముఖ్యమంత్రిగారు రూ.2లు సరిపోవు అని రూ.4ల Incentiveను ప్రకటించడం జరిగింది. ఈ రోజు 1,27,000 లీటర్ల నుండి 4,50,000 లీటర్ల వరకు రైతుల నుండి పాలను సేకరించడం జరుగుతోంది. మూడు, నాలుగు మాసాల క్రితం కరీంనగర్ డైరీ, నల్గొండ డైరీ, ముల్కనూరు డైరీల వారు వచ్చి రూ. 4, Incentive ఇవ్వమని అడిగితే ఒక్క మాట కూడా మాట్లాడకుండా వారికి కూడా ఇవ్వడం జరిగింది. వీటి క్రింద దాదాపు రూ. 87,000 కోట్లను Incentive క్రింద ఖర్చు పెడుతున్నాం. గౌరవ సభ్యులు శ్రీ ఎన్. రామచంద్రరావుగారి ఇంటి ప్రక్కన ఉన్న లాలాపేటలో ఉన్న డైరీని మెగా డైరీగా చేయబోతున్నాం. అన్ని ప్రపోజల్స్ కూడా రెడీ అయినాయి.

**1.40 ప.** ఈ రోజు మన హైదరాబాద్‌లో జనాభా ఒక కోటి వరకు ఉంటుంది. మనిషికి లీటరు లెక్కన తీసుకుంటే, మొత్తం కోటి లీటర్ల పాల సరఫరా కావలసి ఉంటుంది. కాని మన దగ్గర మొత్తం కలిపి 50 వేల లీటర్లు మాత్రమే అమ్ముతున్నారు. ఈ రోజు మనం విజయ డెయిరీని విజయ తెలంగాణగా మార్పు చేయడం జరిగింది. విజయా డెయిరీని పెద్ద ఎత్తున విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నాము. గతంలో మనకు ఎక్కడా ఔట్‌లెట్స్ ఉండేవి కావు. కాని ఈ రోజు దేవాలయాల దగ్గర, టూరిస్ట్ స్పాట్స్ దగ్గర లేదా హైవేల మీదగాని, నగరంలో అన్ని చోట్లా మనం ఈ ఔట్‌లెట్స్‌ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. తెలంగాణ డెయిరీ ఉత్పత్తులకు చాలా డిమాండ్ ఉంది. పాలు, పెరుగు, స్వీట్ పేడాగాని, లస్సీగాని, లేదా ఐస్‌క్రీంగాని అన్నిటికి మంచి గిరాకీ ఉంది.

విజయ నెయ్యికి మన రాష్ట్రంలోనే కాకుండా, బాంబే, పూణె వంటి చోట్ల మంచి డిమాండ్ ఉంది. విజయ డెయిరీని విస్తరించే ప్రయత్నంలో భాగంగా షామీర్‌పేటలో ఒక వంద ఎకరాల స్థలం కొరకు ప్రయత్నం చేస్తున్నాము. జిల్లా కలెక్టర్‌గారు ఇప్పటికే ఒక సైట్ చూపించడం జరిగింది. దేశంలోనే విజయ డెయిరీని నెంబర్–వన్‌గా తీర్చిదిద్ద బోతున్నాము. తద్వారా స్వయం ఉపాధి కూడా ఏర్పడేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. గౌరవ సభ్యులు చేసే అమూల్యమైన సూచనలను ప్రభుత్వం తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటుంది. ఇందులో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. గతంలో ఎప్పుడూ లేని విధంగా, ప్రజలకు మేలు చేసే విధంగా మన గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక పథకాలను తీసుకువస్తున్నారు.

గొర్రెల పంపిణీ పెద్ద ఎత్తున చేస్తున్నాము. దాని మాంసానికి మంచి డిమాండ్ ఉంది. మన రాష్ట్రంలోనే కాదు, ఇతర రాష్ట్రాలలో, దేశాలలో మన గొర్రెల మాంసానికి ఎక్కువ

ఆదరణ లభిస్తున్నది. ఈ కుటుంబాలన్నీ బాగుపడాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. కేవలం ఈ కులాలే కాదు, అణగారిన, వెనకబడిన తరగతులకు సంబంధించి ప్రజలందరి బ్రతుకుల గురించి ఆలోచిస్తున్నాము. మేము ఫెడరేషన్‌ల గురించి ఆలోచించడం లేదు. ఆ వర్గాల ప్రజలకు ఏదో ఒక ఉపాధి కల్పించాలి, ఆర్థికంగా వారిని బలోపేతం చెయ్యాలనే ఈ కార్యక్రమాలన్నీ చేస్తున్నాము.

అంతేకాదు. వారికి విద్యాపరంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాము. ఒకప్పుడు బడుగు, బలహీన వర్గాల పిల్లలు అమెరికాకో, లండన్‌కో వెళ్లి, ఉన్నత చదువులు చదువుకోవాలంటే అవకాశం ఉండేది కాదు. ఈ రోజు మన ముఖ్యమంత్రి గారు వాళ్లకు కూడా అవకాశం కల్పిస్తూ, మెరిట్ కలిగిన 300 మంది విద్యార్థులకు, సంవత్సరానికి రూ. 20 లక్షలు ప్రభుత్వమే ఆ ఖర్చుని భరించే విధంగా పథకాలు తీసుకువచ్చింది. అదే విధంగా నియోజక వర్గానికి ఒకటి చొప్పున, మొత్తం 119 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం ఒక చరిత్ర. ఈ విధంగా ఎన్ని కార్యక్రమాలు అధ్యక్షా? ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు బిసిల గురించి ఎన్నో మాటలు చెప్పేవారేగాని, ఒక్కళ్లు కూడా వారికి ఈ విధంగా కార్యక్రమాలు చేశారా అని అడుగుతున్నాను. నేను బల్లగుద్ది చెబుతున్నా, బిసిలకు మేలు చేసింది మేమే. అధికారంలో మేమే ఉంటాము. బిసిలు మా ప్రభుత్వాన్నే బలపరుస్తారు. రాబోయే కాలంలో బడుగు, బలహీన వర్గాలకు, వెనకబడిన తరగతులకు ఏదైనా వేదిక ఉంది అంటే, అది మా ప్రభుత్వమే అని చెబుతూ, సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:-** డెప్యూటీ ఛైర్మన్ సాబ్, మా పాత మిత్రులు, సోదరులు శ్రీ శ్రీనివాస యాదవ్‌గారు బలహీన వర్గాల గురించి చాలా బాగా చెప్పారు. గొర్రెలు, చేపలు, పాడి పరిశ్రమ గురించి సమాధానం చెబుతూ, అభివృద్ధి బాగా చేస్తామన్నారు. చెయ్యమనండి. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మా సభ్యులు శ్రీ సుధాకర్ రెడ్డిగారు, మరికొందరు కొన్ని సూచనలు చేశారు. అలాగే కొన్ని అవకతవకల గురించి కూడా చెప్పినారు. తమరు కూడా ఒప్పుకున్నారు. వారు గత ప్రభుత్వాలు, గత ప్రభుత్వాలు అన్నారు. వారు మాట్లాడుతూనే రాజకీయంలోకి వెళ్లిపోయారు. ఈ రోజు మన తెలంగాణ ప్రభుత్వంలో మంత్రుల సంఖ్య ముఖ్యమంత్రిగారితో కలిపి మొత్తం 19. మన ముఖ్యమంత్రిగారు ఇదే సభలో చెప్పారు మన తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ పాపులేషన్ మొత్తం 91శాతం ఉంటుందని.

(సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి నుండి అంతరాయం )

వారు మధ్యలో అడ్డు తగలడం మంచిది కాదు. ఎందుకు భయపడుతున్నారు? చర్చకు ఎందుకు పారిపోతున్నారు? బ్యాక్‌వర్డ్ క్లాస్ అనగానే ఎందుకు లేస్తున్నారు? You are always disturbing me. ఇది అన్యాయం. మాకు మాట్లాడే హక్కు లేదా? ఏదన్నా ఉంటే మంత్రిగారు సమాధానం చెబుతారు.

మనకు 18 మంది మంత్రులు ఉన్నారు. వారిలో నలుగురు బిసిలు, పదకొండు మంది ఫార్వర్డ్ క్లాస్ వాళ్లు ఉన్నారు. ఒక ఎస్సీ, ఒక ఎస్టీ, ఒక మైనారిటీ. అంతే. 95శాతం జనాభా ఉన్న వర్గానికి దక్కింది కేవలం ఏడు మంత్రి పదవులే. తొమ్మిదిశాతం జనాభా ఉన్న వర్గాలకు దక్కినవి 11 మంత్రి పదవులు. బిసిలకు స్వతంత్రం ఇప్పుడు వచ్చిందని వారు చెబుతున్నారు.

**శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్:** అధ్యక్షా, నేను గౌరవ ఎల్ఓపిగారి కంటే చాలా గొప్పగా మాట్లాడగలను. ఎందుకంటే వాళ్లు ఎస్సీలు, బిసిల కోసం మాట్లాడుతున్నామని చాలా చీప్ ట్రిక్స్ చేస్తున్నారు కాని, భారతదేశ చరిత్ర చూస్తే, మన రాష్ట్రంలో ఒక శాసన సభను నడిపించేటటువంటి స్పీకర్‌గారు బిసికి చెందినవారు. కౌన్సిల్ నడిపించే ఛైర్మన్‌గారు బి.సి. అలాగే మన డెప్యూటీ ఛైర్మన్‌గారు బి.సి. ఈ రకమైన అవకాశాలు గతంలో ఎప్పుడైనా కల్పించారా? ఈ రోజు మన రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ ఈటల రాజేందర్‌గారు బిసి, ఈ రోజు గంగ పుత్రులు, ముదిరాజులుగాని, గొల్లలు, కురుమల సంక్షేమ కొరకు వందల కోట్ల రూపాయల నిధులు విడుదల చేసే మన రాష్ట్ర ఆర్థిక మంత్రిగారు బిసి వర్గానికి చెందిన వారు కాదా అని అడుగుతున్నాను. అలాగే మన అటవీ శాఖ మంత్రి శ్రీ జోగు రామన్నగారు ఎవరు? వారు బిసి వర్గానికి ప్రతినిధి కారా? కానీ, మనకు ఎట్లా అయిపోయిందంటే...

(అంతరాయం )

నేను షబ్బీర్ అలీగారికి చెబుతున్నాను. ఒక్కసారి నాలుగేళ్లు వెనుకకు వెళ్లమనండి. వారి మంత్రుల లిస్టుగాని, కార్పొరేషన్ ఛైర్మన్ల లిస్టుగాని చూసుకోమనండి. ఆ రోజుకూడా నేను అసెంబ్లీలో మాట్లాడాను. నేను రైట్ రాయల్‌గా చెబుతున్నాను. ఈ రోజు బిసిలకు నిజంగా ఆర్థిక

స్వాతంత్ర్యం వచ్చిందంటే దానికి కారణం మన కెసిఆర్‌గారే. కావాలంటే నేను వారి గ్రామానికి వచ్చి, చెబుతాను. అంతేకాని వారు మాకు నీతులు చెప్పనక్కరలేదు. మా మైనారిటీ నాయకులు శ్రీ మహమ్మద్ మహమూద్ అలీగారు క్యాబినెట్‌లో డెప్యూటి సిఎంగా ఉన్న మాట వాస్తవం కాదా? అలాగే శ్రీ కడియం శ్రీహరిగారు డెప్యూటి చీఫ్ మినిస్టర్‌గా ఉన్న మాట వాస్తవం కాదా? ఎల్.ఓ.పి గారంటే మాకు చాలా గౌరవం ఉంది. కాని నేను బిసిల గురించి మాట్లాడుతుంటే అడ్డం వస్తారు. ఎస్సీల గురించి మాట్లాడితే అడ్డం వస్తారు. దయచేసి ఇటువంటివి చేయకుండి. రాబోయే కాలంలో మంచి పనులు చెయ్యమనండి. మేము చెయ్యవద్దని అనడం లేదు.

కాని, ప్రతిదానికి ఏదో ఫిటింగ్ పెట్టాలని చూస్తే అది పద్ధతిగా ఉండదని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ రోజు మేము చాలా గర్వపడుతున్నాము. జిల్లాలకు పోయినా, గ్రామాలకు పోయినా, అన్ని కుటుంబాలు చాలా సంతోషంగా ఉన్నాయి. ఈ రోజు వ్యవసాయ రంగంలో కూడా ఆ కుటుంబాలు అధిక సంఖ్యలో ఉన్నాయి. ఈ రోజు 24 గంటల కరెంటు ద్వారా లబ్ధి పొందుతున్న వారిలో నూటికి 80 శాతం బిసి వర్గాలే ఉన్నాయని చెప్పి, నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కాబట్టి ఈ ప్రభుత్వం ఎప్పుడూ కూడా వారి గురించే ఆలోచిస్తుంది. వాళ్లు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేస్తున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:-** అధ్యక్షా, మంత్రిగారు ఆన్సర్ ఇస్తూ, మధ్యలో రాజకీయంలోకి పోయినారు. ఆయనే ఛాలెంజ్‌ల మీద ఛాలెంజ్‌లు చేశారు. లేకపోతే మాకు అవసరం లేదు. మాకు వేరే ఉద్దేశ్యం లేదు. 91శాతం మంది ఉన్న ప్రజలకు అధికారంలో ఎంత షేర్ ఉండాలి? ఆ విషయం గురించి ఆలోచన చెయ్యమన్నాము గాని, ఎవరినీ చిన్న చూపు చూడాలని కాదు. మాకు మంచి మాటలు ఎవరు చెప్పినా వినే అలవాటు ఉన్నది. కాని మా శ్రీనివాస యాదవ్‌గారు చెప్పేది వినాలంటే మా చెవులకు కొంత ఇబ్బంది కలుగుతుంది. ఎందుకుంటే ఆయన గెలిచింది ఏ పార్టీ నుంచి? తెలుగు దేశం పార్టీ నుంచి. మంత్రి అయింది ఏ పార్టీ నుంచి? టిఆర్ఎస్ పార్టీ నుంచి. మోరల్స్ లేని వ్యక్తి మాట్లాడడం ..

(అంతరాయం)

**శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్:-** అధ్యక్షా, నేను ఏ పార్టీ నుంచి గెలిచానో సమాజానికి తెలుసు. రాజశేఖర్ రెడ్డిగారు ఉన్నప్పుడు టిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన 12 మందిని ఏ విధంగా తమ పార్టీలో చేర్చుకున్నారో అది అందరికీ తెలుసు. రాజశేఖర్ రెడ్డిగారు చనిపోయిన తరువాత కిరణ్‌కుమార్ రెడ్డిగారికి డబ్బా కొట్టింది మేము కాదు. ఈ విషయం గుర్తు పెట్టుకోవాలి. వారు ఒకటి మాట్లాడితే మేము పది మాట్లాడతాము. నేను ఎక్కడి నుండి వచ్చానో అది జగమెరిగిన సత్యం.

**మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్:-** 14 నవంబర్ 2017 మంగళవారం ఉదయం 10 గంటలకు తిరిగి సమావేశ మయ్యేందుకు సభను వాయిదావేయడమైనది.

(Then the House adjourned at 1.55 P.M. to meet again at 10.00 A.M. on 14th November, 2017.)

***

“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the
Telangana  Legislative Council and printed at the Assembly Press,
Public Gardens, Hyderabad.”